పేజీలు :12
వెల :5/-
జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com
# మీడియా టుడే
CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham
CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) సంపుటి : 01 సంచిక : 131

## సంగారెడ్డి జిల్లాలో
# రోడ్డు ప్రమాదం..
## ఐదుగురి మృతి




**సంగారెడ్డి ఆగస్టు 11: మీడియా టుడే**
సంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఐదుగురు మృతిచెందారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం సత్వార్ గ్రామం సమీపంలో యూటర్న్ వద్ద ఈ ప్రమాదం జరిగింది. కూలీలను తీసుకెళ్తున్న ఆటోను ట్యాంకర్ ఢీకొంది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఐదుగురు దుర్మరణం చెందారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నాయని సమాచారం. కర్ణాటక రాష్ట్రం హుమనాబాద్ నుంచి జహీరాబాద్ వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రతిరోజు కూలి పని కోసం జహీరాబాద్ చుట్టు పక్కల ప్రాంతాలకు కూలీలు వస్తూ ఉంటారు. ఆటోలో మొత్తం 14 మంది ఉన్నట్లు సమాచారం. ఆయిల్ ట్యాంకర్ హైదరాబాద్ వైపు నుంచి కర్ణాటకకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతులు కర్ణాటక రాష్ట్రం బీదర్ జిల్లాలోని రాజగిరికి చెందినవారిగా గుర్తించారు. సమాచారం అందగానే పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు.

**కోహీర్ మండలంలో మరో ఇద్దరి మృతి**
సంగారెడ్డి జిల్లాలోని కోహీర్ మండలం వెంకటాపూర్ వద్ద 65వ నంబర్ జాతీయ రహదారిపై మరో ప్రమాదం జరిగింది. డివైడర్ పై నుంచి కారు అవతల వైపు ఎగిరి పడటంతో ఎదురుగా వస్తున్న నాలుగు వాహనాలు ధ్వంసమయ్యాయి. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు దుర్మరణం చెందారు. పోలీసులు ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

**సంగారెడ్డి జిల్లా రోడ్డు ప్రమాదంపై సీఎం దిగ్భ్రాంతి**
సంగారెడ్డి జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిగ్గ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను సీఎం ఆదేశించారు.

# 36 నిమిషాల్లో 7 బిల్లులు..
## ప్రశ్నోత్తరాల సమయం లేకుండానే సాగిన పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు..



**న్యూ ఢిల్లీ ఆగస్టు 11 :మీడియా టుడే**
ఇంటర్నెట్ డెస్క్: పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ప్రతిపక్షాల ఆందోళనలు కొనసాగుతున్నప్పటికీ.. ప్రభుత్వం తన శాసన కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తోంది. ఈ సమావేశాల్లో ఇప్పటివరకు 19 బిల్లులు ఆమోదం పొందాయి. వాటిలో ఏడు బిల్లులను కేవలం 36 నిమిషాల్లోనే ఆమోదించడం విశేషం. మరోవైపు ఈ సమావేశాల్లో ఇప్పటివరకు ఒక్కసారి కూడా ప్రశ్నోత్తరాల సమయం సజావుగా జరగలేదు పార్లమెంట్ వర్షాకాల సమవేశాల్లో బిల్లుల ఆమోద ప్రక్రియ వేగంగా సాగింది. ఒక దశలో కేవలం 36 నిమిషాల్లోనే ఏడు బిల్లులు ఆమోదం పొందాయి. అంటే సగటున ఐదు నిమిషాలకు ఒక బిల్లు చొప్పున ఆమోదించినట్లయింది. కొన్ని బిల్లులకు ఎంపీలు సవరణలు ప్రతిపాదించడంతో వాటికి కొంత ఎక్కువ సమయం పట్టింది. అయితే మొత్తం మీద ప్రతిపక్షాల నిరసనల మధ్యే ప్రభుత్వం తన శాసన కార్యక్రమాన్ని కొనసాగించింది సమావేశాలు ముగియడానికి ఇంకా రెండు రోజులు ఉండగానే ప్రభుత్వం ఇప్పటివరకు 19 బిల్లులను ఆమోదింపజేసింది. అయితే వాటిలో చాలా బిల్లులు విస్తృత చర్చ లేకుండానే ఆమోదం పొందాయి. అదే సమయంలో విదేశీ విరాళాల నియంత్రణ చట్టం, నియోజకవర్గాల పునర్విభజన వంటి వివాదాస్పద అంశాలకు సంబంధించిన బిల్లులపై ఇంకా ముందడుగు పడలేదు ఈ వర్షాకాల 15 రోజుల సమావేశాలను రోజుకు ఆరు గంటల చొప్పున లెక్కిస్తే సుమారు 90 గంటల పని జరగాల్సి ఉంది (ఋఖతీశ్రీఋఎవత్ దీఅశ్రీశ్రీం). అయితే లోక్‌సభ కేవలం 15 గంటల 36 నిమిషాలు మాత్రమే పనిచేసింది. రాజ్యసభ మాత్రం 24 గంటల 21 నిమిషాల పాటు కార్యకలాపాలు నిర్వహించింది. ఈ సమావేశాల్లో అత్యంత ప్రభావితమైన అంశం ప్రశ్నోత్తరాల సమయం. ఇప్పటివరకు ఈ సమావేశాల్లో ప్రశ్నోత్తరాల సమయం ఒక్కసారి కూడా సజావుగా సాగలేదు. నిరంతర ఆందోళనలు, సభలో గందరగోళం కారణంగా ఈ అవకాశం సభ్యులకు దక్కలేదు.

# రాహుల్ గాంధీ పక్కనున్న వారెవరు..
## కాంగ్రెస్‌కు కేంద్ర మంత్రి ప్రశ్న

**న్యూ ఢిల్లీ ఆగస్టు 11 :మీడియా టుడే**
కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి సంబంధించిన ఓ ఫొటో ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఓ మహిళ, చిన్నారితో కలిసి పడవలో ఉన్న రాహుల్ గాంధీ ఫొటోను కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. 'ఈ ఫొటో ఎక్కడ తీశారు? ఎప్పుడు తీశారు? రాహుల్‌తో ఉన్న మహిళ, చిన్నారి ఎవరు?' అంటూ ఆయన ప్రశ్నలు సంధించారు రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలపై బీజేపీ గతంలోనూ విమర్శలు చేసింది. జూన్ 22 నుంచి జులై 13 వరకు రాహుల్ చేపట్టిన విదేశీ పర్యటనపైనా బీజేపీ పలు ప్రశ్నలు లేవనెత్తింది. అయితే తాజాగా గిరిరాజ్ సింగ్ పంచుకున్న ఈ ఫొటో అదే పర్యటనకు సంబంధించినదా అనే విషయం స్పష్టంగా తెలియలేదు. కాగా, వైరల్ అవుతున్న ఈ ఫొటోపై రాజకీయ చర్చ మొదలైన తర్వాత కాంగ్రెస్ వివరణ ఇచ్చింది రాహుల్ గాంధీతో ఫొటోలో కనిపిస్తున్న మహిళ, బాలుడు రాహుల్ గాంధీ స్నేహితుడి భార్య, కుమారుడని కాంగ్రెస్ అధికార ప్రతినిధి



సుప్రియా శ్రీనటే తెలిపారు (ఘప్త్రబశ్రీ +ఖఅస్త్రఆ ప్త్రశీశ్రీఅఋఎ జూప్త్రశీశీ). కుటుంబంతో కలిసి విహారయాత్రకు వెళ్లిన సమయంలో ఈ ఫొటో తీసినట్లు పేర్కొన్నారు. రాహుల్ గాంధీ స్నేహితుడు మాత్రం ఆ ఫొటోలో లేరని స్పష్టం చేశారు. ఇక, ఈ ఫొటో అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రంలోని లేక్ రే రాబర్ట్స్ వద్ద తీసినదని ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ సోషల్ మీడియా బాధ్యతలు నిర్వహిస్తున్న అవి దండియా తెలిపారు.

## ఆగస్టు 15న జెండా పండుగను సగర్వంగా
# నిర్వహించుకుందాం: ప్రధాని మోదీ..



**ఢిల్లీ:మీడియా టుడే** భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవం నేపథ్యంలో ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ ఇవాళ (మంగళవారం) ఓ వీడియో పోస్టు చేశారు. ఆగస్టు 15న జెండా పండుగను ప్రజలంతా సగర్వంగా నిర్వహించుకోవాలని ప్రధాని పిలుపునిచ్చారు. దేశ ప్రజలంతా 'హర్ ఘర్ త్రివర్ణ' ప్రచారంలో చురుకుగా పాల్గొనాలని కోరారు. స్వాతంత్ర్య సమరయోధులకు ఘనంగా నివాళులర్పించాలని మోదీ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'ఆగస్టు 15ని గర్వంగా జరుపుకోండి, స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులు అర్పించండి, వికసిత్ భారత్ కోసం ప్రతిజ్ఞ చేయండి. హర్ ఘర్ తిరంగా, ఘర్ ఘర్ తిరంగా, హర్ మన్ తిరంగా' అని ఆయన పేర్కొన్నారు. అలాగే, ప్రతి ఇంటిలోనూ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని మోదీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఓ వేడుకలా నిర్వహించాలని కోరారు. త్రివర్ణ పతాకం మనకు గర్వకారణమని, దేశం కోసం ఎల్లప్పుడూ సేవలందించేందుకు అది నిరంతరం స్ఫూర్తినిస్తుందని ప్రధాని చెప్పుకొచ్చారు. ఈసారి హర్ ఘర్ త్రివర్ణ ఉద్యమంలో ఉత్సాహంగా పాల్గొని, భారత్ నిర్మాణానికి దోహదపడాలని ఆకాంక్షించారు. అలాగే, ఈ ఏడాది వందేమాతరం జాతీయ గీతం ఇతివృత్తంగా వేడుకలు నిర్వహించనున్నట్లు మోదీ పేర్కొన్నారు.

## తెలంగాణలో రూ.200
# కోట్ల సోలార్ ప్యానెల్స్ స్కాం
### ఎంపీ రఘునందన్ రావు



**ఢిల్లీ, ఆగస్టు 11 మీడియా టుడే**
పీఎం సూర్యఘర్ పథకం కింద తెలంగాణలో రూ.200 కోట్ల సోలార్ ప్యానెల్స్ కుంభకోణం జరిగిందని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషికి మంగళవారం రఘునందన్ రావు ఢిల్లీలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణలో 40 వేల ఇళ్లకు సోలార్ ప్యానెల్స్ పెట్టే పేరుతో ఇంటికి రూ.50 వేల చొప్పున రూ.200 కోట్లు స్వాహా చేశారని ఆరోపించారు. తెలంగాణలో జరుగుతున్న కుంభకోణాన్ని కేంద్రమంత్రికి వివరించానని అన్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరపాలని కోరారు. ఈ స్కాంపై విచారణ జరుపుతామని కేంద్రమంత్రి చెప్పారని రఘునందన్ రావు అన్నారు. ఈ విషయంపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కొండారెడ్డిపల్లి మొత్తం సోలార్ ప్యానెల్స్ ఘనత కేంద్రప్రభుత్వానిదని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పాలని అన్నారు. డబ్బు కేంద్ర ప్రభుత్వానిది.. సోకు మాత్రం కాంగ్రెస్‌ది అని ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అన్ని తీసుకుంటూ కేంద్రం ఏమి చేయలేదని రేవంత్‌రెడ్డి విమర్శించడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు.

## POB రిజిస్ట్రేషన్లను
# గుడ్డిగా తిరస్కరించొద్దు
## మంత్రి పొంగులేటి



**హైదరాబాద్, ఆగస్టు 11 మీడియా టుడే**
నిషేధిత భూములపై ప్రజలు ఆందోళన చెందొద్దని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి (ంవశ్రీఖఅస్త్రఋఋ వీఆఅఆర్‌వతీ ౹ాశీఅస్త్రబశ్రీవ్‌ఆ ౹ాతీఆఅఆఅఋం =వఎఎఎ) వ్యాఖ్యానించారు. చట్టబద్ధంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని మాటిచ్చారు. ఈరోజు (మంగళవారం) హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి కలెక్టర్లతో మంత్రి పొంగులేటి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై మంత్రి దిశానిర్దేశం చేశారు. కొత్తగా ఎలాంటి భూములను నిషేధిత జాబితాలో చేర్చలేదని స్పష్టం చేశారు. 22ఏ/గూదీ దరఖాస్తులను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని మంత్రి పొంగులేటి ఆదేశించారు. భూ రెగ్యులరైజేషన్‌కు సంబంధించిన డాక్యుమెంట్లన్నీ ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఈ నెల 14వ తేదీలోగా అన్ని డాక్యుమెంట్లను ఆన్‌లైన్‌లో పెట్టాలని దిశానిర్దేశం చేశారు. ఫోర్జరీ డాక్యుమెంట్లకు చెక్ పెట్టేందుకే ఆన్‌లైన్ విధానం అమల్లోకి తీసుకువచ్చామని తెలిపారు. సబ్ రిజిస్ట్రార్ల విచక్షణాధికారాలకు చెక్ పెడుతున్నామని వెల్లడించారు. ఆన్‌లైన్‌లో ఉన్న వివరాల ఆధారంగానే రిజిస్ట్రేషన్లపై నిర్ణయం తీసుకుంటామని చెప్పుకొచ్చారు. POB దరఖాస్తులను ఇక తహసీల్దార్లకు కాకుండా నేరుగా కలెక్టర్లకు పంపాలని మంత్రి పొంగులేటి సూచించారు. POB రిజిస్ట్రేషన్లను గుడ్డిగా తిరస్కరించొద్దని ఆదేశించారు. తిరస్కరణకు కారణాలు తెలిపేందుకు మూడు రోజుల సమయం ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో రాజీ లేదని స్పష్టం చేశారు. అర్హులకు అన్యాయం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ మేరకు సబ్ రిజిస్ట్రార్లకు ఉన్నతస్థాయి సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మార్గదర్శకాలు జారీ చేశారు.

## మెట్రో ఫేజ్-2 పనుల్లో
# వేగం పెంచాలి
### సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, ఆగస్టు 11: మీడియా టుడే**
హైదరాబాద్ పాతబస్తీ మెట్రో పనుల్లో వేగం పెంచాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మెట్రో ఫేజ్–2 పనుల్లో వేగం పెంచాలని దిశానిర్దేశం చేశారు. ఎంజీబీఎస్ – చాంద్రాయణగుట్ట మెట్రో కారిడార్‌పై కీలక నిర్ణయాలు తీసుకున్నామని పేర్కొన్నారు. 7.5 కిలోమీటర్ల మేర రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. మెట్రో పనులకు వీలైనంత త్వరగా టెండర్ ప్రక్రియ ప్రారంభించాలని సూచించారు. పాతబస్తీ మెట్రో పనులపై సంబంధిత అధికారులతో సీఎం ఈరోజు (మంగళవారం) వీజ=ు=ణలో సమీక్షా సమావేశం నిర్వహించారు.

**పెండింగ్ భూసేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలి..**
పెండింగ్ భూసేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గనిర్దేశం చేశారు. మెట్రో రద్దీకి అనుగుణంగా అదనపు కోచ్‌లు కొనుగోలు చేయాలని సూచించారు. ప్రస్తుత టెక్నాలజీపై ఢిల్లీ మెట్రో సలహాలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. డిసెంబర్‌లో 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్' నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత సమ్మిట్ పెట్టుబడులపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

**అంతర్జాతీయ ప్రమాణాలతో ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్..**
అంతర్జాతీయ ప్రమాణాలతో ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ నిర్వహణకు ప్లాన్ చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు. తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు ఆకర్షించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. వివిధ రంగాల్లో గుర్తింపు పొందిన ప్రముఖులను సన్మానించాలని సూచించారు. గత ఏడాది పెట్టుబడులు, పురోగతిపై పూర్తి వివరాలు ఇవ్వాలని ఆదేశించారు. పెట్టుబడుల్లో మరింత పురోగతికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

## భారత్-చైనా సరిహద్దుల్లో శాంతిని
# కాపాడటమే ప్రాధాన్యం: రణధీర్ జైస్వాల్..



**అరుణాచల్ ప్రదేశ్: మీడియా టుడే** అప్పర్ సుబన్‌సిరి జిల్లాలో చైనా సైనికులు భారత భూభాగంలోకి ప్రవేశించారంటూ వచ్చిన వార్తలపై విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పందించారు. భారత్–చైనా సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, ప్రశాంతతను కాపాడటమే భారత్‌కు అత్యంత ప్రాధాన్యమని ఆయన పేర్కొన్నారు. సరిహద్దు పరిస్థితులు ఇరుదేశాల మధ్య ఉన్న విస్తృత ద్వైపాక్షిక సంబంధాలపై తీవ్ర ప్రభావం చూపుతాయని తేల్చి చెప్పారు. చైనా సరిహద్దు వ్యవహారాలపై ఇరు దేశాల మధ్య ఇటీవల జరిగిన చర్చల్లోనూ ఇదే విషయాన్ని భారత్ పదేపదే స్పష్టం చేసిందన్నారు. ఈ ఏడాది ఆగస్టు 6న జరిగిన 36వ ఔవీజజ సమావేశంలో వాస్తవాధీన రేఖ(ూాజ) వెంట పరిస్థితిని ఇరు దేశాలు సమీక్షించాయన్నారు. ఈ సమావేశంలో సరిహద్దు ప్రాంతాల్లో శాంతి నెలకొనడం ద్వైపాక్షిక సంబంధాల సమగ్రాభివృద్ధికి అవసరమని భారత వైపు నుంచి మరోసారి స్పష్టం చేసినట్లు జైస్వాల్ పేర్కొన్నారు. అదేవిధంగా ఎల్ఏసీ వెంట అపార్థాలు, తప్పుడు అంచనాలకు తావులేకుండా ఇప్పటికే ఉన్న దౌత్య, సైనిక కమ్యూనికేషన్ వ్యవస్థలను కొనసాగించాలని ఇరుదేశాలు అంగీకరించాయని తెలిపారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని తక్సింగ్ ప్రాంతంలో ఉన్న పుకార్ లా, ఒల్లో సమీపంలో చైనా సైనికులు ఎల్ఏసీ దాటి వచ్చినట్లు ఇటీవల వార్తలు వెలువడ్డాయి. అయితే ఈ వార్తలను అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమా ఖండూ గత వారం ఖండించారు. సరిహద్దును భారత సైన్యం సమర్థవంతంగా కాపాడుతోందని, భారత భూభాగ భద్రత విషయంలో ఎలాంటి సమస్య లేదని ఆయన పేర్కొన్నారు.

**అరుణాచల్‌పై చైనా వైఖరికి భారత్ కౌంటర్..**
ఇదిలా ఉండగా.. అరుణాచల్ ప్రదేశ్‌లోని 27 ప్రాంతాలు, భౌగోళిక ప్రదేశాలకు భారత్ ఇటీవల అధికారికంగా ప్రామాణిక పేర్లను ప్రకటించింది. చైనా ఈ చర్యను వ్యతిరేకిస్తూ అరుణాచల్ ప్రదేశ్‌పై తన వాదనను మరోసారి ప్రస్తావించింది. దీనిపై భారత్ తరఫున జైస్వాల్ స్పష్టమైన వైఖరిని వెల్లడించారు. అరుణాచల్ ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగమని, ఈ విషయంలో ఎలాంటి సందేహానికి తావులేదని పునరుద్ఘాటించారు. కాగా, సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, ప్రశాంతతకు భంగం కలిగించే పరిణామాలు భారత్–చైనా సంబంధాలపై నేరుగా ప్రభావం చూపుతాయని జైస్వాల్ తాజా వ్యాఖ్యలు స్పష్టం చేస్తున్నాయి.

# మణుగూరులో పోలీసుల కార్డాన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

**- డీఎస్పీ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు- - 35 వేల విలువైన అక్రమ మద్యం స్వాధీనం**



**మణుగూరు, ఆగస్టు 11 (మీడియా టుడే):** నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడితో పాటు ప్రజల్లో భద్రతపై అవగాహన కల్పించే లక్ష్యంతో మణుగూరు పట్టణం శివలింగాపురంలో పోలీసులు మంగళవారం తెల్లవారుజామున కార్డాన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ తనిఖీలు చేపట్టారు.ఆపరేషన్‌లో భాగంగా పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. పెండింగ్ ట్రాఫిక్ చలాన్లపై ప్రత్యేక దృష్టి సారించి 147 వాహనాలకు సంబంధించిన పాత చలాన్ల ద్వారా రూ.35 వేల జరిమానాను వసూలు చేశారు.ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 13 స్పాట్ కేసులు నమోదు చేశారు. సరైన నంబర్ ప్లేట్లు లేని మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా తరలిస్తున్న, నిల్వ చేసిన రూ.35 వేల విలువైన మద్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుని సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేశారు.

**కాలనీవాసులకు పోలీసుల అవగాహన..**

తనిఖీల అనంతరం శివలింగాపురం కాలనీవాసులతో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, అనుమానాస్పద లింకుల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరించి, డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలని సూచించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగానికి పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనాలకు సరైన నంబర్ ప్లేట్లు ఏర్పాటు చేసుకోవడంతో పాటు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.నేరాల నియంత్రణలో భాగంగా కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, కొత్త వ్యక్తులకు ఇళ్లను అద్దెకు ఇచ్చే సమయంలో వారి పూర్తి వివరాలను తెలుసుకుని తగిన ధృవీకరణ చేపట్టాలని కోరారు. చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రజలకు ఎదురయ్యే సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకురావాలని, ప్రజల భద్రతకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ రవీందర్ రెడ్డి, సీఐ నాగబాబు, ఏడూళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు, ఎస్‌ఐలు, పోలీసు, టీజీఎస్పీ సిబ్బంది పాల్గొన్నారు.

# మోడీ పాలన తీరుపై ప్రజా యుద్ధం చేద్దాం

**సెప్టెంబర్ 1న చలో ఢిల్లీ జయ ప్రదం చేయండి - జాగీర్ సత్యనారాయణ సిపిఐ నియోజకవర్గ కన్వీనర్**

**హాజరు కానున్న సిపిఐ నేత చాడ వెంకటరెడ్డి, - ఆగస్టు13న హుస్నాబాద్ లోసిపిఐ ముగింపు బహిరంగ సభకు తరలిరండి.**

**సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్ పిలుపు.**

బిజెపి ప్రభుత్వం ఆదికారంలోకి వచ్చిన నాటి నుండి డిజిల్ పెట్రోల్,వంట గ్యాస్ సిలిండర్ల ధరలు నిత్యావసర వస్తువుల ధరలు అధికంగా పెంచి దేశ ప్రజలపై పెనుభారం మోపుతుందని నరేంద్ర మోడీ ప్రభుత్వం పెంచిన అధిక ధరలను వెంటనే తగ్గించాలని సిపిఐ హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ జాగీర్ సత్యనారాయణ అన్నారు. మంగళవారం నాడు మండలంలోని మహ్మదపుర్, నాగారం, జిల్లెల్లగడ్డ, మీర్జాపుర్, హుస్నాబాద్ పట్టణం,పందిల్ల,కుచనపల్లి, పోట్లపల్లి,దేవేంద్ర నగర్ గ్రామాల్లో సిపిఐ జాత కార్యక్రమంలో పాల్గొని ఆయన ప్రసంగించారు.సెప్టెంబర్ 1న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మోడి నియంతృత్వ పోకడలపై ప్రజా యుద్దానికి సిద్దం కావాలని జాగీర్ సత్యనారాయణ అన్నారు.సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్ మాట్లాడుతూ ఆగస్టు 6 నుండి జరుగుతున్న సిపిఐ ప్రజా చైతన్య యాత్ర ముగింపు బహిరంగ ఆగస్టు 13న హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ సినీయర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేని శంకర్, తెలంగాణ ప్రజా నాట్య మండలి కళాకారులు హాజరౌతున్నారని సిపిఐ బహిరంగ సభను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారుఈ కార్యక్రమంలో భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు జనగాం రాజ్ కుమార్, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి పిట్టల మెగిలయ్య, నాగారం కార్యదర్శి ఇజ్జగిరి కిష్టయ్య, మిర్జాపుర్ కార్యదర్శి గుడిపెల్లి రమేష్, పందిల్ల కార్యదర్శి పుదరి రఘుపతి,పోట్లపల్లి కార్యదర్శి మౌటం బాలయ్య,దేవేంద్ర నగర్ కార్యదర్శి నీలం పాపిరెడ్డి, కుచనపల్లి కార్యదర్శి చెప్యాల



సమ్మయ్య,సిపిఐ మండల నాయకులు మాజీ ఎంపిటిసి సభ్యులు పిట్టల సుధాకర్,దుద్దేడ రాజయ్య, పిట్టల బాలయ్య, పిట్టల స్వామి, మహిళా సమాఖ్య నాయకురాల్లు పెద్ది నిర్మల,దొంతరవేని రాజవ్వ,రాయిల్ల శోభ,ప్రజా కళాకారులు బొనగిరి శ్రీకాంత్, గొల్లపల్లి వినోద్, పోన్నాల అశోక్ పాడిన ప్రజా చైతన్య గీతాలు జనాన్ని ఎంతగానో అకర్షించాయి.

# పాఠశాలలు, అంగన్‌వాడీలు, పల్లె దవాఖానల్లో నిర్లక్ష్యం సహించం

**కలెక్టర్ అంకిత్- కిన్నెరసాని, యానం బైలు, రాజాపురంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు**

**- నాణ్యమైన ఆహారం, మెరుగైన వైద్య సేవలపై ఆదేశాలు.**





**భద్రాద్రి కొత్తగూడెం,ఆగస్టు11(మీడియా టుడే):** పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పల్లె దవాఖానల్లో ప్రభుత్వం అందిస్తున్న సేవలు ప్రజలకు పూర్తిస్థాయిలో అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. మంగళవారం పాల్వంచ మండలం కిన్నెరసాని, యానం బైలు, రాజాపురం ప్రాంతాల్లోని గిరిజన క్రీడా పాఠశాల, ప్రాథమిక పాఠశాల, పల్లె దవాఖాన, అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.కిన్నెరసాని గిరిజన సంక్షేమ ఆదర్శ క్రీడా పాఠశాలలో తరగతి గదులు, వసతి గృహాలు, వంటశాల, లైబ్రరీ, క్రీడా ప్రదేశాలను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి విద్య, వసతి, భోజనం, తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. వంటశాలలో ఆహార నాణ్యత, మెనూ అమలును పరిశీలించి ప్రతిరోజూ నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. విద్యార్థులకు క్రీడల్లో మెరుగైన శిక్షణతో పాటు అవసరమైన క్రీడా సామగ్రి అందుబాటులో ఉంచి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా ప్రోత్సహించాలని సూచించారు.

**మెనూ తప్పనిసరిగా అమలు చేయాలి..**

యానం బైలు జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడి భోజనం నాణ్యత, రుచి, మెనూ అమలుపై ఆరా తీశారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ఆహారం అందకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన, పౌష్టికాహారం అందించాలని, మెనూ అమలులో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.అనంతరం యానం బైలు పల్లె దవాఖానలో వైద్య సేవలు, రక్త పరీక్షలు, సిబ్బంది పనితీరును పరిశీలించిన కలెక్టర్ మందుల నిల్వలు, గడువు తేదీలు, పంపిణీ రికార్డులను తనిఖీ చేశారు. గడువు ముగిసిన మందులు వినియోగంలోకి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామీణ ప్రజలకు సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు.

**అంగన్‌వాడీలో పౌష్టికాహారంపై ప్రత్యేక దృష్టి...**

రాజాపురం అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల హాజరు, పౌష్టికాహారం, గుడ్ల పంపిణీ, ఆహార మెనూ, తాగునీరు, పరిశుభ్రతపై కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు. చిన్నారులకు అందించే ఆహారాన్ని స్వయంగా పరిశీలించి నాణ్యమైన, ఆరోగ్యకరమైన పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. చిన్నారుల ఆరోగ్యం, పోషణ, భద్రతపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.సేవలలో నిర్లక్ష్యానికి తావులేదు: పాఠశాలలు, క్రీడా పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పల్లె దవాఖానల్లో సేవల అమలును సంబంధిత అధికారులు తరచూ తనిఖీ చేయాలని కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. విద్యార్థులు, చిన్నారులు, గ్రామీణ ప్రజలకు అందించే విద్య, భోజనం, పౌష్టికాహారం, వైద్యం, మందులు, వసతి విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. లోపాలు గుర్తించిన వెంటనే పరిష్కరించాలని సూచించారు.

# ప్రకృతి వ్యవసాయంతో నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి



**ఆలేరు ఆర్సీ, ఆగస్టు11/మీడియా టుడే:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామం మంగళవారం రోజు పల్లెర్ల రైతువేదిక కార్యాలయం నందు వ్యవసాయ శాఖ, వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో రైతు శిక్షణ కార్యక్రమంలో భాగంగా "ప్రకృతి వ్యవసాయం అనే అంశంపై రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆత్మ డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్ట్ దేవ్ సింగ్ మాట్లాడుతూ, ప్రస్తుతం సాగులో పెరుగుతున్న రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని క్రమంగా తగ్గిస్తూ, నేలలో సహజ జీవసారం మరియు సూక్ష్మజీవుల కార్యకలాపాలను పెంపొందించే విధంగా వ్యవసాయం చేయడమే ప్రకృతి వ్యవసాయం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అనుసరించడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించడంతో పాటు నేల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణకు దోహదంపడుతుందని వివరించారు.ఈ విధానంలో సేంద్రియ పదార్థాల వినియోగం, పంట అవశేషాల నిర్వహణ, పచ్చిరొట్ట ఎరువుల సాగు, అంతర పంటలు, మిశ్రమ పంటలు, పంటల మార్పిడి వంటి పద్ధతులను రైతులు పాటించాలని సూచించారు.అలాగే ఆలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ ఎ సుధాకర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో సుభాష్ పాలేకర్ విధానంలో వాడే బీజామృతం, జీవామృతం, నీమాస్త్రం,బ్రహ్మాస్త్రం,అగ్ని అస్రం, దశపర్ణి కషాయం తదితరాలను రైతులు వ్యవసాయంలోకి తీసుకురావడం ద్వారా రసాయన రహిత ఆహార ఉత్పత్తులను తయారు చేసుకోవచ్చని తెలిపారు.అదేవిదంగా ఆలేరు సహాయ వ్యవసాయ సంచాలకులు కె.నిర్మలా మాట్లాడుతూ రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, నూనెగింజలు, కూరగాయలు తదితరాలను పంటల మార్పిడి, అంతర పంటలు, మిశ్రమ పంటల రూపంలో సాగు చేయాలని సూచించారు. దీనివల్ల నేల సారాన్ని కాపాడుకోవడంతో పాటు వాతావరణ మార్పుల ప్రభావాన్ని తట్టుకునే సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.శ్రీనివాస్,గ్రామ సర్పంచ్ తండ మంజుల,పిఎసిఎస్ డైరెక్టర్ కోడిత్యాల పద్మ నరేందర్ గుప్తా, స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి ఎం.అశోక్ కుమార్, మాజీ జెడ్పిటిసి కోడిత్యాల నరేందర్ గుప్తా,మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ తండ నర్సింహా,మండల విస్తరణ అధికారులు బి.రాజశేఖర్,ఎ.వేణు,కె.క్రాంతి,సౌమ్య మరియు శిక్షణలో రైతులు ఎదుల్లా మల్లారెడ్డి, మాధవ రెడ్డి,సోలి పురం యాదిరెడ్డి,మేడి రామలక్ష్మయ్య,పాలేం నర్సింగరావు, ఏనుగు మధుసూదన్ రెడ్డి,లోడి నాగరాజు,లింగస్వామి,మచ్చగిరి,మేడి లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## అరుణాచలేశ్వర స్వామిని దర్శించుకున్న సామిడి గోపాల్ రెడ్డి



**బాలాపూర్ (మీడియాటుడే న్యూస్ ) ఆగస్టు 11**

ప్రశాంతి హిల్స్ డివిజన్-58 పరిధిలోని నంది హిల్స్ కాలనీలో ఉన్న అరుణాచలేశ్వర స్వామి దేవాలయాన్ని ౹ాజజ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా సామిడి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా, సుఖసంతోషాలతో, మంచి ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి సోదరభావంతో జీవిస్తూ ప్రశాంతమైన వాతావరణాన్ని నెలకొల్పాలని అరుణాచలేశ్వర స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. స్వామివారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, సెక్రటరీ చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గుమ్మల రవీందర్ రెడ్డి, మట్ట సత్యనారాయణ, రాష్ట్ర యూత్ సెక్రటరీ చరణ్ రెడ్డి సామిడి, చీూఖ× అధ్యక్షులు దీక్షిత్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సార్ల రవి, ప్రకాశ్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## దేశభక్తి ప్రతి భారతీయుడి హృదయంలో నిత్యం వెలుగొందాలి

**అందెల శ్రీరాములుహర్ ఘర్ తిరంగా**

**కార్యక్రమంలో భాగంగా జాతీయ జెండా ఆవిష్కరణ**



**Balapur(మీడియాటుడే రిపోర్టర్ ) ఆగస్టు 11 న్యూస్** : ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి పిలుపు మేరకు నిర్వహిస్తున్న 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు తన నివాసంలో జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ.. జాతీయ జెండా ప్రతి భారతీయుడి గౌరవానికి, దేశభక్తికి ప్రతీక అని అన్నారు. దేశభక్తి ప్రతి భారతీయుడి హృదయంలో నిత్యం వెలుగొందాలని ఆకాంక్షించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి పిలుపుతో నిర్వహిస్తున్న 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటాలని ఆయన పిలుపునిచ్చారు.జై హింద్ ????

## బోనాల సందర్భంగా కట్ట మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న సామిడి గోపాల్ రెడ్డి





**బాలాపూర్(మీడియాటుడే రిపోర్టర్ ) ఆగస్టు 11 న్యూస్**

బోనాల పండుగ సందర్భంగా బాలాపూర్ చౌరస్తాలోని కట్ట మైసమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని ఆశీస్సులు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో బాలాపూర్ మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ వరికుప్పల శివ, స్టేట్ సెక్రటరీ సామిడి చరణ్ రెడ్డి, ఎక్స్ కోఆప్షన్ సభ్యులు జటావత్ రవి నాయక్, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు నక్క బాలకృష్ణ గౌడ్, దేరంగుల వంశీ, టెక్నో కృష్ణ, గడివేముల కృష్ణ, లక్ష్మాచారి, లోకేష్, వరుణ్, వివేక్, చిన్న తదితరులు పాల్గొన్నారు.బోనాల పండుగ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.

## జిల్లా జనరల్ సెక్రెటరీగా ఉప్పుతల్ల మహేష్

**మిర్యాలగూడ, ఆగస్టు 11 (మీడియా టుడే):**



ఉపసర్పంచ్ ల ఫోరం నల్గొండ జిల్లా అధ్యక్షుడు గాదె రాజశేఖర్ రెడ్డి ప్రతిపాదన మేరకు రాష్ట్ర అధ్యక్షులు బొట్ల కార్తీక్, మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామం ఉపసర్పంచ్ ఉప్పుతల్ల మహేష్ ను ఏకగ్రీవంగా నల్లగొండ జిల్లా జనరల్ సెక్రటరీగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ, ఎంతో నమ్మకంతో జిల్లా బాధ్యతను తనపై పెట్టినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉపసర్పంచ్ల సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఫోటో కాల్ ప్రకారం ఉపసర్పంచ్ల సమస్యలు పరిష్కారం జరిగే విధంగా కృషి చేస్తానని తెలిపారు.

## బంధువుల ఇంటికి వస్తే పాము కాటుకు గురైన వైభవ్

**మీడియా టుడే ప్రతినిధి**



**నిజామాబాద్ జిల్లా ఆగస్టు 11 :** ఆర్మూర్ పట్టణంలోని పెద్ద బజార్ లో గల 36వ వార్డు కసాబ్ గల్లీలో చెత్తా చెదారం గడ్డి పిచ్చి మొక్కలు మొలవడంతో గల్లీలో ఉన్న కాలనీవాసులు చాలా ఇబ్బందికి గురవుతున్నారని తెలిపారు. బోనాల పండుగ సందర్భంగా కటికే భాజన్న ఇంట్లో బంధువైన వైభవ్ ని పిలవడంతో రాత్రి 11 గంటల 30 నిమిషాలకు నిద్రపోయే సమయంలో పాము కాటుకు గురయ్యాడు ఇంటి చుట్టుపక్కల చెట్లు చెత్తా చెదారం పిచ్చి మొక్కలు పేరుకుపోవడంతో నిదురలో ఉన్న వైభవ్ అనే వ్యక్తికి పాము కాటు వేయడం జరిగింది. తప్పనిసరి ఆర్మూర్ లోని మైత్రి హాస్పిటల్ లో తీసుకోవడం జరిగింది. అక్కడ వైద్య సిబ్బంది చేర్చుకోకపోవడంతో నిజామాబాద్ మనోరమ హాస్పిటల్ కు తీసుకుపోవడం జరిగింది. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు 36 వ వార్డులో పిచ్చి మొక్కలను చెత్త చదరాన్ని తొలగించాలని కాలనీవాసులు మొరపెట్టుకుంటున్నారు.

## మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు




**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 11 :**
ఆర్మూర్ పట్టణంలో మన కాలనీ మన భద్రత మన బాధ్యత అనే కార్యక్రమంలో భాగంగా ఆర్మూర్ ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ సెంట్ పాల్స్ హై స్కూల్ లో మత్తు పదార్థాలు డ్రగ్స్ అవేర్నెస్ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం సెయింట్ పాల్స్ హై స్కూల్ లో విద్యార్థిని విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, మత్తు పదార్థాలు, సైబర్ నేరాల కార్యక్రమాలపై మరియు షి టీమ్ అవగాహన సదస్సు నిర్వహించినారు. విద్యార్థులు మత్తు పదార్థాలు, చెడు వ్యసనాలకు, ఆన్లైన్ గేమ్లకు, దూరంగా ఉండాలని ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం విగ్నేష్, స్కూల్ యాజమాన్యం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 35 వ వార్డులో జాతీయ జెండాల పంపిణీ



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 11 :**
భారత ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు ఆర్మూర్ పట్టణంలో 35 వార్డ్ పరిధి 60 వ బూత్ లో బూత్ అధ్యక్షులు తోట నారాయణ ఆధ్వర్యంలో జాతీయ జండాలను పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు కలిగొట గంగాధర్ పాల్గొని బూత్ అధ్యక్షులు తోట నారాయణ తో కలసి జాతీయ జండాలనుపంపిణి చేయడం జరిగింది. కలిగొట గంగాధర్ మాట్లాడుతూ మోడీ పిలుపు మేరకు ప్రతి ఒక్కరు తమ ఇంటిపై జాతీయ జండాలను ఎగురా వేసి దేశ భక్తిని చాటుకొని, స్వాతంత్రం కొరకు అమరులైన వారిని స్మరించుకుంటూ వారి సేవలను కొనియాడాలని అన్నారు. ఎందరో ప్రాణాల త్యాగఫలం అని మనకు ఈ స్వాతంత్రమని స్వాతంత్ర పోరాట యోధులు కళలు కన్నా భారత దేశం మోడీ నాయకత్వంలో సాధ్యం అవుతుందని, భారత దేశం అగ్ర గామి దేశాంగ అభివృద్ధి చెందుతుందని అన్నారు. దేశ చరిత్ర, స్వాతంత్ర పోరాటల గురుంచి ప్రతి ఒక్కరు తమ పిల్లలకు చెప్పాలని అన్నారు.

## అంత్యక్రియలో పాల్గొన్న అయ్యప్ప శ్రీనివాస్

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 11 :**



ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని దయానంద్ నగర్ కాలనీకి చెందిన లక్కాకుల పోశెట్టి కుమారుడు నిఖిల్ అకాల మరణం చెందారు. ఆయన అంత్యక్రియల్లో ఆర్మూర్ అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిఖిల్ పాడెను మోసి అంత్యక్రియల్లో పాల్గొని, భౌతికకాయానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. నిఖిల్ అకాల మరణం వారి కుటుంబానికి తీరని విషాదమని, ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని అయ్యప్ప శ్రీనివాస్ వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ఇచ్చారు. కుటుంబానికి ఫౌండేషన్ తరపున తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## మధిర ప్రాంతంలోగుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

### ఖమ్మం క్లూస్ టీం తో ఆధారాల సేకరిస్తున్న సిఐ మధు

**మీడియా టుడే మధిర:**



మదిలోని వైరా ప్రధాన రహదారి పివిఆర్ కళ్యాణమండపం సమీపంలో మంగళవారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని స్థానిక పోలీసులు గుర్తించారు. సమాచారం అందుకున్న మధిర పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతుడి ముఖం,చేతులపై రక్తపు మరకలు ఉండడంతో మృతి పై పలు అనుమానాలు ఉన్నట్లు వెల్లడించారు. ఘటనపై పూర్తి వివరాలు తెలుసుకునేందుకు ఖమ్మం నుంచి క్లూస్ టీమ్ రప్పించి నిశితంగా ఆధారాలను స్వీకరిస్తున్నట్లు రూరల్ సీఐ మధు, టౌన్ సిఐ రమేష్, ఎస్సై కవిత తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

## మోటకొండూర్ మండల నూతన ఎస్సై బి కుమారస్వామి యాదవ్ ని సన్మానించిన నాంచారిపేట గ్రామ సర్పంచ్, బిఆర్ఎస్ నాయకులు




**ఆలేరు ఆర్సీ, ఆగస్టు11/మీడియా టుడే:**
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం నాంచారిపేట గ్రామ సర్పంచ్ బెల్లి మల్లేష్,బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కంది వెంకట్ రాంరెడ్డి, నాయకులు పీసరి మల్లారెడ్డి, పైళ్ల దయాకర్ రెడ్డి, మోటకొండూరు మండలానికి బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టిన నూతన ఎస్సై బి కుమారస్వామి యాదవ్ ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల విషయంలో సహకారాన్ని అందించాలని సూచించారు.

# మార్పు కావాలి.. ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలి

### మోటకొండూరుకు చేరుకున్న సీపీఐ 'ప్రజా చైతన్య యాత్ర' -కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై నాయకుల ధ్వజం




**ఆలేరు ఆర్సీ, ఆగస్టు 11/మీడియా టుడే:**
కేంద్రంలోని బీజేపీ సర్కారు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, అలాగే రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో చేపట్టిన 'ప్రజా చైతన్య యాత్ర' మంగళవారం మోటకొండూరు మండల కేంద్రానికి చేరుకుంది. మండలంలోని ఆరెగూడెం, మోటకొండూర్ , వర్టూరు, చందేపల్లి,చాడ , ముత్తిరెడ్డిగూడెం గ్రామాలలో సిపి కళాజాత బృందం ప్రదర్శిస్తూ ర్యాలీగా నినాదాలు చేస్తూ ఘనంగా జత నిర్వహించారు."బద్లావ్ జరూరీ హై - మార్పు కావాలి" అనే నినాదంతో ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా ఆగస్టు 10, 11 తేదీల్లో ఈ యాత్రను నిర్వహిస్తున్నారు. మండల కేంద్రానికి చేరుకున్న యాత్రకు స్థానిక నాయ కులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ జిల్లా కార్య దర్శి యానాల దామోదర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి బొలగానీ సత్యనార యణలు సంయుక్తంగా యాత్రను ఉద్దేశించి సీపీఐ ముఖ్య నాయకులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సామాన్యుల నడ్డివిరిచేలా నిత్యావసరాల ధరలు పెంచుతూ, కార్పొరేట్ పెద్దలకు మాత్రమే కొమ్ముకాస్తోందని విమర్శించారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం సైతం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో, క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. బడుగు, బలహీన వర్గాలు, కార్మికులు, రైతుల పక్షాన నిలబడి నిజాయితీగా పోరాడేది కేవలం కమ్యూనిస్టులేనని నాయకులు స్పష్టం చేశారు. దేశాన్ని, రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని, రాబోయే రోజుల్లో ఈ ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగని సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేశ్,జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి బండి జంగమ, మండల కార్యదర్శి గాదెగాని మాణిక్యం, యాదగిరిగుట్ట మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్, మోటకొండూరు మండల సహాయ కార్యదర్శి ముసుకు పెంట రెడ్డి,కార్యవర్గ సభ్యులు బొల్ల శ్రీను, బీరకాయలు మల్లేష్, మంచాల రాధమ్మ, పశుల నరసింహ, బొడిగే దర్శన్,రాం రెడ్డి,పద్మ,ఉమ, ఏనుగు వేంకట్ రెడ్డి, సుదాగానీ వెంకన్న, ఎండీ శంశుద్దీన్, బొంగు భిక్షం, నాగ చారి,ప్రజా నాట్యమండలి ఇంజ హేమలత, ఎండీ యుసిబి, మాధవీ, జే పాండు, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై మున్సిపల్ మేనేజర్ కి వినతిపత్రం ఇచ్చిన బిజెపి



ఆలేరు ఆర్సీ, ఆగస్టు11/మీడియా టుడే:
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో మంగళవారం రోజు భారతీయ జనతా పార్టీ ఆలేరు మున్సిపాలిటీలోని సమస్యలపై మున్సిపల్ మేనేజర్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఒకటో వార్డు నుంచి 12వ వార్డుల వరకు పలు సమస్యల పైన తొరతరగతనా పరిష్కరించాలని లేనిచో ప్రజలను చైతన్యవంతం చేసి పెద్ద ఎత్తున మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆలేరు పట్టణ అధ్యక్షుడు నందగంగే ఐదో వార్డ్ కౌన్సిలర్ పాషికంటి సంపత్ మేనేజర్ కి వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కామిటికారి కృష్ణ ఆలేర్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఎలగల వెంకటేష్ ఉపాధ్యక్షుడు సుక్క రాజు జిల్లా కార్యవర్గ సభ్యుడు కళ్లెం రాజు గౌడ్ జిల్లా కౌన్సిల్ మెంబర్ వడ్డేమాన్ నరేందర్ జిల్లా నాయకులు తునికి దశరథ బందెల సుభాష్ కంతుల శంకర్ ఎగిరి సంపత్ పూల హనుమంతు పేరపు ఆనంద్ గుర్రం నర్సింలు పరమని స్వామి తీరాల రాజేశ్వర్ రచ్చ రాము మైదంభాస్కర్ మోరగాడి వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదికలో వ్యవసాయ సాంకేతిక శిక్షణా కార్యక్రమం

### సమీకృత వ్యవసాయం, పంట మార్పిడిపై రైతులకు అవగాహన

### ఒకే పంటపై ఆధారపడకుండా ఆరుతడి పంటల వైపు మళ్లాలి

### అవగాహన కల్పించిన వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీలత



**ఆలేరు ఆర్సీ,ఆగస్టు 11/మీడియా టుడే:**
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం 'వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ' ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయంపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ సలహా, సాంకేతిక బదిలీ కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ శ్రీలత ముఖ్య అతిథిగా హాజరై, ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, సాగు పద్ధతులపై రైతులకు దిశానిర్దేశం చేశారు.సముద్ర జలాల ఉష్ణోగ్రతల్లో వచ్చే మార్పుల వల్ల భవిష్యత్తులో ఏర్పడబోయే అనిశ్చిత వర్షపాతం, సాగునీటి కొరత పట్ల రైతులు ముందుగానే అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. నీటి ఎద్దడిని తట్టుకునేందుకు రైతులు ఒకే పంటకు పరిమితం కాకుండా, కంది, పెసర, మినుము, జొన్న, మొక్కజొన్న, వేరుశనగ వంటి ఆరుతడి పంటలను ప్రోత్సహించాలని వివరించారు.

**"సమీకృత వ్యవసాయంతోనే అధిక లాభాలు"**
వ్యవసాయంలో కేవలం ఒకే పంటపై ఆధారపడకుండా, పంటల సాగుతో పాటు పశు పోషణ, కోళ్ల పెంపకం వంటి వాటిని చేపడుతూ 'సమీకృత వ్యవసాయం' ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని డాక్టర్ శ్రీలత సూచించారు. పంటల అవశేషాలను పశువులకు మేతగా వాడటం, పశువుల నుంచి వచ్చే పేడ, మూత్రాన్ని జీవ ఎరువుల తయారీలో ఉపయోగించడం ద్వారా బయట కొనుగోలు చేసే ఎరువులపై ఆధారపడటాన్ని తగ్గించి వ్యవసాయ ఖర్చులను బాగా తగ్గించుకోవచ్చని ఆమె రైతులకు సలహా ఇచ్చారు. అనంతరం మండలంలోని పలు రైతులు సాగు చేస్తున్న వరి ,పత్తి ,జొన్న, పంటలను సందర్శించి పరపరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీలత, రాములమ్మ, స్వాతి,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్ నెమ్మని సుబ్రహ్మణ్యం, మండల వ్యవసాయ అధికారి (ఏఓ) మాధవీలత,గ్రామ సర్పంచులు భూమండ్ల జయమ్మ శ్రీనివాస్, పసల ప్రదీప్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) మౌనిక, వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ సభ్యులు, గ్రామ వనరుల సహాయకులు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### మోడల్ స్కూల్, గురుకుల పాఠశాలల్లో వైద్యాధికారి డాక్టర్ జ్యోతి తనిఖీలు -- మెడికల్ క్యాంపు



**నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగష్టు 11(మీడియా టుడే )**
జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బుధరావుపేట మోడల్ స్కూల్, హాస్టల్ను పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ జ్యోతి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్ మెస్ రూమ్, స్టోర్ రూమ్, వాష్ రూమ్, పరిసరాలు, పారిశుధ్య పరిస్థితులను పరిశీలించారు. పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఈగలు వాలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.అనంతరం మోడల్ స్కూల్ విద్యార్థులతో సమావేశమై సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా మలేరియా, డెంగ్యూ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కలుషిత నీరు, ఆహారం తీసుకోవడం వల్ల టైఫాయిడ్, వాంతులు, విరేచనాలు వంటి అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, కాబట్టి పరిశుభ్రమైన నీరు, ఆహారం తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ చేతులను తరచుగా శుభ్రం చేసుకోవాలని సూచించారు.

**జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ స్కూల్లో మెడికల్ క్యాంపు**
తదుపరి వజీనేపల్లిలోని మహాత్మా జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ స్కూల్ను డాక్టర్ జ్యోతి సందర్శించి మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి సాధారణ జలుబు, దగ్గు, అలర్జీ తదితర సమస్యలకు అవసరమైన మందులు అందించారు.అనంతరం హాస్టల్ మెస్, స్టోర్ రూమ్, పరిసరాలను పరిశీలించి పారిశుధ్య నిర్వహణపై పలు సూచనలు చేశారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు పరిశుభ్రమైన వాతావరణం, సురక్షితమైన ఆహారం, తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సునీత, మహాత్మా జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ అనిత, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జమీరుద్దీన్, హెల్త్ సూపర్వైజర్ దామోదర్ రెడ్డి, స్టాఫ్ నర్స్ శిరీష, హెల్త్ అసిస్టెంట్లు భాస్కర్, జ్యోతి, మోడల్ స్కూల్ ఏఎన్ఎం శారద, ఆశా కార్యకర్త జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## 18 న ఖమ్మం పర్ణశాల రామాలయంలో షాప్ బహిరంగ వేలం

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
ఖమ్మం నగరం ఇందిరానగర్ కాలనీ శ్రీ సీతా రామచంద్ర స్వామి దేవస్థానం (పర్ణశాల ) లో షాప్ నెంబర్ 11ను బహిరంగ వేలం ద్వారా కిరాయి ఇచ్చేందుకు ఈనెల 18 మంగళవారం ఉదయం 11గంటలకు ఆలయం లో బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి తెలిపారు.ఈ షాపుకు టెండర్ షెడ్యూల్ లో చూపిన విధంగా డిపాజిట్ చెల్లించాలన్నారు. ఈ డిపాజిట్ డి డి /నగదు రూపంలో చెల్లించి పాటలో పాల్గొలన్నారు. బకాయిదారులు పాటలో పాల్గొనుటకు అనర్హులన్నారు. మిగిలిన షరతుల వివరాలు ఆలయం లో సంప్రదించి తెలుసుకోవాలన్నారు. ఈ వేలం పాటను వాయిదా వేయిటకు రద్దు చేయిటకు లేదా నిలుపుదల చేయిటకు దేవస్థానం వారికి అధికారం ఉందన్నారు.

## ఈవీఎం గోదాం తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా: (మీడియా టుడే) ఆగస్టు 11, 2026**



కలెక్టరేట్ సమీపంలో గల ఈవీఎం గోదాం కేంద్రాన్ని సాధారణ తనిఖీల్లో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్ని రిజిస్టర్లను పరిశీలించారు. చేశారు. సీసీ కెమెరాల పనితీరు చూశారు. అగ్నిమాపక వ్యవస్థ పనితీరు తనిఖీ చేశారు. పోలీసు సిబ్బంది నిరంతరం సీసీ కెమెరాలు పర్యవేక్షణతో మెరుగైన భద్రతను నిర్వహించాలని తెలిపారు. పటిష్ట అగ్నిమాపక వ్యవస్థ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ తనిఖీలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, అగ్నిమాపక అధికారి శివాజీ, తహసిల్దార్ రాజు, అధికారులు స్వాతి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో వర్ష భావంతో నష్టపోయిన రైతాంగాన్ని
# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలా ఆదుకోవాలి

**7- వ్యవసాయ కార్మికులకు 7500 రూపాయల కుటుంబానికి 20 కేజీల బియ్యం ఇవ్వాలని.**

**ఏ ఐ పి కె ఎం ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బందెల వెంకయ్య**




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

వర్షాభావంతో రాష్ట్రంలో, జిల్లాలో , మండలంలో నష్టపోయిన రైతాంగాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాల ఆదుకోవాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం, అఖిలభారత ప్రగతి వ్యవసాయ కార్మిక సంఘాల రాష్ట్ర కమిటీ ల పిలుపులో భాగంగా ఈరోజు ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి గారికి మంగళవారం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా అఖిలభారత ప్రగశీల వ్యవసాయ కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి బందెల వెంకయ్య. ఏ యూ కే ఎస్ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి పాశం అప్పారావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్లో వర్షాలు సజావుగా సకాలంలో ఉంటాయన్న వాతావరణ నిపుణుల మాటలతో ప్రజలంతా వ్యవసాయ సాగుకు సిద్ధపడ్డారు విత్తనాలు వేశారు అక్కడక్కడ చిరుజల్లులు తప్ప భారీ వర్షాలు లేక రైతాంగమంతా తీవ్ర నష్టపోయింది ఏసిన పంటలు విత్తనాలు మొలకెత్తగా మొలకెత్తిన విత్తనాలు ఎండిపోయే దశలో తీవ్ర విషాదంలో రైతాంగం ఉన్నది. ఇట్టి పరిస్థితుల్లో వర్షాభావంతో నష్టపడ్డ రైతాంగానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి ముఖ్యంగా తిరిగి ప్రత్యామ్నాయ పంటల సాగుకు ఉపయోగపడే స్వల్పకాలిక పంటలకు విత్తనాలు ,ఎరువులు ఉచితంగా సకాలంలో క్షేత్రస్థాయిలో అందించాలని డిమాండ్ చేస్తున్నాం. రైతుల రుణాలు పూర్తిగా రద్దుచేసి ఒకేసారి రుణమాఫీ చేయాలి కొత్తగా వడ్డీ లేని పంట రుణాలు ఇవ్వాలి పంటకు బీమా అమలు చేయాలి పశుగ్రాసం, రాబోవు రోజులలో మంచినీటి సరఫరా గ్రామాలకు సమకూర్చాలని. రాష్ట్రంలో. జిల్లాలో. మండలంలో వర్షాభావ పరిస్థితి తీవ్ర ఆందోళన కలిగిస్తుంది ఎల్ ని నో వలన ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో భూగర్భ జలాలు అడు గంటుతున్నాయి ప్రాజెక్టులు కుంటలు చెరువులోకి నీరు చేరని పరిస్థితి ఉంది దీంతో సాగు పనులు ముందుకు సాగని పరిస్థితి ఏర్పడ్డది ఇట్టి పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రైతాంగాని అన్ని విధాల ఆదుకోవాలని అన్నారు. వ్యవసాయ కూలీలకు 200 రోజులు పని దినాలు కల్పించాలని రోజుకు 600 రూపాయలు చెల్లించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. వ్యవసాయ కూలీలకు నెలకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ప్రకటించిన విధంగా 1000 జీవన భృతి మరియు కరువు బత్యం ప్రతి కుటుంబానికి 20 కేజీల బియ్యం .7500 ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం.లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను వెంకయ్య . అప్పారావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐపీకే ఎంఎస్ . తెలంగాణ రాష్ట్ర నాయకులు రేపాకుల శివలింగం. ఏఐపీకేఎంఎస్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు. అఖిలభారత ఐక్య రైతు సంఘం(ఏఐయుకేఎస్) జిల్లా సహాయ కార్యదర్శి పాశం అప్పారావు. కే వెంకటేశ్వర్లు. సోమనపల్లి వెంకటేశ్వర్లు. రెంటాల యాదగిరి. కూరాకుల నరసయ్య. తదితరులుపాల్గొన్నారు.

# యాదాద్రి భువనగిరి జిల్లాలో పెండింగ్ ప్రాజెక్ట్ లపై సీపీఎం ప్రజా ఉద్యమం

**-పాలకులు నిర్లక్ష్యం వీడి నిధులు విడుదల చేయాలి**

**-31న ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద సీపీఎం మహాధర్నా - సీపీఎం జిల్లా కార్యదర్శి యండి జహంగీర్**

**మీడియా టుడే యాదాద్రి భువనగిరి ఆగస్టు11:** యాదాద్రి భువనగిరి జిల్లా సాగు,తాగునీటి సమస్యలను పరిష్కరించడంలో గత, ప్రస్తుత పాలకులు పూర్తిగా విఫలమయ్యారని వాటి పరిష్కారం కోసం సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కార్యాచరణ రూపొందిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి యండి జహంగీర్ తెలిపారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో కీలక ప్రాజెక్టులుగా ఉన్న బస్వాపురం ప్రాజెక్టు, గంధమల్ల ప్రాజెక్టు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు,నవాబ్ పేట రిజర్వాయర్ ప్రాజెక్టు,చిన్న నీటి పారుదల కాలువలైన ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి, బునాదిగాని,ఆసిఫ్ నహర్ కాలువ పునరుద్దరణ పనులు పూర్తి చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు.ఈ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 29, 30, 31తేదీలలో సీపీఎం చలో హైదరాబాద్ పేరిట రైతులు, నిర్వాసితులు,ప్రజలతో పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈనెల 29 న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుండి పాదయాత్ర ప్రారంభమై 31న హైదరాబాద్ ఇందిరా ధర్నా చౌక్ కు చేరుకుంటుందన్నారు.సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించే మహా ధర్నాలో రైతులు, వ్యవసాయ కార్మికులు, నిర్వాసితులు,వృత్తి దారులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. 90 శాతం పూర్తయిన బస్వాపురం ప్రాజెక్టుకు మిగతా నిధులు ఇవ్వడంలో జాప్యంపై వివరణ ఇవ్వాలన్నారు. సుమారు 420 కోట్లకు పైచిలుకు డబ్బులు నిర్వాసితులకు చెల్లించవలసి ఉందన్నారు.80 కోట్లు మంజూరు చేసినట్లు చెబుతున్న ఫైనాన్స్ కమిటీ వద్ద సంవత్సరం నుండి నిధులు నిలిచిపోయాయి. అన్నారు.అరకోర, అత్తెసరు నిధులు కేటాయిస్తూ దశాబ్దాల తరబడి ప్రాజెక్టు పూర్తి చేయకుండా జాప్యం చేస్తున్నారని తెలిపారు.పాలకుల నిర్లక్ష్యం కారణంగానే సీపీఎం పోరాటం చేస్తుందన్నారు.భూ నిర్వాసితుల రైతుల ఖాతాలో నిధులు జమచేయాలన్నారు. పాలమూరి రంగారెడ్డి ప్రాజెక్టు ఎదుల రిజర్వాయర్ ద్వారా డిండి ప్రాజెక్టుకు నీళ్లు తేవాలన్నారు. డిండి ప్రాజెక్టు ద్వారా రాచకొండ ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేసి రిజర్వాయర్ ద్వారా నారాయణపూర్, చౌటుప్పల్ మండలాల గ్రామాలకు గ్రావిటీ ద్వారా సాగు నీరు అందించాలని కోరారు.దేవాదుల ప్రాజెక్టు ద్వారా నవాబుపేటకు నీళ్ల ఇస్తామని సుమారు 15 సంవత్సరాల కింద కాల్వలు తోవ్వారని కానీ అందులో నీళ్లు లేక నిరుపయోగంగా ఉన్నాయన్నారు. ధర్మారెడ్డిపల్లి కాలువ వెడల్పు పనులు నిలిచిపోయాయి అన్నారు.పిలాయిపల్లి, బునాదిగాని కాలువల పనులు అసంపూర్తిగా ఉన్నాయన్నారు. కాలువల కింద 30 కల్వర్టులు కట్టవలసి ఉందన్నారు. జిల్లాలో మూసి ప్రక్షాళన,గోదావరి జలాలు అనుసంధానంకై ప్రభుత్వం దగ్గర డిపిఆర్ లేదని విమర్శించారు. బస్వాపురం ప్రాజెక్టు ద్వారా చెరువులు నింపడానికి




పూర్తిస్థాయిలో ప్రణాళికలు రూపొందించి నిధులు కేటాయించాలని, షామీర్పేట కాల్వ ద్వారాబొమ్మలరామారం ,బీబీనగర్, భువనగిరి, పోచంపల్లి మండలాలకు సాగునీరు అందించాలన్నారు. ఈ నెల 16 న సాగు తాగునీటి సమస్య పరిష్కారం కోసం వివిధ రాజకీయ పక్షాలతో, ప్రజాసంఘాలతో, మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశం భువనగిరిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆగస్టు 31న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే మహా ధర్నాకు పెద్ద ఎత్తున అన్ని వర్గాలు తరలిరావాలని యండి జహంగీర్ విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ,బట్టుపల్లి అనురాధ,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం,జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు చర్యలు

**శ్రీధర్, బాలాజీ కాలనీల సమస్య పరిష్కారానికి కొత్త డ్రైనేజీ పైప్‌లైన్ ఔట్‌లెట్**



**బాలాపూర్ (మీడియాటుడే న్యూస్ ) ఆగష్టు 11 న్యూస్** వర్షాకాలంలో కురిసే భారీ వర్షాలకు పై ప్రాంతంలోని సుమారు 40 కాలనీల నుంచి వచ్చే వరద నీటితో శ్రీధర్ కాలనీ, బాలాజీ కాలనీలు ముంపునకు గురవుతున్న నేపథ్యంలో సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు.శ్రీధర్ కాలనీ ఎదురుగా ఉన్న డ్రైనేజీ ఔట్‌లెట్ వద్ద పాత కల్వర్టు ప్రాంతంలో కొత్త పైప్‌లైన్ ఔట్‌లెట్ నిర్మించాలని స్థానికులు గతంలో చేసిన విజ్ఞప్తి మేరకు సమస్యను స్థానిక నాయకులు ఆర్కల కామేష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పరిమిత బడ్జెట్ ఉన్నప్పటికీ ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా సమస్య పరిష్కారానికి కృషి చేసిన మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పట్లోల్ల సబితా ఇంద్రారెడ్డికి బాలాజీ కాలనీ వాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా మీర్‌పేట్ బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఆర్కల కామేష్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న సమస్యలు ఇంకా అనేక ప్రాంతాల్లో ఉన్నాయని తెలిపారు. ఆయా కాలనీ వాసుల నుంచి వినతులు స్వీకరించి, అవసరమైన బడ్జెట్‌ను తీసుకువచ్చి ఒక్కొక్క సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు.సబితా ఇంద్రారెడ్డి గారి ఆధ్వర్యంలో, వారి సంపూర్ణ సహకారంతో ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ కాలనీల సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని కామేష్ రెడ్డి తెలిపారు. ప్రజల తరఫున సబితా ఇంద్రారెడ్డికి ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాలాజీ కాలనీ అధ్యక్షుడు శాంతమూర్తి, శ్రీనివాస్ రెడ్డి, హరిబాబు, కమల్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్కొండలో జోర్ధార్‌గ హర్ ఘర్ తిరంగా యాత్ర

**-భారీ ఎత్తున పాల్గొన్న నాయకులు కార్యకర్తలు విద్యార్థులు**

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 11 :** బాల్కొండ అసెంబ్లీ నియోజక వర్గ కేంద్రంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించనున్న హర్ ఘర్ తిరంగా అభియాన్ 2026 సన్నాహక యాత్ర మంగళవారం రోజు జోర్ధార్ గ కొనసాగింది. ఈ కార్యక్రమాన్ని బాల్కొండ మండల బిజెపి నాయకత్వంలో నిర్వహించారు. హర్ ఘర్ తిరంగా యాత్రలో జిల్లా పరిషత్ శంబావి, వెంకటేశ్వరా, మదర్ థెరిసా, జ్యోతి రావు పూలె, పలు పాఠశాలలో జాతీయ జెండాలు పట్టుకొని వీధుల్లో దేశ భక్తి నినాదాలు చేస్తూ ఊరేగించారు. అనంతరం జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాలలో మైదానంలో జరిగిన సమావేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ నేషన్ ఫస్ట్, పర్సన్ లాస్ట్ అనే నినాదంతో మొత్తం భారతదేశ ప్రజలను జాగృత పరిచే నినాదంతో హర్ ఘర్ తిరంగా నినాదాన్ని ఎత్తుకున్న గొప్ప నాయకుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు నిర్వహించామని మల్లికార్జున్ రెడ్డి వివరించారు. ఆగస్టు 10 నుంచి 15 వరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి ప్రతి గుండెల్లో దేశభక్తిని చాటలని బాల్కొండ మండల బిజెపి నాయకులు ముప్కాల్ మాజీ సర్పంచ్ ముస్కు భూమేష్ విద్యార్థుల్ని కోరారు. అనంతరం జిల్లా బిజెపి నాయకులు, మాజీ ఎంపీపీ లావణ్య లింగాగౌడ్ హాజరై, హర్ ఘర్ తిరంగా అభియాన్ ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి, దేశభక్తి మరియు జాతీయ ఐక్యతను చాటాలని లింగా గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా షాబాద్ మండలంలో హర్ ఘర్ తిరంగా యాత్రను విజయ వంతంగా నిర్వహించి నందుకు బాల్కొండ బిజెపి అధ్యక్షులు అంబటి నవీన్ మాట్లాడుతూ అన్ని పాఠశాలల విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో



బిజెపి బాల్కొండ మండల ప్రధానకార్యదర్శులు సాయికిరణ్, నక్కల గణేష్, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు తోట చిన్నయ్య, బీజేవైఎం కిసాన్ మోర్చా, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు సాయికార్తీక్, ఆరెపల్లి నర్సయ్య, కళ్లెం సుధాకర్, మండల ఉపాధ్యక్షులు బూసం సత్యనారాయణ, కాలరవి, కార్యదర్శులు కడ్తల్ రాజేశ్వర్, ఐరా ప్రవీణ్, భూమేష్, నాయకులు సుంకం శ్రీనివాస్, బి. ఆర్. నర్సింగ్ రావు, ఆరెపల్లి రవిందర్, తోట నవీన్, నాగరాజు,తోట నాగేష్, తోపారం అశోక్, ఉట్నూర్ రాంకిషన్, కన్న రెడ్డి,దుద్దేల దేవేందర్, జక్కం శ్రీకాంత్, దికొండ రాజు, చెల్మెల రమేష్, సోన్న పోశెట్టి, నానం నరేష్, కాల బాబు, అడ్వాళా గంగాధర్, మద్దుల రమేష్, అగ్గు శ్రీనివాస్ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి**

**ప్రమాదానికి కారణమైన వాహనం కోసం పోలీసుల దర్యాప్తు**

**ఉప్పల్, ఆగస్టు 11(మీడియా టుడే ప్రతినిధి)**



సూర్యనగర్ మెయిన్‌రోడ్డులో గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన మల్లాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పోలీసుల వివరాల ప్రకారం.. శక్తి సాయినగర్‌కు చెందిన సాలిపల్లి శ్రీనివాస్ (53) ప్రైవేట్ ఉద్యోగి. ఈ నెల 8న రాత్రి 10 గంటల సమయంలో రాజఖైనీ తీసుకురావడానికి ఇంటి నుంచి బయటకు వెళ్లారు. సుమారు 20 నిమిషాల తర్వాత శ్రీను అనే పరిచయస్తుడు.. ఇండస్ బ్యాంక్ ఏటీఎం సమీపంలో రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని వాహనం శ్రీనివాస్‌ను ఢీకొట్టి వెళ్లిపోయిందని కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చాడు.వెంటనే కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకుని రోడ్డు పక్కన అపస్మారక స్థితిలో ఉన్న శ్రీనివాస్‌ను ఇంటికి తీసుకెళ్లారు. మరుసటి రోజు కూడా ఆయన జ్వరంతో నిద్రలోనే ఉండి మాట్లాడలేకపోయారు. పరిస్థితి విషమించడంతో 10న సాయంత్రం 108 అంబులెన్స్‌లో గాంధీ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి తలకు అంతర్గత గాయమైనట్లు తెలిపారు. చికిత్స పొందుతూ 11న ఉదయం 6.15 గంటలకు శ్రీనివాస్ మృతి చెందారు.మృతుడి భార్య సాలిపల్లి కుమారి ఫిర్యాదు మేరకు మల్లాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి, ప్రమాదానికి కారణమైన గుర్తుతెలియని వాహనం కోసం దర్యాప్తు చేస్తున్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**ఎస్పీ మహేష్ బి గితె తో కలిసి ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్:మీడియా టుడే,ఆగస్టు 11:** జిల్లాలో ఈ నెల 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ మహేష్ బి గితె తో కలిసి సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులతో మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, తప్పనిసరిగా హాజరయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.జెండా ఆవిష్కరణకు సంబంధించిన ఏర్పాట్లు, వేదిక, గ్రౌండ్ తదితర ఏర్పాట్లను పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించేలా స్టాల్స్, శకటాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజా ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాలు, జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు అవగాహన కలిగే విధంగా స్టాళ్లలో ప్రదర్శించాలని సూచించారు.దేశభక్తిని ప్రతిబింబించేలా విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేసేందుకు సంబంధించిన ప్రతిపాదనలను నిర్ణీత గడువులోగా సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథి ప్రసంగం కోసం జిల్లాలోని వివిధ శాఖలు చేపట్టిన ముఖ్యమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సంక్షిప్త నివేదికలను జిల్లా పౌర సంబంధాల అధికారికి అందజేయాలని ఆదేశించారు.జిల్లాకు చెందిన ప్రముఖులు, వివిధ రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న వ్యక్తులు వేడుకలకు హాజరయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ప్రతి ప్రభుత్వ శాఖ తమ కార్యాలయాల్లో కూడా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించడంతో పాటు జిల్లా స్థాయి వేడుకలకు అధికారులు, సిబ్బంది హాజరయ్యేలా చూడాలని తెలిపారు. వేడుకల సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.స్వశక్తి మహిళా సంఘాల ప్రతినిధులు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేడుకలకు హాజరయ్యే ప్రజలు, అధికారులు, విద్యార్థులకు అవసరమైన మేర తాగునీటి వసతి ఏర్పాట్లు కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్ఓ జయశ్రీ, సిరిసిల్ల ఆర్డీఓ శ్రీధర్ బాబు, సంబంధిత ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియలో ములుగు నియోజకవర్గం 100 శాతం పూర్తి

**2,36,970 మంది ఓటర్లలో 2,09,128 మంది వివరాల డిజిటలైజేషన్**

**జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు**

**ములుగు జిల్లా ఆగష్టు11(మీడియా టుడే)**



ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ములుగు నియోజకవర్గంలో ఓటర్లకు సంబంధించిన ఎన్యూమరేషన్ ప్రక్రియ 100 శాతం పూర్తయిందని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం జూన్ 25వ తేదీన ప్రారంభమైందని తెలిపారు. తొలి దశలో జూన్ 25 నుంచి జూన్ 30వ తేదీ వరకు ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం జూలై 1 నుంచి ఆగస్టు 10వ తేదీ వరకు బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి పూర్తి చేసిన ఎన్యూమరేషన్ ఫారాలను సేకరించడంతో పాటు ఓటర్ల వివరాల పరిశీలన, ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను చేపట్టారని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారాల సేకరణ, పరిశీలన, డిజిటలైజేషన్ ప్రక్రియను ములుగు నియోజకవర్గంలో నూరు శాతం పూర్తి చేసినట్లు వెల్లడించారు.ములుగు నియోజకవర్గంలో మొత్తం 2,36,970 మంది ఓటర్లు ఉండగా, వారిలో 2,09,128 మంది ఓటర్ల ఎన్యూమరేషన్ ఫారాలను డిజిటలైజేషన్ చేసినట్లు తెలిపారు. ఇది మొత్తం ఓటర్లలో 88.25 శాతంగా ఉందని పేర్కొన్నారు.మిగిలిన 27,842 మంది ఓటర్లను అన్‌కలెక్టబుల్‌గా గుర్తించినట్లు తెలిపారు. వీరిలో 8,354 మంది మరణించిన వారు, 4,015 మంది డబుల్ ఎంట్రీలు ఉన్నవారు, 14,207 మంది శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలివెళ్లిన వారు, 1,219 మంది ఆచూకీ లభించని వారు ఉన్నారని వెల్లడించారు. అన్‌కలెక్టబుల్‌గా గుర్తించిన వారి శాతం 11.75 శాతంగా ఉందన్నారు.డిజిటలైజేషన్ పూర్తయిన 88.25 శాతం, వివిధ కారణాలతో అన్‌కలెక్టబుల్‌గా గుర్తించిన 11.75 శాతం కలిపి ములుగు నియోజకవర్గంలో ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ప్రక్రియ 100 శాతం పూర్తయిందని కలెక్టర్ స్పష్టం చేశారు.ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్ణీత గడువులో సమర్థవంతంగా పూర్తి చేసేందుకు కృషి చేసిన ఎన్నికల అధికారులు, ఈఆర్ఓ, ఏఈఆర్ఓలు, సూపర్‌వైజర్లు, బీఎల్ఓలను జిల్లా కలెక్టర్ అభినందించారు.

# గిరిజన విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేయాలి

**పీవో బి. రాహుల్ - ఉద్దీపకం--3పై ఉపాధ్యాయులకు రెండు రోజుల శిక్షణ ప్రారంభం**

**- కాంపిటేటివ్ పరీక్షలకు ఇప్పటి నుంచే సన్నద్ధం చేయాలి.**




**భద్రాచలం,ఆగస్టు 11 (మీడియా టుడే):** గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ, జీపీఎస్ పాఠశాలల్లో చదువుతున్న గిరిజన బాలబాలికలకు నాణ్యమైన విద్య అందించి, వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఉపాధ్యాయులకు సూచించారు. తల్లిదండ్రుల తర్వాత ఉపాధ్యాయులనే తమకు మార్గదర్శకులుగా భావించే గిరిజన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు.మంగళవారం భద్రాచలం పట్టణంలోని బీఈడీ కళాశాలలో జీపీఎస్, ఏపీఎస్, ఏహెచ్ఎస్ పాఠశాలల ఉపాధ్యాయులకు ఉద్దీపకం వర్క్‌బుక్--3 నిర్వహణపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని పీవో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ఏడాది ఉద్దీపకం వర్క్‌బుక్--1, 2 అమలు ద్వారా విద్యార్థుల ప్రాథమిక విద్యా సామర్థ్యాలు మెరుగుపడ్డాయని తెలిపారు. గణితంలోని గుణకారాలు, భాగహారాలు, చతుర్విధ ప్రక్రియలు, పదజ్ఞానం తదితర అంశాలను సులభంగా నేర్చుకునేలా రూపొందించిన వర్క్‌బుక్స్ మంచి ఫలితాలు ఇచ్చాయని అన్నారు.ప్రస్తుతం రూపొందించిన ఉద్దీపకం వర్క్‌బుక్--3లో 1, 2 తరగతులతో పాటు 3 నుంచి 5వ తరగతి విద్యార్థుల కోసం తెలుగు, ఇంగ్లిష్, గణితం అంశాలతో పాటు జనరల్ నాలెడ్జ్‌కు సంబంధించిన అంశాలను చేర్చినట్లు తెలిపారు. జిల్లాకు చెందిన శకినం రామచంద్రయ్య, వనజీవి రామయ్య జీవిత విశేషాలు, మంచి--చెడు అంశాలపై అవగాహన, కంప్యూటర్ పరిజ్ఞానం, చంద్రయాన్, రోబోటిక్స్, భారతీయ సంస్కృతి, వ్యవసాయం, అధికారులు తదితర అంశాలను విద్యార్థులకు పరిచయం చేసేలా పుస్తకాన్ని రూపొందించినట్లు వివరించారు.విద్యార్థుల్లో పరీక్షా సామర్థ్యాన్ని పెంపొందించేందుకు వర్క్‌బుక్‌లో ఓఎంఆర్ షీట్లు కూడా పొందుపరిచినట్లు తెలిపారు. ఉపాధ్యాయులు పాఠ్యాంశాలను సులభంగా బోధించడంతో పాటు విద్యార్థులు స్వయంగా ఓఎంఆర్ షీట్లను పూర్తి చేసేలా శిక్షణ ఇవ్వాలని సూచించారు. పరీక్షల సమయంలో విద్యార్థులు తమ ప్రతిభను స్వయంగా ప్రదర్శించేలా చూడాలని, ఉపాధ్యాయులు ఎలాంటి సహాయం చేయకూడదని స్పష్టం చేశారు.జీపీఎస్ పాఠ శాలల్లో చదువుతున్న విద్యార్థులను ఇప్పటి నుంచే కాంపి టేటివ్ పరీక్షలకు సన్నద్ధం చేయాలని, గురుకుల ప్రవేశ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేలా వారి నైపుణ్యాలు, మేధాశక్తిని పెంపొందించాలని ఉపాధ్యా యులకు సూచించారు.ఈ సందర్భంగా ఉద్దీపకం వర్క్‌బుక్--3పై గేయం రచించిన మణుగూరు మండలం ఇప్పలసింగారం జీపీఎస్ పాఠశాల ఉపాధ్యాయుడు రాఘవేంద్రను పీవో అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో ఖమ్మం డీడీ ట్రైబల్ వెల్ఫేర్ ఫిరంగి, భద్రాచలం డీడీ ట్రైబల్ వెల్ఫేర్ చందన, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ భవాని, ఏసీఎంవో రమేష్, ఏటీడీవోలు చంద్రమో హన్, రాధమ్మ, జీసీడీవో అలివేలు మంగతా యారు, ఉపాధ్యాయులు, పీఎంఆర్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చేయూత సామాజిక భద్రత పింఛన్లకు దరఖాస్తుల స్వీకరణ

**దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ ఆగస్టు 31**

**అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి:కలెక్టర్ ప్రతిమా సింగ్**

**మెదక్ జిల్లా మీడియా టుడే ప్రతినిధి ఆగస్టు 11:** తెలంగాణ రాష్ట్రంలో చేయూత సామాజిక భద్రత పింఛన్ల కొత్త దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైందని, అర్హులైన అభ్యర్థులు ఆగస్టు 31, 2026లోగా దరఖాస్తులు సమర్పించాలని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఫీఐూ) కార్యాలయం లేదా మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. దరఖాస్తు ఫారాలను అధికారిక చేయూత పోర్టల్ లేదా గ్రామ పంచాయతీ, మున్సిపల్ కార్యాలయాల నుంచి పొందవచ్చని తెలిపారు.

**దరఖాస్తు సమర్పించే విధానం**

గ్రామీణ ప్రాంతాల అభ్యర్థులు పూర్తి చేసిన దరఖాస్తులను గ్రామ పంచాయతీ కార్యదర్శికి లేదా ఫీఐూ కార్యాలయంలో సమర్పించాలి. పట్టణ ప్రాంతాల వారు వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు లేదా మున్సిపల్ కమిషనర్లకు దరఖాస్తులు అందజేయాలని కలెక్టర్ సూచించారు.గతంలో దరఖాస్తు చేసుకున్న వారు తమ దరఖాస్తులు గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఫీఐూ కార్యాలయం లేదా మున్సిపల్ కార్యాలయంలో ఉన్నాయా? అలాగే దరఖాస్తుతో పాటు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను జత చేశారా? అనే విషయాలను సరిచూసుకోవాలని సూచించారు.

**ప్రాధాన్యత కేటగిరీలు**

చేయూత పింఛన్లకు వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, కల్లుగీత కార్మికులు, చేనేత కార్మికులు, ఫైలేరియా (బోదకాలు), డయాలసిస్ బాధితులు, తలసేమియా, సికిల్ సెల్, హీమోఫీలియా వ్యాధిగ్రస్తులు అర్హులని కలెక్టర్ తెలిపారు.

**ఆదాయ పరిమితి:**

– గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ.1.50 లక్షల లోపు ఉండాలి.– పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ.2 లక్షల లోపు ఉండాలి.అవసరమైన ధ్రువీకరణ పత్రాలుపింఛన్ మంజూరుకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను సంబంధిత శాఖల ద్వారా జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని వివిధ శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వితంతువులకు భర్త మరణ ధ్రువీకరణ పత్రం, ఒంటరి మహిళలకు వేర్పాటు ధ్రువీకరణ /తహసీల్దార్ స్థానిక విచారణ నివేదిక, దివ్యాంగులకు ఖణ×ణ/సదరం ధ్రువీకరణ పత్రం, కల్లుగీత కార్మికులకు సంబంధిత నిషేధ ట ఎక్సైజ్ శాఖ ధ్రువీకరణ పత్రం, చేనేత కార్మికులకు చేనేత ట వస్త్ర పరిశ్రమ శాఖ ధ్రువీకరణ పత్రం, ఫైలేరియా బాధితులకు వైద్య ట ఆరోగ్య శాఖ ఫైలేరియాసిస్ ధ్రువీకరణ పత్రం అవసరమని తెలిపారు.దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, బ్యాంకు ఖాతా పుస్తకం, ఖణ×ణ/సదరం ధ్రువీకరణ పత్రం తదితర అవసరమైన పత్రాలను జత చేయాలని సూచించారు.స్వయం సహాయక సంఘాల ద్వారా సహకారంచేయూత పింఛన్ కోసం దరఖాస్తు చేసుకునే అర్హులైన వితంతువులు, ఒంటరి మహిళలకు దరఖాస్తు ప్రక్రియలో, అవసరమైన ధ్రువీకరణ పత్రాలు పొందడంలో సహాయం అందించే బాధ్యతను స్వయం సహాయక బృందాల సమాఖ్యలకు అప్పగించినట్లు కలెక్టర్ తెలిపారు.

**ఆన్‌లైన్ డేటా ఎంట్రీలో జాగ్రత్తలు**

చేయూత పోర్టల్‌లో ఆన్‌లైన్ డేటా ఎంట్రీ కోసం ప్రత్యేక స్క్రీన్లను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు.



ప్రతి మండలానికి, పురపాలక సంఘాలకు అవసరమైన మేరకు డేటా ఎంట్రీ లాగిన్ ఐడీలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.డేటా ఎంట్రీ సమయంలో అధికారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, అసంపూర్ణమైన లేదా తప్పు సమాచారాన్ని నమోదు చేయకూడదని కలెక్టర్ ఆదేశించారు.

**అనర్హులు ఎవరు?**

మూడు ఎకరాలకు మించి మాగాణి భూమి లేదా 7.5 ఎకరాలకు మించి మెట్ట భూమి ఉన్నవారు, నాలుగు చక్రాల వాహనాలు కలిగినవారు, ప్రభుత్వ లేదా ప్రైవేటు ఉద్యోగులు చేయూత పింఛన్‌కు అనర్హులని కలెక్టర్ స్పష్టం చేశారు.అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆగస్టు 31, 2026లోగా దరఖాస్తులు సమర్పించాలని కలెక్టర్ ప్రతిమా సింగ్ కోరారు.

# పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహం కూల్చివేత అప్రజాస్వామికం

**తక్షణమే విగ్రహాన్ని పునరుద్ధరించాలి మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి**

**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 11** నర్సంపేట: వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గ కేంద్రంలో దివంగత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని మున్సిపల్ అధికారులు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా అకారణంగా, అక్రమంగా కూల్చివేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి అన్నారు.ప్రజల స్వచ్ఛంద భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని




ఆయన వర్ధంతి కార్యక్రమాలు ముగిసిన మరుసటి రోజే కూల్చివేయడం తీవ్రంగా బాధాకరమన్నారు. ప్రజల మనోభావాలను, స్థానికుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా అధికారులు వ్యవహరించడం పూర్తిగా అప్రజాస్వామిక చర్య అని ఆయన విమర్శించారు.దివంగత నేతకు గౌరవంగా స్థానిక ప్రజలు స్వచ్ఛందంగా ఏర్పాటు చేసిన విగ్రహాన్ని కూల్చివేయడం పట్ల ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, ప్రభుత్వ ఖర్చులతో కూల్చివేసిన విగ్రహాన్ని అదే ప్రదేశంలో లేదా ప్రజల అభీష్టం మేరకు తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.ఈ విషయంలో ప్రభుత్వం, నర్సంపేట మున్సిపల్ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని పట్లోళ్ల శశిధర్ రెడ్డి హెచ్చరించారు.

# కళావాచస్పతి బిరుదు పొందిన

# వైద్య శ్రీనివాస్ శర్మకు ఘన సన్మానం

**అభినందించిన మిత్రబృందం**





**మెదక్ జిల్లా మీడియా టుడే ప్రతినిధి ,ఆగస్టు 11:** మెదక్ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాఖ్యాత, ప్రభుత్వ ఉపాధ్యాయులు వైద్య శ్రీనివాస్ శర్మ హైదరాబాద్‌లో నిర్వహించిన ఆషాఢ మాసం సంబరాల కార్యక్రమంలో 'కళావాచస్పతి' బిరుదును అందుకున్నారు. ఈ సందర్భంగా అరుదైన గౌరవం దక్కడం పట్ల మిత్రబృందం సోమవారం ఆయన స్వగృహంలో ఘనంగా అభినందించి, సన్మానించారు.గత 20 సంవత్సరాలుగా వ్యాఖ్యాన రంగంలో కొనసాగుతున్న వైద్య శ్రీనివాస్ శర్మ ప్రభుత్వ, ప్రైవేటు కార్యక్రమాల్లో తనదైన శైలిలో వ్యాఖ్యానం చేస్తూ పలుమార్లు ఉత్తమ వ్యాఖ్యాతగా పురస్కారాలు అందుకు న్నారు. ఆయన సేవలను గుర్తించి 'కళావాచస్పతి' బిరుదుతో సత్కరించడం పట్ల మిత్రబృందం హర్షం వ్యక్తం చేసింది.ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ.. వ్యాఖ్యాన రంగంలో వైద్య శ్రీనివాస్ శర్మ మరింతగా రాణించి, భవిష్యత్తులో మరిన్ని ప్రతిష్టాత్మక అవార్డులు అందుకుని మెదక్ పట్టణానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.వైద్య శ్రీనివాస్ శర్మను అభినందించిన వారిలో ౧ా=ఖ యా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎల్. మల్లారెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షులు సుంకరి కృష్ణ, శిరేగే చంద్రశేఖర్, తాళ్ల శ్రీనివాస్, వివిధ మండల బాధ్యులు మ్యాడం వీరేందర్, పంతులు రాజు తదితరులు ఉన్నారు.

## వన మహోత్సవంలో ప్రతి మొక్కను సంరక్షించాలి

**భావితరాలకు ఆహ్లాదకరమైన, పరిశుభ్రమైన వాతావరణాన్ని అందిద్దాం:**

**ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్**



**మెదక్ జిల్లా మీడియా టుడే, ప్రతినిధి ఆగస్టు 11:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్, జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణంలో పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పరిశుభ్రత, పచ్చదనం, సమతుల్యమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కాపాడటంలో మొక్కలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. భావితరాలను దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని సూచించారు."నేటి మొక్కలే రేపటి మహావృక్షాలు" అని పేర్కొన్న ఎస్పీ, వన మహోత్సవంలో భాగంగా నాటిన ప్రతి మొక్కను బాధ్యతగా సంరక్షించాలని పోలీస్ అధికారులు, సిబ్బందికి సూచించారు. మొక్కలకు క్రమం తప్పకుండా నీరు అందిస్తూ, అవి ఆరోగ్యంగా ఎదిగేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు.జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో వన మహోత్సవ కార్యక్రమాలను నిర్వహించి పెద్ద సంఖ్యలో మొక్కలు నాటాలని, నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యతను అధికారులు తీసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ల పరిసరాలను పరిశుభ్రంగా, పచ్చదనంతో, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని తెలిపారు.పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు కూడా అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్పీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, సీఐలు మహేష్, జర్జ్, రాజశేఖర్ రెడ్డి, సందీప్ రెడ్డి, కృష్ణమూర్తి, ఆర్ఐలు శైలేందర్, రామకృష్ణ, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆగస్టు 15న మెదక్‌లో భారీ భజన కార్యక్రమం

**భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి**

**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్ట్ 11**




మెదక్: రామభక్త భజన పరివార్ ఆధ్వర్యంలో మెదక్ పట్టణంలోని చామన్ వద్ద గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ఆగస్టు 15వ తేదీన సాయంత్రం 5:30 గంటలకు భారీ భజన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.రామభక్త భజన పరివార్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న భజన కార్యక్రమాల్లో భాగంగా శనివారం ప్రత్యేక భజన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని రామనామ సంకీర్తనలో భాగస్వాములు కావాలని కోరారు.భక్తులు, ఆధ్యాత్మిక అభిమానులు, హిందూ బంధువులు కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. రామనామ స్మరణతో భక్తి భావాన్ని పెంపొందించడంతో పాటు ధార్మిక చైతన్యాన్ని, సమాజ ఐక్యతను చాటేలా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.

## మెదక్‌లో ఘనంగా శ్రీ గట్టమ్మ తల్లి మహోత్సవం

**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 11**



మెదక్‌లో వెలసిన శ్రీ శ్రీ గట్టమ్మ తల్లి మహోత్సవాన్ని మెదక్ పట్టణ రంగరాజు కులస్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. భక్తుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు.పూర్వకాలంలో కొన్నివందల సంవత్సరాల క్రితం వెలసిన గట్టమ్మ తల్లికి రంగరాజు కులస్తులు దూపదీప నైవేద్యాలు సమర్పిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలుస్తూ మెదక్ పట్టణ ప్రజలందరినీ చల్లని చూపులతో కాపాడాలని, సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు కళకళలాడాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు సుఖసంతోషాలు ప్రసాదించాలని అమ్మవారిని వేడుకున్నారు.ఈ మహోత్సవంలో సంఘ పెద్దలు, మహిళలు, పురుషులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తుల సమక్షంలో మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించి విజయవంతం చేశారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

## ఆయిల్‌పామ్ తోటల్లో వీవిల్ విడుదల



**మెదక్ జిల్లా మీడియా టుడే ప్రతినిధి ఆగస్టు 11**

మెదక్,హవేలీఘనపూర్ మండలంలోని ప్రభు వరగౌడ్‌కు చెందిన ఆయిల్‌పామ్ తోటల్లో పరాగ సంపర్కం కోసం ఉద్యాన శాఖ అధికారుల ఆధ్వర్యంలో "ఎలిడోబియస్ కెమెరోనికస్" వీవిల్‌ను విడుదల చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన శాఖ అధికారి జె. ప్రతాప్ సింగ్ మాట్లాడుతూ.. ఆయిల్‌పామ్‌లో వీవిల్ ద్వారా పరాగ సంపర్కం మెరుగుపడి, ఫలదీకరణ సక్రమంగా జరిగి గెలల ఏర్పాటు పెరుగుతుందని తెలిపారు. తద్వారా ఆయిల్‌పామ్ దిగుబడులు పెరిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ఆయిల్‌పామ్ రైతులు ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ, సరైన సమయంలో వీవిల్‌ను తోటల్లో విడుదల చేసుకోవాలని సూచించారు. సాగులో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఎప్పటికప్పుడు ఉద్యాన శాఖ అధికారులను సంప్రదించాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి జె. ప్రతాప్ సింగ్, హవేలీఘనపూర్ వ్యవసాయ అధికారి బాల్‌రెడ్డి, ఉద్యాన అధికారి రచన, లీవ్ పామ్ కంపెనీ మేనేజర్ కృష్ణ, కంపెనీ ప్రతినిధులు, వ్యవసాయ విస్తరణ అధికారిణి తేజస్వినితో పాటు ఆయిల్‌పామ్ రైతులు పాల్గొన్నారు.

# భైంసాలో నేడు ప్రజావాణి రద్దు

భైంసా ఆగస్టు 11 మీడియా టుడే జిల్లా ప్రతినిది



అనివార్య కారణాల వల్ల భైంసా క్యాంప్ కార్యాలయంలో బుధవారం నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు నిర్మల్ జిల్లా పోలీసు శాఖ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది.జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ ఆధ్వర్యంలో భైంసా క్యాంప్ కార్యాలయంలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించేందుకు ఈ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించాల్సి ఉంది. అయితే అనివార్య కారణాల దృష్ట్యా కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు అధికారులు తెలిపారు.ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని పోలీసు శాఖ సూచించింది.

## నాచారం విలేజ్‌లో వైభవంగా ఆషాఢ బోనాలు

**తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాలు ప్రతీక: మింద్రాల నర్సింగ్‌రావు**

**అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి**



**ఉప్పల్ ఆగస్టు 11 (మీడియా టుడే ప్రతినిధి)**

:నాచారం విలేజ్‌లో ఆషాఢ బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బహుజన్ సమాజ్ పార్టీ ఉప్పల్ అసెంబ్లీ అధ్యక్షుడు మింద్రాల నర్సింగ్‌రావు ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నర్సింగ్‌రావు మాట్లాడుతూ.. బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. తరతరాలుగా వస్తున్న ఈ ఆధ్యాత్మిక సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అమ్మవారి కృపతో తెలంగాణ ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. నాచారం విలేజ్‌లో భక్తిశ్రద్ధలతో బోనాల వేడుకలను నిర్వహించిన నిర్వాహకులు, స్థానిక ప్రజలను ఆయన అభినందించారు.

## చిన్నంబావి మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో సమస్యలపై బీజేపీ రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య ఆగ్రహం



**చిన్నంబావి: మీడియా టుడే న్యూస్ ఆగస్టు 11**

చిన్నంబావి:మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని రాష్ట్ర బీజేపీ నాయకులు ఈరోజు సందర్శించి, పాఠశాలలో నెలకొన్న పలు సమస్యలను పరిశీలించారు.గత మూడు రోజులుగా స్టార్టర్, బోరు మోటార్లు కాలిపోవడంతో నీటి సరఫరానిలిచిపోయి, విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నాయకులు తెలిపారు. పాఠశాల పరిసరాల్లో పారిశుద్ధ్య సమస్యలు కూడా తీవ్రంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థినులు చదువుకునే క్లాస్‌రూమ్‌ల పక్కనే డ్రైనేజీ మురుగునీరు నిలిచి దుర్వాసన వస్తుండటంతో, విద్యార్థినుల ఆరోగ్యంపై ప్రభావం పడే ప్రమాదం ఉందని బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రైనేజీ పైపు లీకేజీ కావడంతో మరుగుదొడ్డి నీళ్లు. 8 మరుగుదొడ్డు బ్లాక్ కావడంతో తరగతి గదుల పక్కనే పారుతున్న మురికి నీరు.మంత్రి జూపల్లి ప్రాతినిధ్యం వహిస్తున్న మండలంలో కస్తూర్బా పాఠశాలలో ఇలాంటి సమస్యలు ఉండటం బాధాకరమని బీజేపీ నాయకులు అన్నారు. ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి నీటి సమస్య, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించి విద్యార్థినులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య. బిఆర్ఎస్ పార్టీ నాయకులు సింగరాజు బీసన్న,బీజేపీ నాయకులు పల్లె మద్దిలేటి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి

**శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్**

**శేర్లింగంపల్లి మీడియా టుడే న్యూస్ ఆగస్టు 11**



హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని పిలుపునిస్తూ మసీద్ బండ కార్యాలయం వద్ద జాతీయ జెండా ను ఎగురవేసిన...బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్, సందర్భంగా మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య స్ఫూర్తిని ప్రతి ఇంటికి తీసుకెళ్లే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులను, స్మరించుకుంటూ, జాతీయ జెండాపై గౌరవాన్ని చాటే విధంగా ప్రతి కుటుంబం తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని కోరారు, త్రివర్ణ పతాకం మన దేశ స్వాతంత్ర్యానికి, ఐక్యతకు, సార్వభౌమత్వానికి ప్రతీక అని, యువత, మహిళలు, విద్యార్థులు, వ్యాపారులు, ఉద్యోగులు, వివిధ సంఘాల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులందరూ ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసే విధంగా కృషి చేయాలని అలాగే జాతీయ జెండా గౌరవానికి ఎటువంటి భంగం కలగకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాలలో డిజిటల్ ప్రింటింగ్ ప్రారంభం




**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 11 :** క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులు, అధ్యాపకులు మరియు సిబ్బంది. అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆధునిక డిజిటల్ ప్రింటింగ్ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సదుపాయాన్ని క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాలలో డిప్లొమా పూర్తి చేసిన పూర్వ విద్యార్థి పవన్, అభివృద్ధి చేశారు. విద్యార్థులు తమ మొబైల్ ఫోన్ ద్వారా క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి పిడిఎఫ్ వరల్డ్ పవర్ పాయింట్ లేదా ఇమేజ్ ఫైళ్లను అప్‌లోడ్ చేసి, అవసరమైన ప్రింట్ సెట్టింగులను ఎంపిక చేసుకుని యూపీఐ ద్వారా చెల్లింపు చేసి సులభంగా ప్రింట్ పొందే విధంగా ఈ వ్యవస్థను రూపొం దించారు. కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ అల్జాపూర్ దేవేందర్ మాట్లాడుతూ క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థి పవన్ తన ప్రతిభ, సాంకేతిక ఆలోచనతో స్కాన్ టు ప్రింట్ వంటి వినూత్న సాంకేతిక పరిష్కారాన్ని అభివృద్ధి చేయడం ఎంతో సంతోషంగా ఉందని మన కళాశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి, సమాజానికి ఉపయోగపడే సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడం కళాశాలకు గర్వకారణం విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను ప్రోత్సహిం చేందుకు కళాశాల ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. కట్కం శ్రీనివాస్ మాట్లాడుతూ స్కాన్ టు ప్రింట్ ద్వారా విద్యార్థులకు ప్రింటింగ్ మరింత సులభంగా, వేగంగా మరియు ఆధునిక పద్ధతిలో అందుబాటులోకి వస్తుంది. క్యూఆర్ స్కానింగ్, ఆన్‌లైన్ డాక్యుమెంట్ అప్‌లోడ్, యూపీఐ చెల్లింపు, ఓటిపి వెరిఫికేషన్ వంటి సాంకేతిక సదుపాయాలతో ఈ వ్యవస్థను రూపొందించడం అభినందనీయం. ముఖ్యంగా మన కళాశాల పూర్వ విద్యార్థి పవన్ ఈ ఆవిష్కరణను రూపొందించడం విద్యార్థులకు ఎంతో స్ఫూర్తినిస్తుంది. భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు స్టార్టప్‌లు, నూతన ఆవిష్కరణల వైపు అడుగులు వేయాలని కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాలలో డిజిటల్ టెక్నాలజీ, స్టార్టప్‌లు మరియు విద్యార్థుల నూతన ఆలోచనలను ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని కళాశాల యాజమాన్యం తెలిపింది. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ, కరెస్పాండంట్ అల్జాపూర్ దేవేందర్, కళాశాల ప్రిన్సిపాల్ డా. కట్కం శ్రీనివాస్, కళాశాల ఏఓ బి. నరేందర్, కళాశాల పాలిటెక్నిక్ కోఆర్డినేటర్ సుజీత్, మెకానికల్ అండ్ ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ వేద ప్రకాష్, టిపిఓ సునీల్, సోషల్ మీడియా ఇంచార్జ్ శృతిన్, అధ్యాపకులు పాల్గొన్నారు

# "నకిలీ విత్తనాలు, ఫర్టిలైజర్, క్రిమి సంహారక మందులు అమ్మితే కఠిన చర్యలు"

**మండల వ్యవసాయ అధికారి, డాకేశ్వర్ గౌడ్**

**చిన్నంబావి మీడియా టుడే న్యూస్ ఆగస్టు 11**

చిన్నంబావి మండల కేంద్రంలోని సీడు, ఫర్టిలైజర్ పెస్టిసైడ్ దుకాణాదారులకి అవగాహన కార్యక్రమం కల్పించడం జరిగింది. అందులో భాగంగా ప్రతి డీలర్ కి , సీడ్ యాక్ట్ 1966, ఫర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్, ఇన్సెక్టిసైడ్ యాక్ట్ 1968 ప్రకారంగా సూచనలు చేయడం జరిగింది .దుకాణంలోని స్టాక్ రిజిస్టర్లు, బిల్ పుస్తకాలు, ఇన్వాయిసులు సరిగాచూసుకోవాలని చెప్పడం జరిగింది. ఎమ్మార్పీ ధరల కన్నా ఎక్కువ ధరకు విత్తనాలు, ఎరువులు మరియు పురుగు మందులు రైతులకు విక్రయించరాదు. కాలం చెల్లిన పురుగు మందులు, నిషేధించిన పురుగుమందులు ఎట్టి పరిస్థితుల్లో అమ్మ రాదు. స్టాక్ బోర్డ్ మరియు ధరల పట్టిక తప్పనిసరిగా కొనుగోలుదారులకు కనబడే విధంగా ఉంచవలెను. రైతులకు వారికి అమ్మిన విత్తనాలు, ఎరువులు మరియు పురుగుమందులకు సంబంధించిన బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలి. యూరియా మరియు డిఏపి మరియు ఇతర ఫెర్టిలైజర్లకు సంబంధించి ఎలాంటి లింక్ ప్రొడక్ట్స్ ఇవ్వకూడదు అని చెప్పడం జరిగింది. పై విధంగా పెస్టిసైడ్ డీలర్లకు సూచనలు చేయడం జరిగింది. పై సూచనలు పాటించకపోతే సీడ్ యాక్ట్ 1966, ఫర్టిలైజర్ ఆర్డర్, ఇన్సక్టిసైడ్ యాక్ట్ 1968 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోబడును. ఈ కార్యక్రమంలో ఏ ఓ డాకేశ్వర్ గౌడ్ మండలంసం బంధించిన ఏ ఈ ఓ లు పాల్గొనడం పాల్గొన్నారు.




# తానూర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా సాయినాథ్ పవార్

**- నూతన అధ్యక్షుడికి ఘన సన్మానం**

**- కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నాయకుల ఆకాంక్ష.**




**తానూర్ ఆగస్టు 11 మీడియా టుడే ప్రతినిధి:**

తానూర్ కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా సాహెబ్రావు సాయినాథ్ పవార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సాయినాథ్ పవార్‌ను కాంగ్రెస్ పార్టీ , రాష్ట్ర ఎస్సీ శాఖ అధ్యక్షుడు సమతా సుదర్శన్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కట్టా శ్యామ్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ పటేల్, ముధోల్ అసెంబ్లీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సాయినాథ్ పవార్ నాయకత్వంలో తానూర్ మండలంలో ఎస్సీ సెల్ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయిలో విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ఎస్సీ వర్గాల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు.నూతన అధ్యక్షుడు సాయినాథ్ పవార్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి కీలకమైన బాధ్యతను అప్పగించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, తానూర్ మండలంలోని ఎస్సీ వర్గాల సమస్యలను నాయకుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. నాయకులు, కార్యకర్తల సహకారంతో ఎస్సీ సెల్‌ను మరింత బలోపేతం చేస్తానని తెలిపారు.

# కార్మికుడి అనుమానాస్పద మృతిపై సమగ్ర విచారణ జరపాలి

**- దుర్గా కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి: ఏఐటీయూసీ**

**- ఎస్‌ఓటు జీఎంకు వినతిపత్రం.**

**మణుగూరు,ఆగస్టు 11 (మీడియా టుడే):** మణుగూరు ఏరియా, ఓసీ-4 దుర్గా కంపెనీలో లోడర్ ఆపరేటర్‌గా పనిచేసిన రంగ్ బహదూర్ పటేల్ మృతిపై సమగ్ర విచారణ జరిపి కుటుంబానికి న్యాయం చేయాలని ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి వై. రాంగోపాల్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మణుగూరు ఏరియా ఎస్ఓటు జీఎం కు వినతిపత్రం అందజేశారు. కార్మికులు నివసించే దుర్గా కంపెనీ క్యాంప్ ప్రాంతాన్ని ఏఐటీయూసీ నాయకులు పరిశీలించగా, అపరిశుభ్ర వాతావరణం, చెత్తాచెదారం, పొదల మధ్య కార్మికులు నివసిస్తున్నారని తెలిపారు.రంగ్ బహదూర్ పటేల్ మృతి అనుమానాస్పదంగా ఉందని, ప్రమాదం జరిగిన తర్వాత మణుగూరు ఏరియా సింగరేణి ఆసుపత్రికి తీసుకురాకుండా భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడంపై అనుమానాలు ఉన్నాయని రాంగోపాల్ అన్నారు. మృతుడి బంధువుల సెల్‌ఫోన్లు తీసుకుని కంపెనీ యాజమాన్యం బెదిరింపులకు పాల్పడిందని, బలవంతంగా సంతకాలు చేయించిందని ఆరోపించారు. కార్మికుడు మృతి చెందిన సమయంలో కుటుం బానికి అండగా నిలిచి న్యాయం చేయాల్సిన యాజమాన్యం ఒత్తిడికి గురిచేయడం సరికాదన్నారు.మృతుడి కుటుంబానికి న్యాయం జరిగేలా సమగ్ర విచారణ చేపట్టి, ప్రిన్సిపల్ ఎంప్లాయర్‌గా సింగరేణి యాజమాన్యం బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు.సమస్యను పరిష్కరించకపోతే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో వైస్



ప్రెసిడెంట్ ఎం.వి. రామనరసయ్య, జాయింట్ సెక్రటరీ జి. పుల్లారావు, ఆఫీస్ బేరర్ ఆవుల నాగరాజు పాల్గొన్నారు.

# మహారాష్ట్ర ప్రభుత్వ పాఠ్యపుస్తకం లో వడ్డేపల్లి కథకు చోటు



**మిర్యాలగూడ, ఆగస్టు 11 (మీడియా టుడే):**

ప్రముఖ కార్టూనిస్ట్, బాల సాహితీవేత్త




వడ్డేపల్లి వెంకటేశ్ రచించిన పిల్లల జాబిల్లి కథా సంకలనం నుండి "తిమ్మప్ప - మామిడిటెంక" అనే కథకు మహారాష్ట్ర ప్రభుత్వ 3వ తరగతి తెలుగు వాచకం "బాలభారతి" లో స్థానం దక్కింది. పర్యావరణ పరిరక్షణ యొక్క ప్రాధాన్యతను తెలియజేసే ఈ కథ బాగా ప్రాచుర్యం పొందింది. తన కథను మహారాష్ట్ర ప్రభుత్వం వారు తీసుకోవడం చాలా ఆనందాన్ని కలిగించిందని వడ్డేపల్లి అన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వ పాఠ్య పుస్తక స్టేట్ బ్యూరో వారు మెయిల్ ద్వారా ఈ విషయాన్ని తెలియజేసారని, కథకు నగదు తో పాటు రాయల్టీ కూడా ఇచ్చారని అన్నారు. ప్రస్తుతం గుండ్లపల్లి మండలం కామేపల్లి ఉన్నత పాఠశాల లో స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్ గా పనిచేస్తున్నాను. మరిన్ని అర్థవంతమైన, పిల్లలకు ఆసక్తికరమైన, నైతిక విలువలు నేర్పే బాలల కథలను మరిన్ని రాస్తానని అన్నారు. వడ్డేపల్లి కథ మహారాష్ట్ర ప్రభుత్వ తెలుగు పాఠ్యపుస్తకం లో చోటు దక్కడం పట్ల గుండ్లపల్లి మండల ప్రధానోపాధ్యాయులు పగిడిపాటి నర్సింహ, కామేపల్లి ఉన్నత పాఠశాల సహోద్యోగులు, ఉపాధ్యాయ మిత్రులు అభినందించారు. తెలుగు కథకు పరాయి రాష్ట్రంలో దక్కిన గౌరవమని పలువురు అభినందించారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**యాచారం, ఆగస్టు11(మీడియా టుడే):**

33 కేవీ చింతుల్ల సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ కోల్డ్ స్టోరేజ్ ఫీడర్‌పై విద్యుత్ మరమ్మతులు, నిర్వహణ పనులతో పాటు చెట్ల కొమ్మల తొలగింపు కార్యక్రమం చేపట్టనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ సుధీర్ తెలిపారు.ఈ నేపథ్యంలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కోల్డ్ స్టోరేజ్ ఫీడర్ పరిధిలోని రైతులు, వ్యవసాయ పొలాలు, పౌల్ట్రీ ఫారాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు, రైతులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని ఏఈ సుధీర్ విజ్ఞప్తి చేశారు.

# యల్లాపురం పాఠశాలలో విద్యార్థులకు నోట్స్ పంపిణీ




**సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం మీడియాటుడే, స్టాఫ్ రోపోర్టర్: ఆగస్టు 11.**

లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో యల్లాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్స్, చూచిరాత నోట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు షేక్ అబూబకర్ సిద్ధిక్ ఆర్థిక సౌజన్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ యూసుఫ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి ఇంజమూరి కాటయ్య, గ్రామ సర్పంచ్ పెరుమాళ్ల సురేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విద్యార్థుల్లో చక్కని చేతిరాతను పెంపొందించేందుకు హ్యాండ్ రైటింగ్ శిక్షకులు నలబోలు జగదీశ్ రెడ్డి ప్రత్యేక సూచనలు అందించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు అవసరమైన నోట్స్, చూచిరాత నోట్స్ అందజేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపకరించే విధంగా ఇలాంటి సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని అతిథులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు, సహ ఉపాధ్యాయులు గంధం ధర్మరాజు, వాలంటీర్లు సమీనా, శ్రావణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డప్పుల మోత.. పోతురాజుల విన్యాసాలు పటాన్‌చెరులో

## పండుగ వాతావరణం భక్తులతో కిక్కిరిసిన వీధులు

## సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాలి

### యూత్ ప్రోటోకాల్ చైర్మన్ ఆదిత్యరెడ్డి



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 11 :**

పటాన్‌చెరు పట్టణంలోని పలు ప్రాంతాల్లో తోట్టేల ఊరేగింపు వేడుకలు జరిగాయి. చైతన్య నగర్‌లోని ఏడు పోచమ్మ గుడి వద్ద హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన తోట్టేల ఊరేగింపుతో పాటు నర్రా బస్తీ, కింది బస్తీ కాలనీలలో నిర్వహించిన కార్యక్రమాల్లో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో తెలంగాణ యూత్ ప్రోటోకాల్ చైర్మన్ ఆదిత్యరెడ్డి అతిథిగా హాజరై అమ్మవార్లకు పూజలు నిర్వహించారు. మన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవడంలో యువత ముందుకు రావడం అభినందనీయమని ఆదిత్యరెడ్డి అన్నారు. అమ్మవారి దివ్య ఆశీస్సులతో పట్టణ ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఉత్సవాల్లో హనుమాన్ యూత్ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో కారోబార్ కృష్ణ మృతి బాధాకరం

## చిన్నారిని ఎత్తుకుని కంటతడి పెట్టిన పద్మాదేవేందర్‌రెడ్డి

## అంత్యక్రియలకు హాజరై నివాళులర్పించిన మాజీ డిప్యూటీ స్పీకర్



**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 11**

పాపన్నపేట: పాపన్నపేట గ్రామపంచాయతీ కారోబారుగా విధులు నిర్వహిస్తున్న ఆకుల కృష్ణ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తీవ్రంగా బాధాకరమని మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు.సోమవారం రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో కృష్ణ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న పద్మాదేవేందర్‌రెడ్డి మంగళవారం పాపన్నపేటకు చేరుకుని కృష్ణ అంత్యక్రియల్లో పాల్గొని నివాళులర్పించారు.అనంతరం కృష్ణ భార్య, కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కృష్ణకు తొమ్మిది నెలల చిన్నారి ఉన్న విషయం తెలుసుకుని ఆమె తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. చిన్నారిని ఎత్తుకుని కంటతడి పెట్టారు. కృష్ణ సోదరులు ఆకుల శ్రీనివాస్, ఆకుల భాస్కర్లను ఓదార్చి ధైర్యం చెప్పారు. అంత్యక్రియలు పూర్తయ్యే వరకు అక్కడే ఉండి కుటుంబ సభ్యులకు అండగా నిలిచారు.ఈ సందర్భంగా పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. తొమ్మిది నెలల చిన్నారిని చూసి తన మనసు కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణ కుటుంబానికి ఈ విషాదాన్ని తట్టుకునే శక్తి, మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు.ఆమె వెంట పార్టీ మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు గురుమూర్తి గౌడ్, లింగారెడ్డి, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు తాడేపు సోములు, నాయకులు కాశీనాథ్‌రావు, ఉప్పరి వెంకటేశం, రంగంపేట శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# డ్రగ్స్‌కు దూరంగా.. భవిష్యత్తుకు బాటగా

## యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి: ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు




**మెదక్ జిల్లా మీడియా టుడే ప్రతినిధిఆగస్టు 11**

మెదక్ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణతో పాటు మహిళలు, బాలికల భద్రతకు పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ తెలిపారు.నూతనంగా ఎన్నికైన మెదక్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు నర్సింహాచారి, ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్ పాటు పట్టణానికి చెందిన మీడియా ప్రతినిధులు మంగళవారం ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన ప్రెస్‌క్లబ్ కమిటీ సభ్యులను ఎస్పీ అభినందించారు.సైబర్ మోసాలపై అప్రమత్తత అవసరంసైబర్ నేరగాళ్లు రోజు రోజుకూ కొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతున్నారని ఎస్పీ తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండటమే సైబర్ నేరాలను అడ్డుకునే ప్రధాన ఆయుధమన్నారు. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్‌కాల్స్, సందేశాలు, అనుమానాస్పద లింకుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఓటీపీ, పిన్, సీవీవీ, బ్యాంకు ఖాతా వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూఇతరులతో పంచుకోవద్దని హెచ్చరించారు. డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలి మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఎస్పీ పేర్కొన్నారు. డ్రగ్స్ అక్రమ రవాణా, విక్రయం, వినియోగంపై జిల్లాలో నిరంతర నిఘా కొనసాగుతోందని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ తమ భవిష్యత్తును సురక్షితంగా నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు.మహిళలు, బాలికల రక్షణకు ప్రత్యేక చర్యలుమహిళలు, బాలికల భద్రతకు పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని ఎస్పీ తెలిపారు. వివిధ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ మహిళలు, విద్యార్థినుల్లో చైతన్యం కల్పిస్తున్నామని చెప్పారు. మహిళలు, బాలికలు ఎలాంటి సమస్య ఎదురైనా భయపడకుండా పోలీసులను సంప్రదించాలని సూచించారు.ప్రజలకు మరింత చేరువగా పోలీసింగ్ అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎస్పీ తెలిపారు. శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ, నేరాల నివారణలో ప్రజలతో పాటు మీడియా సహకారం ఎంతో కీలకమన్నారు.

**పోలీసులకు మీడియా సహకారం**

**ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు**

ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు నర్సింహాచారి మాట్లాడుతూ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులు తీసుకుంటున్న చర్యలను ప్రశంసించారు. మహిళలు, బాలికల భద్రత, సైబర్ నేరాల నియంత్రణ, డ్రగ్స్ నిర్మూలనకు పోలీసు శాఖ చేపడుతున్న చర్యలు అభినందనీయమన్నారు. ప్రజల్లో అవగాహన కల్పించడంలో మీడియా తరఫున పోలీసు శాఖకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు నర్సింహాచారి, ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్, కోశాధికారి చెవిటి అశోక్, పాటు పలువురు సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# చెన్నూరు,పాలకుర్తి రిజర్వాయర్ పనులు త్వరగా పూర్తి చేయాలి

## -ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

**జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం మీడియాటుడే ఆగష్టు 11:**

చింతగట్టులోని సిఈ వరంగల్ ఇరిగేషన్ కార్యాలయంలో జే. చొక్కారావు దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ జెసి ఆర్-డి ఎల్ ఐఎస్ పై ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన శాసనసభ్యులతో ఈఎన్ సి ఓ.వి. రమేష్ బాబు ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో సహచర ఎమ్మెల్యేలతో పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి పాల్గొని పాలకుర్తి నియోజకవర్గానికి సంబంధించిన సాగునీటి సమస్యలు, దేవాదుల ప్రాజెక్టు పనుల పురోగతి, పెండింగ్‌లో ఉన్న పనులపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గానికి ఎంతో కీలకమైన పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని,రిజర్వాయర్ పనులు పూర్తయితే నియోజకవర్గంలోని రైతులకు సాగునీటి వసతి మరింత మెరుగుపడి, వ్యవసాయ రంగానికి ఎంతో మేలు జరుగుతుందని దేవరుప్పుల మండలం, ధర్మగడ్డ తండా సమీపంలో కాలువ క్లియరెన్స్ లేకపోవడంతో రైతులకు సాగునీరు అందడం లేదని ఎమ్మెల్యే అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే సంబంధిత ప్రాంతాన్ని పరిశీలించి కాలువలో ఉన్న అడ్డంకులను తొలగించి, రైతులకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని, పాలకుర్తి నియోజకవర్గంలోని దేవాదుల కాలువలు, డిస్ట్రిబ్యూటరీలు, ఆయకట్టు ప్రాంతాల్లో నీటి సరఫరాకు సంబంధించిన సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న పనులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయాలని,ఎమ్మెల్యే లేవనెత్తిన సమస్యలపై స్పందించిన ఈ ఎన్ సి ఓ.వి. రమేష్ బాబు, సంబంధిత ఇరిగేషన్ అధికారులకు తక్షణమే క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ధర్మగడ్డ తండా సమీపంలోని కాలువ సమస్యను పరిశీలించి క్లియరెన్స్ పనులను త్వరగా పూర్తి చేసి రైతులకు సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్ పనుల పురోగతిని వేగవంతం చేసి, పెండింగ్‌లో ఉన్న అంశాలను పరిష్కరించేందుకు చర్యలు



తీసుకుంటామని అధికారులు ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత పనులను సమన్వయంతో ముందుకు తీసుకెళ్తామని వెల్లడించారు.రైతులకు సాగునీరు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గంలో సాగునీటి వనరుల అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు.

# పరిశోధన ప్రచురణ నైతికతపై గీతం ప్రొఫెసర్ మార్గదర్శనం




**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 11 :**

హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ సీఎస్ఈ, కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ ప్రీతి అంబరీష్ పర్వేకర్ కొల్హాపూర్ (మహారాష్ట్ర)లోని డి వై పాటిల్ వ్యవసాయ, సాంకేతిక విశ్వవిద్యాలయం పరిశోధన ప్రచురణ నైతికత అనే అంశం నిర్వహించిన ఒకరోజు అధ్యాపక వికాస కార్యక్రమం (ఎఫ్.డీ.పీ)లో ముఖ్య వక్తగా పాల్గొని, ఉపన్యసించారు. న్యూఢిల్లీకి చెందిన ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐఎస్టీఈ) సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆమె సదస్యులకు మార్గదర్శనం చేసినట్టు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. నైతిక పరిశోధన, విద్వత్ ప్రచురణల ప్రాముఖ్యతపై డాక్టర్ పర్వేకర్ దృష్టి సారించినట్టు తెలిపారు. పరిశోధన సమగ్రత, ప్రచురణ నైతికత, సాహిత్య చోరీ నివారణ, పీర్ రివ్యూ, బాధ్యతాయుతమైన పరిశోధన ప్రవర్తన, నాణ్యమైన పరిశోధనను ప్రచురించడానికి ఉత్తమ పద్ధతులు వంటి కీలక అంశాలను ఆమె ప్రముఖంగా ప్రస్తావించినట్టు పేర్కొన్నారు. అధ్యాపక సభ్యులు, పరిశోధనా పండితులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని, విద్యా పరిశోధనలో ఉన్నత నైతిక ప్రమాణాలను పాటించడంపై వారు వక్తతో చురుకుగా సంభాషించినట్టు తెలిపారు. ఈ ముఖాముఖి కార్యక్రమం, శాస్త్రీయ ప్రచురణలలో సమగ్రత, పారదర్శకత, జవాబుదారీతనం ప్రాముఖ్యతను నొక్కి చెప్పిందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు సంగ్రామ్ పాటిల్, నిర్వాహక కమిటీతో పాటు అందులో పాల్గొన్న వారందరికీ డాక్టర్ పర్వేకర్ ధన్యవాదాలు తెలియజేసిందన్నారు. ఇటువంటి ఎఫ్.డీ.పీ.లు నైతిక పరిశోధన పద్ధతులను బలోపేతం చేస్తాయని, జ్ఞాన వినిమయాన్ని ప్రోత్సహిస్తాయని, సహకార అభ్యాసం ద్వారా విద్యా నైపుణ్యాన్ని పెంపొందిస్తాయని ఆమె అభిప్రాయపడినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# లింగాల మండల బీజేపీ సమావేశం

## - పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై చర్చ



**లింగాల ఆగస్టు 11( మీడియా టుడే)**

లింగాల: లింగాల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గువ్వని నవీన్ గారి అధ్యక్షతన నేడు మండల స్థాయి బీజేపీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల ఇన్‌చార్జ్ రమేష్ రావు గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మండలంలో పార్టీని మరింత బలోపేతం చేయడం, రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తల భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు.తెలంగాణలో తదుపరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర పార్టీతో పాటు కేంద్ర పార్టీ కూడా పార్టీ శ్రేణులకు స్పష్టమైన దిశానిర్దేశం చేస్తోందని, ప్రతి బీజేపీ కార్యకర్త మరింత చురుకుగా ప్రజల్లోకి వెళ్లి పార్టీ సిద్ధాంతాలను, కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని రమేష్ రావు గారు పిలుపునిచ్చారు.ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేస్తూ, గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేయాలని నాయకులు సూచించారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షులు అతినారపు సాయి సాగర్, పీట్ల హేమంత్, సంతోష్, రవి, యాదవ్ రెడ్డి, రవీందర్, మహేష్, ప్రసాద్, అంజి, సురేష్, వెంకటేష్, శ్రీకాంత్, లింగం, సంజీవ్, సురేందర్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బిజెపి కార్యాలయం పై జెండా ఎగరవేసిన బిజెపి నాయకులు.



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 11):**
ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు, దేశ స్వాతంత్ర్య స్ఫూర్తిని చాటుతూ 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా బీజేపీ కార్యాలయంపై బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పంజుగుల నాగేందర్ గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.ప్రతి ఒక్కరూ ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరుకుంటూ పిలుపునిచ్చారు.

## విజ్ఞాన్ హైస్కూల్లో ఘనంగా బోనాల వేడుకలు




**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఆగస్టు 11:**
నారాయణఖేడ్ పట్టణంలోని విజ్ఞాన్ హైస్కూల్లో ఆషాఢమాస బోనాల ఉత్సవాలను పాఠశాల కరస్పాండెంట్ జి. సురేష్ గౌడ్, డైరెక్టర్ డాక్టర్ దిగ్గే బాబు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం విద్యార్థులు సంప్రదాయ వేషధారణలో పాల్గొని, వివిధ కళా ప్రదర్శనలు, నృత్యాలతో అలరించారు. విద్యార్థుల సంప్రదాయ వేషభూషణాలు, నృత్య ప్రదర్శనలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల విశిష్టతను విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. బోనాల పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, విద్యార్థులు మన సంస్కృతిని గౌరవిస్తూ భావితరాలకు అందించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి, సంప్రదాయాల మధ్య ఘనంగా బోనాలు--తొట్టెల ఊరేగింపులు



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 11 :**
పటాన్‌చెరు పట్టణ పరిధిలోని నర్రబస్తీ, ముదిరాజ్ బస్తీ, ఎంజీ రోడ్, బండ్లగూడ, చైతన్య స్కూల్ తదితర ప్రాంతాల్లో నిర్వహించిన బోనాలు, తొట్టెల ఊరేగింపు కార్యక్రమాల్లో మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవార్లను దర్శించుకుని, పటాన్‌చెరు పట్టణ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేకంగా ప్రార్థించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలిపారు. అదే సమయంలో వ్యక్తిగత జీవితంతో పాటు సమాజం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, సమాజంలో చోటుచేసుకునే చెడు కార్యక్రమాలపై అవగాహన పెంచుకుని, యువతను మంచి మార్గంలో నడిపిస్తూ సమసమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత తీసుకోవాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులతో పటాన్‌చెరు మరింత అభివృద్ధి చెందాలి, ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# రైతులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన

### వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించిన ఎస్‌ఎం సెహగల్ ఫౌండేషన్




**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 11):**
నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలంలోని రైతులకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ సంక్షేమ, వ్యవసాయ పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు ఆధునిక, వాతావరణ అనుకూల వ్యవసాయ పద్ధతులపై చైతన్యం కల్పించేందుకు ఎస్‌ఎం సెహగల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమ్రాబాద్ మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్‌లోకమ్యూనిటీ--ప్రభుత్వ శాఖల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అమ్రాబాద్ మండలంలోని జంగంరెడ్డిపల్లి, వంగురోనిపల్లి, అమ్రాబాద్, బీకే తిరుమలాపూర్, బీకే ఉప్పునూతల గ్రామాలకు చెందిన సుమారు 120 మంది రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వంశీ మహేష్ మాట్లాడుతూ ఎస్‌ఎం సెహగల్ ఫౌండేషన్ నుండి రైతుల జీవనోపాధుల అభివృద్ధి, వ్యవసాయంలో స్థిరమైన పద్ధతుల ప్రోత్సాహం, వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల సాగు, రైతులకు సాంకేతిక పరిజ్ఞానం అందించడం వంటి అంశాలపై చేపడుతున్న ప్రాజెక్టు కార్యకలాపాలను వివరించారు. రైతులు తక్కువ పెట్టుబడితో మెరుగైన దిగుబడులు సాధించేలా శాస్త్రీయ పద్ధతులను అవలంబించాలని సూచించారు.మండల వ్యవసాయ అధికారి మహేష్ రెడ్డి రైతులకు అందుబాటులో ఉన్న వివిధ ప్రభుత్వ పథకాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. ముఖ్యంగా పీఎం- కిసాన్-, రైతు భరోసా, రైతు బీమా, ఎరువుల బుకింగ్, పప్పుధాన్యాలు, చిరుధాన్యాల సాగుకు అందించే సబ్సిడీలు, ఎన్‌ఆర్‌ఈజీ ద్వారా ఫార్మ్ పాండ్ల నిర్మాణం, రైతుల రిజిస్ట్రేషన్ తదితర పథకాల వివరాలను తెలియజేశారు. రైతులు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందేందుకు అవసరమైన రిజిస్ట్రేషన్లు, దరఖాస్తు ప్రక్రియలను సక్రమంగా పూర్తి చేసుకోవాలని సూచించారు.వ్యవసాయ విస్తరణ అధికారులు వరి సాగుకు సంబంధించి ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, రైతులకు అందుబాటులో ఉన్న వ్యవసాయ సేవలు, పంటల సాగులో పాటించాల్సిన సూచనలను వివరించారు.అటవీ శాఖ అధికారి నాగేష్ మాట్లాడుతూ అటవీ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు సంబంధించిన అటవీ హక్కులు, అటవీ చట్టాలు, వన్యప్రాణుల దాడుల వల్ల పంటలు, పశువులు లేదా ఇతర ఆస్తులకు కలిగే నష్టానికి ప్రభుత్వం అందించే పరిహారం తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. వన్యప్రాణుల సంరక్షణతో పాటు ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అదేవిధంగా పశువుల పెంపకం, కోళ్ల పెంపకం ద్వారా అదనపు ఆదాయం పొందే అవకాశాలు, కోడిపిల్లల పంపిణీకి సంబంధించిన ప్రభుత్వ పథకాలు, పశువుల ఆరోగ్య సంరక్షణ తదితర అంశాలను వివరించారు. రైతులు వ్యవసాయంతో పాటు పశుపోషణ, కోళ్ల పెంపకాన్ని అనుబంధ జీవనోపాధిగా చేపట్టి ఆదాయాన్ని పెంచుకోవచ్చని తెలిపారు. పండ్లు, పూల సాగుకు ఉన్న అవకాశాలు, ఉద్యాన పంటలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీలు తదితర పథకాలపై రైతులకు వివరించారు. తక్కువ నీటితో అధిక దిగుబడులు సాధించేందుకు సూక్ష్మ నీటిపారుదల పద్ధతులను వినియోగించుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా రైతులు తమ గ్రామాల్లో ఎదుర్కొంటున్న వ్యవసాయ సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు, సబ్సిడీలు, పంటల సాగు, పశుపోషణ, అటవీ హక్కులు, వన్యప్రాణుల వల్ల కలిగే నష్టాలకు పరిహారం తదితర అంశాలపై అధికారులను ప్రశ్నించారు. రైతులు అడిగిన సందేహాలను సంబంధిత శాఖల అధికారులు సవివరంగా నివృత్తి చేశారు.రైతులకు ప్రభుత్వ శాఖల ద్వారా అందుతున్న సేవలు, పథకాలు ఒకే వేదిక ద్వారా తెలియజేయడం వల్ల రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని రైతులు రవీందర్, స్వరూప, రామాంజనేయులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా రైతుల అవసరాలకు అనుగుణంగా వివిధ శాఖల అధికారులతో సమన్వయ కార్యక్రమాలు నిర్వహిస్తామని ఎస్‌ఎం సెహగల్ ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, ఎస్‌ఎం సెహగల్ ఫౌండేషన్ ప్రతినిధులు అంతయ్య, సూర్యావతి, సరస్వతి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

### డ్రంకెన్ డ్రైవ్‌లో ఐదుగురికి రూ.50 వేల జరిమానా

**మెదక్ జిల్లా మీడియా టుడే ప్రతినిధి ఆగస్టు 11:**
మద్యం సేవించి వాహనాలు నడిపిన ఐదుగురికి కోర్టు మొత్తం రూ.50,000 జరిమానా విధించింది. మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో ఐదుగురు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు.మెదక్ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డి. మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ఐదుగురిని పోలీసులు గుర్తించి కేసులు నమోదు చేశారు.పట్టుబడిన వారిని 11-08-2026న గౌరవనీయ స్పెషల్ మొబైల్ మేజిస్ట్రేట్ యు. సాయి ప్రభాకర్ ఎదుట హాజరుపరచగా, ప్రతి ఒక్కరికి రూ.10,000 చొప్పున జరిమానా విధించారు. దీంతో ఐదుగురికి కలిపి మొత్తం రూ.50,000 జరిమానా విధించారు.డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు కొనసాగుతాయిమద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉందని మెదక్ టౌన్ పోలీసులు తెలిపారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు.రోడ్డు భద్రతను దృష్టిలో ఉంచుకుని డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు.



# పార్టీ బలోపేతం భవిష్యత్ కార్యాచరణ పై చర్చ సమావేశం



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 11):**

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లింగాల మండల బీజేపీ సమావేశం నిర్వహించారు లింగాల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గువ్వని నవీన్ అధ్యక్షతన మంగళవారం మండల స్థాయి బీజేపీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల ఇన్‌చార్జ్ రమేష్ రావు, ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మండలంలో పార్టీని మరింత బలోపేతం చేయడం, రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తల భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు.తెలంగాణలో తదుపరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర పార్టీతో పాటు కేంద్ర పార్టీ కూడా పార్టీ శ్రేణులకు స్పష్టమైన దిశానిర్దేశం చేస్తోందని, ప్రతి బీజేపీ కార్యకర్త మరింత చురుకుగా ప్రజల్లోకి వెళ్లి పార్టీ సిద్ధాంతాలను, కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని రమేష్ రావు పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేస్తూ, గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేయాలని నాయకులు సూచించారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షులు అతినారపు సాయి సాగర్, పీట్ల హేమంత్, సంతోష్, రవి, యాదవ్ రెడ్డి, రవీందర్, మహేష్, ప్రసాద్, అంజి, సురేష్, వెంకటేష్, శ్రీకాంత్, లింగం, సంజీవ్, సురేందర్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మందమర్రిలో ఘనంగా ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర

**ంందమర్రి, ఆగస్టు 11,మీడియాటుడే.**
పట్టణంలో ఉజ్జయిని మహంకాళి ఆషాఢ మాసం బోనాల జాతర మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెల దంపతులు, స్థానిక ఎస్సై నరేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.మొదట వెంకటేశ్వర ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెల జెండా ఊపి బోనాల జాతరను ప్రారంభించారు. అనంతరం భక్తులతో కలిసి నల్లాల ఓదెల దంపతులు బోనాలు ఎత్తుకొని ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ ఊరేగింపు కోల్గేట్ రోడ్డు మీదుగా కేకే వాలీ సీసీపీ దుర్గామాత ఆలయం వరకు కొనసాగింది.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు నర్సింగ్ భవాని మాట్లాడుతూ.. ప్రతి ఏడాది ఆషాఢ మాసంలో ఉజ్జయిని మహంకాళి బోనాల జాతరను నిర్వహిస్తున్నామని తెలిపారు. బోనాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు జాతరలో డప్పు కళాకారుల నృత్యాలు, పోతరాజుల విన్యాసాలు, అమ్మవారి వేషధారణలు భక్తులను ఆకట్టుకున్నాయి. పెద్ద సంఖ్యలో భక్తులు బోనాలు ఎత్తుకొని ఆలయానికి చేరుకుని అమ్మవారికి సమర్పించారు.



# చైతన్య యాత్ర ముగింపు సభను జయప్రదం చేయండి

**-నగరంలో మూడు ప్రాంతాల నుంచి ప్రదర్శనలు**

**-భక్తరామదాసు కళాక్షేత్రంలో సభ - హాజరుకానున్న కూనంనేని, బాగం**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జాతీయ సమితి పిలుపులో భాగంగా జిల్లాలో జరిగిన ప్రజా చైతన్య యాత్ర ముగింపు సందర్భంగా ఈనెల 13న ఖమ్మంలో ముగింపు సభ జరుగుతుందని సిపిఐ నగర కార్యదర్శి ఎస్కె జానిమియా తెలిపారు. ఈ సందర్భంగా నగరంలో మూడు ప్రాంతాల నుంచి భారీ ప్రదర్శనలు నిర్వహించనున్నామన్నారు. మంగళవారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో పగడాల మల్లేష్ అధ్యక్షతన జరిగిన -సమావేశంలో జానిమియా మాట్లాడుతూ కేంద్రంలో మోడీ అనుసరిస్తున్న విధానాలను నిరసిస్తూ, మార్పును కాంక్షిస్తూ 20 మండలాల్లో చైతన్య యాత్రను నిర్వహించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా "ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా వ్యాప్తంగా సభలు, సమావేశాలు నిర్వహించడం జరిగిందని జానిమియా తెలిపారు. ముగింపు సందర్భంగా ఖమ్మం రోటరీ నగర్, అల్లిపురం క్రాస్ రోడ్డు, -నయాబజార్ కళాశాల నుండి ప్రదర్శనలు ప్రారంభమవుతాయన్నారు. రోటరీ నగర్ నుండి ప్రారంభమయ్యే ప్రదర్శన మమత రోడ్డు, ఇల్లందు క్రాస్ రోడ్డు మీదుగా జెడ్పి సెంటర్కు చేరుకుంటుందని, అల్లిపురం క్రాస్ రోడ్డు -నుంచి ప్రారంభమయ్యే ప్రదర్శన ముస్తఫానగర్ మీదుగా జెడ్పి సెంటర్కు చేరుకుంటుందని, నయాబజార్ నుంచి ప్రారంభమైన ప్రదర్శన త్రీటౌన్ మీదుగా జెడ్పి సెంటర్కు చేరుకుంటుందని అక్కడి నుంచి మహా ప్రదర్శనగా భక్తరామదాసు కళాక్షేత్రంకు చేరుకుంటుందని జానిమియా తెలిపారు. అక్కడ సభ జరుగుతుందని తెలిపారు.

**-సభకు హాజరు కానున్న కూనంనేని :**
భక్తరామదాసు కళాక్షేత్రంలో జరిగే సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని -సాంబశివరావు, జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి తదితరులు పాల్గొంటారని జానిమియా తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర సమితి సభ్యులు మహ్మద్ సలాం, బిజి క్లెమెంట్, జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు, యానాలి సాంబశివరెడ్డి, ఏనుగు గాంధీ, నాయకులు వరదా నర్సింహారావు, సైదా, యాకూబ్, దుర్గానాథ్ పాల్గొన్నారు.



మీడియా టుడే
బుధవారం,ఆగస్టు 12, 2026

## చేయూత పింఛన్లకు దరఖాస్తుల ఆహ్వానం

**యాచారం, ఆగస్టు 11(మీడియా టుడే):**
వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు, గీత కార్మికులు, నేత కార్మికులు, మత్స్యకారులు తదితర అర్హుల నుంచి చేయూత పింఛన్ల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల ఎంపీడీవో రాధారాణి తెలిపారు.వితంతు పింఛన్‌కు 18 ఏళ్లు నిండి ఉండటంతో పాటు భర్త మరణ ధ్రువీకరణ పత్రం, రూ.1.50 లక్షల లోపు ఆదాయ ధ్రువపత్రం ఉండాలని పేర్కొన్నారు. ఒంటరి మహిళలు, వికలాంగులు, గీత, నేత కార్మికులు, మత్స్యకారులు తదితర కేటగిరీలకు ప్రభుత్వం నిర్దేశించిన అర్హతలు వర్తిస్తాయని తెలిపారు.3 ఎకరాలకు మించిన తరి భూమి లేదా 7.5 ఎకరాలకు మించిన మెట్ట భూమి ఉన్నవారు, నాలుగు చక్రాల వాహనం కలిగినవారు, పెద్ద వ్యాపారాలు నిర్వహించేవారు, ప్రభుత్వ లేదా ప్రైవేటు ఉద్యోగులు, ప్రభుత్వ పింఛన్ పొందుతున్న వారు అనర్హులని తెలిపారు.మండల పరిధిలోని గ్రామ పంచాయతీ కార్యదర్శుల ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం అర్హులైన వారికి పింఛన్లు మంజూరు చేస్తామని ఎంపీడీవో తెలిపారు.

## సేంద్రీయ, ఆధునిక వ్యవసాయంపై అవగాహన



**యాచారం, ఆగస్టు11(మీడియా టుడే)**
రైతులు సేంద్రీయ, ప్రకృతి వ్యవసాయంతో పాటు ఆధునిక పద్ధతులను అవలంబించి అధిక దిగుబడులు సాధించాలని మండల వ్యవసాయ అధికారి రవినాథ్ సూచించారు.మంగళవారం చౌదర్‌పల్లి రైతు వేదికలో ఆత్మ ఆధ్వర్యంలో ప్రకృతి, సేంద్రీయ వ్యవసాయం, ఎల్‌నినో ప్రభావం, ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ దిలీప్ రైతులతో పంటల సాగు విధానాలు, ఆరుతడి పంటలు, మిశ్రమ పంటలు, కూరగాయలు, పండ్ల తోటలు, పాడి పరిశ్రమ, కోళ్ల పెంపకం తదితర అంశాలపై చర్చించారు. సేంద్రీయ వ్యవసాయంతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు.ఈకార్యక్రమంలో సర్పంచులు రాజు,అంబోజు రమేష్ ప్రజాప్రతినిధులు, రైతులు, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ




**మందమర్రి, ఆగస్టు 11,మీడియా టుడే.**
రాష్ట్ర పార్టీ, బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ పిలుపుమేరకు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ జిల్లా ఇంచార్జి ఓదెలు సూచన మేరకు మందమరి లో బిజెపి పట్టణ అధ్యక్షులు సప్పిడి నరేష్ ఆధ్వర్యంలో జాతీయ జెండాలతో తిరంగా బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తిరంగా యాత్ర ర్యాలీ కార్యక్రమం కన్వినర్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు పట్టి వెంకట కృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బిజెపి సీనియర్ నాయకుడు డీవీ దీక్షితులు జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టి వెంకటకృష్ణ మాట్లాడుతూ ఎందరో మహానుభావుల పోరాటాలు, త్యాగల వలన బ్రిటిష్ నుంచి విముక్తి లభించి భారత దేశానికి స్వాతంత్ర్యం రావడం జరిగింది. ఈ విజయోత్సవ సంబరాల్ని ప్రతీ సంవత్సరం ఆగస్టు 15న పింగిలి వెంకయ్య గారిచే రూపుదిద్దుకున్న మువ్వన్నెల జెండాని ఎగరవేసి సంబరాలు జరుపుకోవడం జరుగుతుంది. కుల మతాలకతీతంగా జరుపుకునే ఏకైక పండగ జెండా పండగ. జాతీయ జెండాని గొప్పతనాన్ని భావితరాలకు తెలియజేసే విధంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పది రోజులపాటు అనేక కార్యక్రమాల్ని పిలుపునివ్వడం జరిగింది . అందులోని భాగంగా ఈరోజు మందమర్రి పట్టణంలో స్థానిక వివిధ క్షేత్రాలకు సంబంధించిన పెద్దలను పార్టీలకు అతీతంగా అందర్నీ కలుపుకొని ఈ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఇంత మంచి కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు, పట్టణ ఇంచార్జి అక్కల రమేష్, మందమర్రి మండల అధ్యక్షుడు జనార్దన్,సీనియర్ నాయకులు సంజీవరావు, ధన్ సింగ్, శనిగరపు శ్రీనివాస్, కర్రావుల వినయ్,జక్కుల మహేష్, పాల్గొన్నారు

## నిరుపేద రైతులకు న్యాయం చేయండి
### - అప్పాల మల్లేశం



**మర్కుక్ ఆగస్టు 11 మీడియా టుడే**
సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం కాశిరెడ్డిపల్లి గ్రామంలో కొంతమంది రైతులకు ప్రభుత్వం కేటాయించిన వ్యవసాయ భూమిని, ఇతర ప్రాంతాల నుండి తెలియని వ్యక్తులు వచ్చి ఆ భూమిని స్వాధీనం చేసుకోవడం కోసం ప్రయత్నిస్తున్నారని,ఆవేదన వ్యక్తం చేసిన రైతులు ఈ సందర్భంగా గ్రామ సీనియర్ నాయకుడు అప్పాల మల్లేశం మాట్లాడుతూ, దామరకుంట రెవెన్యూ కాశిరెడ్డి పల్లె శివారులో గల భూమి తరతరాల నుండి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న గ్రామ రైతులకు చెందిన సర్వే నంబర్ 427,428 దాదాపు 10 ఎకరాల10 గుంటల భూమిని కొంతమంది వ్యక్తుల వల్ల వారికి అన్యాయం జరుగుతుందని అధికారులు వారికి న్యాయం చేయాలని ఎమ్మార్వో కార్యాలయంలో దరఖాస్తు ఇవ్వడం జరిగింది.వెంటనే సంబంధిత అధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలని గ్యార పోశయ్య, గోరె నర్సయ్య అధికారులను కోరారు.

# ఆకుల కృష్ణకు కన్నీటి వీడ్కోలు

**కృష్ణ కుటుంబానికి రూ.2 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించిన**

**మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు**



**మెదక్ జిల్లా మీడియా టుడే ప్రతినిధి ఆగస్టు 11**
పాపన్నపేట గ్రామపంచాయతీ కారోబార్‌గా విధులు నిర్వహిస్తున్న ఆకుల కృష్ణ (40) రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో పాపన్నపేటలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రజలతో సన్నిహితంగా ఉంటూ గ్రామపంచాయతీ విధులను బాధ్యతగా నిర్వహించిన కృష్ణ ఆకస్మిక మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.కృష్ణకు భార్య, ఒక కుమార్తె ఉన్నారు. కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకుల సమక్షంలో అంత్యక్రియలు నిర్వహించారు. పలువురు కృష్ణ భౌతికకాయానికి నివాళులర్పించి కన్నీటి వీడ్కోలు పలికారు.

**కృష్ణ కుటుంబాన్ని పరామర్శించిన మైనంపల్లి**
అంత్యక్రియల అనంతరం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పాపన్నపేటలోని కృష్ణ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కృష్ణ మృతిపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ విషాద సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చిన మైనంపల్లి హనుమంతరావు, కృష్ణ కుటుంబానికి రూ.2 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తామని ప్రకటించారు. కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని తెలిపారు.

**గ్రామానికి తీరని లోటు**
కృష్ణ మృతి పాపన్నపేట గ్రామానికి తీరని లోటని గ్రామస్థులు, నాయకులు పేర్కొన్నారు. ఎల్లప్పుడూ ఆప్యాయంగా పలకరిస్తూ అందరికీ అందుబాటులో ఉండే కృష్ణ ఇక లేరనే విషయాన్ని జీర్ణించుకోలేక పలువురు భావోద్వేగానికి లోనయ్యారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పావని, నరేందర్ గౌడ్, ముశెట్టి కిష్టయ్య, దోసనీ సంగమేశ్వర్, ప్రవీణ్ గౌడ్, వార్డు సభ్యులు రాజు, అజయ్, హరీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీకాంతప, కుర్తివాడ శ్రీధర్ తదితరులు పాల్గొని కృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆకుల కృష్ణ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన భార్య, కుమార్తెకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని నాయకులు, గ్రామస్థులు ఆకాంక్షించారు.

# ఆరూర్ గ్రామంలో దివంగత తుమ్మల నరసయ్య 3 వ వర్ధంతి

**మీడియా టుడే వలిగొండ ఆగస్టు : 11**
దివంగత సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ కీ.శే. తుమ్మల నరసయ్య 3 వ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం ఆయన స్వగ్రామమైన నరసయ్య గూడెం ఆరూర్ గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఈ రెండు గ్రామాలలో ఉన్న తుమ్మల నరసయ్య విగ్రహానికి పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తిని సహదేవ్ మాట్లాడుతూ తుమ్మల నరసయ్య సుదీర్ఘంగా కాంగ్రెస్ పార్టీలో ఏళ్ల తరబడి పార్టీ కోసం పని చేసి చివరి ప్రాణం పోయే వరకు కూడాకాంగ్రెస్ పార్టీ జెండాను వదలలేదని వారన్నారు. ఆయన కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరిచిపోలేని ని ఆయన ఆశయ సాధన కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పనిచేయాలని కోరారు. ఆయన బ్రతికున్నంత కాలం నిరంతరం ప్రజల మధ్యనే ఉండి పార్టీకి నిస్వార్థంగా సేవలందించాడని ఆయన చేసిన సేవలు ఏనాడు కూడా చెదిరిపోనివని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు వలిగొండ సింగిల్ విండో చైర్మన్ గరిసె రవి మత్స్యగిరి గుట్ట చైర్మన్ తుమ్మల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి చెరుకు శివయ్య గౌడ్ వలిగొండ పట్టణ అధ్యక్షుడు పోలేపాక జానకి రాములు నాయకులు చిట్టెడి జనార్దన్ రెడ్డి కాసుల వెంకన్న గౌడ్ గుండు దానయ్య వలిగొండ సింగిల్ విండో వైస్ చైర్మన్ జంగారెడ్డి కొండూరి భాస్కర్



ఐటిపాముల రవీంద్ర బాల శంకర్ మత్స్యగిరి గుట్ట డైరెక్టర్లు రాధారపు రమేష్ కూర వెంకటేశం జినకల దానయ్య బండారు నరసింహారెడ్డి తుమ్మల నరసయ్య కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులు, వ్యాపారులు, రైస్‌మిల్ల యజమానులకు డబ్ల్యూడీఆర్‌ఏ చట్టంపై అవగాహన కార్యక్రమం




**మిర్యాలగూడ, ఆగస్టు 11 (మీడియా టుడే)**
రైతులు, వ్యాపారులు, రైస్‌మిల్ల యజమానులకు వేర్‌హౌసింగ్ డెవలప్‌మెంట్ అండ్ రెగ్యులేటరీ అథారిటీ చట్టంపై మిర్యాలగూడ పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మిర్యాలగూడ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. సంఘ సెక్రటరీ బంటు సతీష్ అధ్యక్షతన, మిర్యాలగూడ కో ఆపరేటివ్ ఫీల్డ్ ఆఫీసర్ ఏఆర్ కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్‌కు చెందిన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కోఆపరేటివ్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్ శ్యాంకుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా డబ్ల్యూడీఆర్‌ఏ చట్టం లక్ష్యాలు, గిడ్డంగుల నమోదు విధానం, వేర్‌హౌస్ ద్వారా రైతులకు లభించే ప్రయోజనాలు, పంట నిల్వ విధానం, బ్యాంకుల నుంచి రుణాలు పొందే అవకాశాలపై నిపుణులు సమగ్రంగా వివరించారు. గిడ్డింపు పొందిన గిడ్డంగుల్లో పంటను నిల్వ ఉంచడం ద్వారా అనుకూల ధర వచ్చే వరకు వేచి ఉండవచ్చునని, గిడ్డంగి రసీదు ఆధారంగా బ్యాంకు నుండి సులభంగా రుణాలు పొందవచ్చుని తెలిపారు. రైతులు డబ్ల్యూడీఆర్‌ఏ చట్టంలోని నిబంధనలను తెలుసుకుని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు అడిగిన సందేహాలకు నిపుణులు సమాధానాలు ఇచ్చి నివృత్తి చేసారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మిర్యాలగూడ రైతులు, వ్యాపారులు, సంఘ సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూ రీ-సర్వేతో ప్రతి భూమికి డిజిటల్ మ్యాప్ తో కూడిన భూధార్ కార్డులు

**-బిరైతుల సమక్షంలో పారదర్శకంగా హద్దుల నిర్ధారణ అక్కడికక్కడే విస్తీర్ణం వివరాలు**

**-రీ-సర్వే పూర్తయిన తర్వాత భవిష్యత్తులో భూ వివాదాలు గణనీయంగా తగ్గి రైతులకు భద్రత**

**-సత్తుపల్లి నియోజకవర్గం బేతుపల్లి, నారాయణపురం, గంగారం గ్రామాలలో నిర్వహిస్తున్న భూ రీ సర్వే ను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూ రీ-సర్వే ద్వారా రైతుల భూములపై ఉన్న వివాదాలు, విస్తీర్ణ వ్యత్యాసాలు, రికార్డులలోని లోపాలను ఎవరికి అన్యాయం జరగకుండా పారదర్శకంగా భూసమస్యలు పరిష్కారం కావలనేది ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.సత్తుపల్లి నియోజకవర్గం లో మంగళవారం జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. బేతుపల్లి రెవెన్యూ పరిధిలోని గ్రామాలలో ప్రభుత్వం చేపట్టిన భూ రీసర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో, సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తో కలిసి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గంగారం గ్రామంలో పంట పొలాలలో గట్టు వెంబటి నడుచుకుంటూ వెళ్లి రైతుల సమక్షంలో నిర్వహిస్తున్న రీ సర్వే ను పరిశీలించారు. బేతుపల్లి, అనంతరం నారాయణపురం గ్రామాల్లో జరుగుతున్న భూ రీసర్వే ప్రక్రియ పరిశీలించి రైతులతో కలెక్టర్ నేరుగా ముచ్చటించి సర్వే పై వారి అభిప్రాయాలను తెలుసుకొని రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గంలో బేతుపల్లి రెవెన్యూ పరిధిలోని గంగారం, బేతుపల్లి నారాయణపురం, రామగోవిందపురం, యం.వి. పాలెం, రామనగర్, పాకాలగూడెం గ్రామాలలో సూమరు 12 వేల ఎకరాలకు భూ సర్వే కొనసాగుతుందని, 10టీమ్ లలో ఇప్పటి వరకు 4 వేల ఎకరాల రైతుల భూములను రీ సర్వే పూర్తి చేశామని కలెక్టర్ వివరించారు.ప్రతి మనిషికి అధార్ లాగా అధునిక యాంత్రాలు, సాంకేతిక పరిజ్ఞానం తో చేసున్న భూ సర్వే ద్వారా ప్రతి రైతు భూమికి డిజిటల్ మ్యాప్ తో కూడిన భూధార్ కార్డు ఉంటుందని తెలిపారు. గ్రామంలోని రైతులకు గతంలో కొంత మందికి పట్టాదారు పాస్ పుస్తకాలు లేకపోవడం, అన్లైన్ ప్రక్రియలో పేర్లు నమోదు కాకపోవడం, రికార్డుల్లో ఉన్న విస్తీర్ణానికి భూమిపై ఉన్న విస్తీర్ణానికి తేడాలు ఉండడం వంటి అనేక సమస్యలు రైతులు ఎదుర్కుంటున్న వారికి, అలాగే ఉన్న భూ విస్తీర్ణము కొంతమందికి తక్కువగా నమోదు కాగా, మరికొందరికి ఎక్కువగా నమోదైన సందర్భాలు కూడా ఉన్నాయని, రీ-సర్వే ద్వారా అలాంటి అన్ని లోపాలను రీ సర్వే ద్వారా సరిచేస్తామని అన్నారు.గ్రామంలోనీ ప్రతి రైతుకు 48 గంటల ముందుగానే నోటీసులు జారీ చేసి, రైతుల సమక్షంలోనే వారి పొలాలను కొలుస్తామని కలెక్టర్ తెలిపారు. రైతులు స్వయంగా తమ భూమి హద్దులను చూపిస్తారని, పక్కనే ఉన్న రైతులను కూడా పిలిచి పంచనామా నిర్వహించి హద్దులను నిర్ధారిస్తామని వివరించారు. భూ సర్వే కు నోటీసు ఇచ్చిన రైతులు వారి కుటుంబంలో భూ హక్కుదారులు, పట్టా పాస్ బుక్ లో భూమి ఉన్న వారు అందరూ తప్పకుండా స్వయంగా సర్వేకు వచ్చి పూర్తి వివరాలు తెలియజేసి, సహకరించాలని కలెక్టర్ కోరారు. సర్వే పూర్తయ్యాక ఎంత విస్తీర్ణం నమోదైందో రైతులకు అక్కడికక్కడే తెలియజేస్తామని చెప్పారు. రైతులకు సందేహం ఉన్న మరొక్కసారి, రైతులు విశ్వసించే వరకు పారదర్శకంగా భూ రీ సర్వే చేసి వారితో స్వయంగా ఉన్న భూమి విస్తీర్ణముకు సంతకం కూడా తీసుకుంటామని అన్నారు.భూ రీ సర్వే మొత్తం ప్రక్రియ పూర్తిగా క్షేత్ర స్థాయిలో భూ హక్కుదారిని సమక్షంలో జరుగుతుందని, రైతుల హక్కులకు ఎలాంటి నష్టం జరగకుండా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులు అపోహలకు గురికాకుండా అధికారులు అందించే సమాచారాన్ని నమ్మకంతో భూ రీ-సర్వే కార్యక్రమానికి పూర్తి సహకారం అందించాలని కోరారు. సర్వే అనంతరం గ్రామాల్లో భూ వివరాలను ప్రకటించి, వివరాలను గ్రామ పంచాయతీ, తహసీల్దారు కార్యాలయాలలో నోటీస్ బోర్డులో ఉంచుతామని, ఏలాంటి అభ్యంతరాలు ఉన్న గడువు ఇస్తామని, అభ్యంతరాలు స్వీకరించి పరిష్కరించిన తర్వాత వివరాలను పూర్తిస్థాయిలో ఆన్‌లైన్‌లో నమోదు చేసి భూధార్ కార్డులు జారీ చేస్తామని పేర్కొన్నారు. రీ-సర్వే పూర్తయిన తర్వాత భవిష్యత్తులో భూ వివాదాలు గణనీయంగా తగ్గి రైతులకు శాశ్వత భద్రత కలుగుతుందని కలెక్టర్ దివాకర టీఎస్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట సత్తుపల్లి తహసీల్దారు సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ లు, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు ఉన్నారు.

# విద్యార్థినులకు సైబర్ నేరాలు, మహిళల భద్రతపై అవగాహన




**త్రిపురారం: ఆగస్టు11 మీడియా టుడే (నల్లగొండ జిల్లా బ్యూరో)** త్రిపురారం మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, మోడల్ స్కూల్ అండ్ కాలేజీలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. త్రిపురారం ఎస్ఐ ఆధ్వర్యంలో, మిర్యాలగూడ షీ టీం సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్, సైబర్ స్టాకింగ్, సోషల్ మీడియా వినియోగం, ఓటీపీ మోసాలు, డిజిటల్ అరెస్ట్, మహిళలు మరియు బాలికల భద్రత తదితర అంశాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని, అనుమానాస్పద లింకులు, సందేశాలు లేదా ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

అలాగే, ఎవరైనా వేధింపులకు గురిచేసినా, అసభ్యంగా ప్రవర్తించినా లేదా ఆన్‌లైన్‌లో ఇబ్బందులకు గురిచేసినా భయపడకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విద్యార్థినులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రెండు విద్యాసంస్థల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, షీ టీం సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# తెలంగాణ కాంగ్రెస్ ఎస్సీ సెల్ నూతన వైస్ చైర్మన్ మాల శ్రీనివాస్‌కు ఘన సన్మానం



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (ఆగస్టు 11)** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని దళిత కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నూతన వైస్ చైర్మన్‌గా నియమితులైన మాల శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రాష్ట్రాల దళిత జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్, జిల్లాదళిత జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షుడు దాగే పోగు వెంకటన్న, టిడబ్ల్యూజెఎఫ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు జి వెంకటేష్, సీనియర్ జర్నలిస్ట్ మన్నపురం రాముడు, వేణుగోపాల్ తదితర మిత్రబృందం పాల్గొని మాల శ్రీనివాస్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతల్లో మాల శ్రీనివాస్ మరింత సమర్థవంతంగా పనిచేసి దళితుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. ఆయనకు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు లభించాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు.

# మెడికోవిద్యార్థిని డాక్టర్,కనిక ప్రియాంక చిత్రపటానికినివాళులర్పించిన పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు. బీరెల్లి దానయ్య, మెడికో విద్యార్థులు

**మృతికి కారణమైన 1, జస్వంత్ 2, అండ్రు జోసఫ్ ఎడ్వర్డ్ నీ కఠినంగా శిక్షించాలి**



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (ఆగస్టు 11)** గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల హాస్టల్‌లో మెడికో విద్యార్థిని డాక్టర్ కనికే ప్రియాంకకు మెడికల్ విద్యార్థులు ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి ఆమెకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా శంకర ప్రభాకర్ (టీ పి ఫ్), (పి వై ఎల్)బీరెల్లిదానయ్య మాట్లాడుతూ, డాక్టర్ కనికే ప్రియాంక మృతి తీవ్ర విషాదాన్ని కలిగించిందని అన్నారు. ఎంతో భవిష్యత్తు ఉన్న ఒక మెడికల్ విద్యార్థిని ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. ఆమె మృతికి దారితీసిన పరిస్థితులపై సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. డాక్టర్ ప్రియాంక మృతికి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా కారణమైన వారిని గుర్తించి, ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. నేరం రుజువైన వారికి చట్టపరమైన అత్యంత కఠిన శిక్షలు విధించాలని, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల భద్రత, ముఖ్యంగా మెడికల్ కళాశాలలు మరియు హాస్టళ్లలో విద్యార్థినుల రక్షణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా హాస్టళ్లలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని కోరారు. డాక్టర్ కనికే ప్రియాంక కుటుంబాని కి న్యాయం జరిగే వరకు విద్యార్థులు ఐక్యంగా పోరాడుతారని తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు కూడా మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారుఈ కార్యక్రమంలో.. జమ్మిచేడు కార్తీక్, నాగన్న, మెడికో విద్యార్థులు, మణికంఠ రాజశేఖర్ గుజ్జురాల్, విజయ్, భరత్, సాయికుమార్, తదితరుల మెడుకో విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

# చేబర్తిలో ఉచిత మెగా వైద్య శిబిరం

## ఉచిత మందుల పంపిణీ



**మర్కుక్, ఆగస్టు 11(మీడియా టుడే )** మర్కుక్ మండలం చేబర్తి గ్రామంలో మంగళవారం రోజున బాల వికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్ సంస్థ వారి సహకారంతో మెగా వైద్య శిబిరంను చేబర్తి గ్రామంలో ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో దాదాపు 320 మందికి పైగా ఉచితంగా పరీక్షలు నిర్వహించి ఎటువంటి డాక్టర్ కన్సల్టేషన్ ఫీజు లేకుండా రక్త పరీక్షలు,బిపి,షుగర్, ఎక్స్-రే,ఇసిజి,కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు కళ్ళ జోళ్లను టాబ్లెట్ సిరప్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ మేనేజర్ జంగ జయరాజు ,గ్రామ సర్పంచ్ ర్యాకం యాదగిరి, బాల వికాస సంస్థ గ్రామ అధ్యక్షుడు బబ్బూరి రాములు గౌడ్, ఈ సందర్భగా మాట్లాడుతూ. ఆశ్రయం హాండ్ ఆఫ్ హోప్ సంస్థ గ్రామాల్లోని పేద ప్రజలకు సేవలందించాలని లక్ష్యం తో ఉచిత వైద్య శిబిరం లను ఏర్పాటు చేస్తున్నామని, మానవ సేవయే మాధవ సేవ అనే విధంగా పేద ప్రజల కు ఆరోగ్య సేవలందించాలనే లక్ష్యం తో పనిచేస్తున్నామని అన్నారు. ఆస్పత్రులకు వెళ్లే ఆర్థిక స్థోమత లేని నిరుపేదలకు గ్రామంలోనే నాణ్యమైన వైద్య సేవలు అందించడం అభినందనీయమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని గ్రామాల్లో నిర్వహించాలని ఆకాంక్షించారు. గ్రామస్థులు కూడా వైద్య బృందాన్ని నిర్వాహకులను అభినందించారు. మెడికల్ క్యాంపులో ఎక్సరే,ఈసీజీ, పంటి పరీక్షలు, కంటి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందనీ అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొగ్గుట శ్రీకాంత్, వార్డు సభ్యులు బబ్బూరి అనిల్ కుమార్ గౌడ్, పోయిల లావణ్య, ఆంజనేయులు, లింగని కనుకయ్య, పాలే శేఖర్, బొమ్మని శ్యాంసుందర్, బాల వికాస సంస్థ సిబ్బంది దుబ్బాసి రమేశ్, గ్రామ బాల వికాస కమిటీ అధ్యక్షులు బబ్బూరి రాములు గౌడ్, ఉపాధ్యక్షులు, పోయిల రమేష్, సెక్రటరీ చట్లపల్లి కృష్ణ పర్యావరణ కమిటీ అధ్యక్షుడు దాసరి సంజీవులు, మహిళా కమిటీ అధ్యక్షురాలు బబ్బూరి లలిత, రైతు కమిటీ అధ్యక్షుడు కొంతం యాదగిరి, వాటర్ కమిటీ అధ్యక్షుడు బూడిద నరేష్ గౌడ్, విద్యా కమిటీ అధ్యక్షుడు చట్లపల్లి కృష్ణ, బాల వికాస కమిటీ సభ్యులు, అంగన్వాడీ టీచర్లు చాట్లపల్లి అనురాధ, కొత్త స్వప్న,ఆశ వర్కర్స్, బబ్బూరి లత, ధనలక్ష్మి,యువత, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పెండింగ్లోఉన్నఫీస్రియంబర్స్మెంట్.స్కాలర్షిప్లనువెంటనేవిడుదల చేయాలి

## సంక్షేమహాస్టల్స్ సమస్యలను పరిష్కరించాలి పి డి ఎస్ యు




**నేలకొండపల్లి ఆగస్టు 11 మీడియా టుడే ప్రతినిధి** పి డి ఎస్ యు ఆధ్వర్యంలో సోమవారం నేలకొండపల్లి మండల కేంద్రంలో పి డి ఎస్ యు ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పిడి ఎస్ యు జిల్లా కమిటీ సభ్యుడుశ్రీకాంత్ పాల్గొని మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థులను మోసం చేస్తుందని. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనాపెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయాలని సంక్షేమహాస్టల్స్ .చదువుకు ఓటున్న విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని శ్రీకాంత్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీని పక్కకు పక్కనపెట్టి కార్పొరేట్.శ క్తులకు కొమ్ముకాస్తుందని పేదవిద్యార్థులు చదువుకుంటున ్వవిద్యాలయాల్లోవసతి సరిగలేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని. కాంగ్రెస్ ప్రభుత్వం ఏమి పట్టించుకో కుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. మరోపక్క ార్పొరేటువిద్యాసంస్థలకి పర్మిషన్ ఇస్తూన్నారని మరొక్క ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థులు లేరని సాకుతో మూసేస్తున్న పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో నెలకొందని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా మూసేసిన పాఠశాలలను రీఓపెనింగ్ చేయాలని పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ప విడుదల కాక ప్రైవేటు డిగ్రీ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆయన చెప్పారు. ఫీజులు కట్టని విద్యార్థులసర్టిఫికెట్స్ ఇస్తామని ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని. పేద విద్యార్థులకు రావాల్సినఫీజురీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ప విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని ఆయన కోరారు. సంక్షేమ హాస్టల్స్ సమస్యలను పరిష్కరించాలని వాటికినూతన భవనాలను ఏర్పాటు చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారులేనిపక్షంలో పిడి ఎస్ యుఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడి ఎస్ యు నాయకులు నరసింహా. శ్రీకాంత్. మధు. సిద్దు. ప్రభు. మహేష్ బాబు. తదితరులుపాల్గొన్నారు..

# క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే హెచ్ఐవీ సేవలు మీ చేతిలో!

## హెచ్ఐవీ పరీక్షలకు డిజిటల్ విధానం.. పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్ ప్రతిమా సింగ్




**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 11:** హెచ్ఐవీపై అవగాహనతో పాటు పరీక్షలు, అవసరమైన సేవలను ప్రజలకు మరింత సులభంగా అందించేందుకు డిజిటల్ విధానాన్ని అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో హెచ్ఐవీ పరీక్షా కేంద్రాలు, సేవల వివరాలను తెలుసుకునేందుకు రూపొందించిన క్యూఆర్ కోడ్ పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. క్యూఆర్ కోడ్‌ను మొబైల్ ఫోన్‌తో స్కాన్ చేయడం ద్వారా సమీపంలోని హెచ్ఐవీ పరీక్షా కేంద్రాలు, అందుబాటులో ఉన్న సేవలు తదితర వివరాలను సులభంగా తెలుసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. హెచ్ఐవీపై అనుమానం ఉన్న వారు భయపడకుండా, తమ గోప్యతకు భంగం కలగకుండా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. హెచ్ఐవీని ముందుగానే గుర్తిస్తే అవసరమైన వైద్య సేవలు, చికిత్సను సకాలంలో పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలు అపోహలకు దూరంగా ఉండి హెచ్ఐవీ పరీక్షలపై అవగాహన పెంచుకోవాలని, అవసరమైన వారు సమీపంలోని ఐసీటీసీ/హెచ్ఐవీ పరీక్షా కేంద్రాలను సంప్రదించాలని కోరారు. "హెచ్ఐవీపై అవగాహన -- సకాలంలో పరీక్ష -- ఆరోగ్యకరమైన సమాజం" అనే లక్ష్యంతో డిజిటల్ సేవలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ జ్ఞానేశ్వర్, డాక్టర్ హరి ప్రసాద్, ఐసీటీసీ కౌన్సిలర్ ధనశ్రీ, గోపి సుధాకర్, రవి, పీఎంఓ శంకర్ రాథోడ్, కామిని రాజేశ్వర్, స్కోప్ ఎన్జీఓ ప్రతినిధి ఉప్పలయ్య, అనిల్, లింక్ వర్కర్ ప్రోగ్రాం మేనేజర్ లక్ష్మణ్, స్టాఫ్ నర్స్ సౌందర్య, అంజిరెడ్డి, సీపీఎం శ్రీనివాస్, అకౌంటెంట్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలలో అందుబాటులో లేని పంచాయతీ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (ఆగస్టు 11)** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 1;00 గంట వరకు మాత్రమే విధులలో ఉంటున్నారని ఫిర్యాదులు వచ్చాయి. కావున విధి నిర్వహణ సమయంలో ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా పంచాయతీ అధికారి శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. గద్వాల మండలంలోని ఈడిగోని పల్లి గ్రామ పంచాయతీని, ధరూర్ మండలంలోని ఎల్మలోని పల్లి గ్రామ పంచాయతీలను మధ్యాహ్నం 2.00 గంటల సమయంలో ఆకస్మిక తనఖీ చేయడం జరిగినది. తనిఖీ సమయంలో పంచాయతీ కార్యదర్శులు కార్యాలయంలో అందుబాటులో లేనట్లు నిర్ధారించడం జరిగినది. ఈ విషయంపై గద్వాల మరియు ధరూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారులను ఈ విషయమై గ్రామ పంచాయతీ కార్యదర్శుల ముందస్తు అనుమతి తీసుకుని విధుల నుంచి వెళ్లారా అని వివరణ కోరగా, ఎలాంటి ముందస్తు అనుమతి తీసుకోకుండా విధులకు గైర్హాజరు అయినట్లు తెలియజేశారు. ప్రజలకు సేవలు అందించాల్సిన అధికారులు విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న గ్రామపంచాయతీ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు జారీ చేయనున్నట్లు ఆయన తెలియజేశారు.

## విజ్ఞాన్ హైస్కూల్లో ఘనంగా బోనాల వేడుకలు



**నారాయణఖేడ్, ఆగస్టు 11:**
నారాయణఖేడ్ పట్టణంలోని విజ్ఞాన్ హైస్కూల్లో ఆషాఢమాస బోనాల ఉత్సవాలను పాఠశాల కరస్పాండెంట్ జి. సురేష్ గౌడ్, డైరెక్టర్ డాక్టర్ దిగ్గే బాబు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం విద్యార్థులు సంప్రదాయ వేషధారణలో పాల్గొని, వివిధ కళా ప్రదర్శనలు, నృత్యాలతో అలరించారు. విద్యార్థుల సంప్రదాయ వేషభూషణాలు, నృత్య ప్రదర్శనలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల విశిష్టతను విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. బోనాల పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, విద్యార్థులు మన సంస్కృతిని గౌరవిస్తూ భావితరాలకు అందించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామలింగం యాదవ్ గారికి కుందూరు జానారెడ్డి ఘన నివాళి



**నిడమనూరు ఆగస్టు 11 మీడియా టుడే (నల్లగొండ జిల్లా బ్యూరో)**
నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని నిడమనూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీకి సన్నిహితంగా పనిచేసిన రామలింగం యాదవ్ గారి మృతి తీవ్ర దిగ్భ్రాంతికరమని మాజీ సీఎల్పీ నేత, మాజీ హోంమంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుందూరు జానారెడ్డి పేర్కొన్నారు.ఎల్బీనగర్‌లోని ఫోర్టిస్ గ్లెనీగల్స్ ఆసుపత్రిలో ఉంచిన రామలింగం యాదవ్ గారి పార్థివదేహానికి కుందూరు జానారెడ్డి గారు, టీపీసీసీ అధికార ప్రతినిధి దర్పల్లి రాజశేఖర్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా రామలింగం యాదవ్ గారితో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్న జానారెడ్డి ఆయన ప్రజలతో మమేకమై పనిచేసిన తీరు, రైతులు మరియు స్థానిక ప్రజల సమస్యల పరిష్కారానికి చేసిన కృషిని స్మరించుకున్నారు. ఆయన మృతి కాంగ్రెస్ పార్టీకి, నిడమనూరు ప్రాంత ప్రజలకు తీరని లోటని అన్నారు.అనంతరం రామలింగం యాదవ్ గారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.రామలింగం యాదవ్ గారి ప్రజాసేవ చిరస్మరణీయమని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కుందూరు జానారెడ్డి ఆకాంక్షించారు.

## ఆగస్టు 12న బుధవారం వనపర్తి జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో సాగునీటి సలహా మండలి సమావేశం నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడొక ప్రకటనలో తెలిపారు.



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి ఆగస్టు 11**
ఉదయం 11 గంటలకు ప్రారంభం కానున్న ఈ సమావేశంలో ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు మరియు జూరాలపై ఆధారపడిన లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలైన రాజీవ్ భీమా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, జవహర్‌లాల్ నెహ్రూ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, కోయిల్‌సాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, శ్రీశైలం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, మహాత్మా గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ లకు సంబంధించిన సాగునీటి అంశాలపై చర్చించనున్నారు. ఈ సమావేశానికి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలోని సంబంధిత మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా కలెక్టర్లు, నీటిపారుదల శాఖ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు హాజరు కానున్నట్లు తెలియజేశారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న బీఆర్ఎస్ కార్యకర్తకు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి పరామర్శ

**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 11**







మెదక్ మండలం మంబోజిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త నర్సింలు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి మంగళవారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా నర్సింలు ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యకర్తల కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఎలాంటి కష్టాలు ఎదురైనా తమ సహకారం కొనసాగుతుందని తిరుపతిరెడ్డి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కసిరెడ్డి మాణిక్యం రెడ్డి, మహేంద్ర అండ్ మహేంద్ర మాజీ చైర్మన్ మదర్ మోహన్ రావు, మాజీ సర్పంచ్ ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ రాములు, కల్వకుంట సర్పంచ్ కొండల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గంజి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ కేటాయింపుపై అధికారులతో సమీక్ష

**జలసిరి అమలులో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు**

**హౌసింగ్, వన మహోత్సవం -కలెక్టర్ భవేష్ మిశ్రా**






**నిజామాబాదు ఆగష్టు 11 (మీడియా టుడే ప్రతినిధి):**
భూగర్భ జలాలను పెంపొందించేందుకు, వర్షపు నీటిని నిలువ చేసేందుకు వీలుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలసిరి కార్యక్రమాల అమలులో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ భవేష్ మిశ్రా హెచ్చరించారు. ఎల్ నినో వల్ల వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశాలు ఉన్న ప్రస్తుత తరుణంలో జలసిరి కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ విస్తృత స్థాయిలో ఇంకుడు గుంతలు, ఫాంపాండ్స్ తదితర నిర్మాణాలు జరిపించాలని సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో మంగళవారం జలసిరి, హౌసింగ్, వన మహోత్సవం, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ కేటాయింపు తదితర అంశాలపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలిసి మున్సిపల్ కమిషనర్లు, అన్ని మండలాల ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఇంజనీరింగ్ విభాగాల అధికారులతో కలెక్టర్ సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. లక్ష్యానికి అనుగుణంగా ఫాంపాండ్స్, ఇంకుడు గుంతల నిర్మాణాలు జరగని మండలాల ఎంపీడీఓ లపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం రోజుల్లో నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా నిర్మాణాలు జరిగేలా చొరవ చూపాలని, క్షేత్రస్థాయిలో రైతులను, ప్రజలను కలిసి అవగాహన కల్పించాలన్నారు. ఈ విషయంలో అలసత్వం వహించే వారిని సరెండర్ చేస్తానని కలెక్టర్ స్పష్టం చేశారు. కేవలం జీతాల కోసం పని చేయకూడదని, ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో ప్రతి నీటి బొట్టును వృధా కాకుండా కాపాడుకోవాల్సిన గురుతర బాధ్యతను గుర్తెరిగి అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. నైరుతీ రుతుపవనాలు మొట్టమొదటగా ప్రవేశించే కేరళ రాష్ట్రంలోని వయనాడ్ జిల్లాలో మునుపెన్నడూ లేనివిధంగా సాధారణంతో పోలిస్తే 44 శాతం లోటు వర్షపాతం నెలకొని ఉందని అన్నారు. పరిస్థితి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని నీటి సంరక్షణకు ఉపయుక్తంగా నిలిచే ఫాంపాండ్స్, సోక్ పిట్స్ వంటి వాటిని విరివిగా నిర్మించేలా చూడాలన్నారు. భూగర్భ జలాలు తగ్గిపోయి నీరు అందించక వృధాగా ఉన్న బోరు బావుల వద్ద వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు చేపట్టాలని ఆదేశించారు. తమిళనాడులోని తిరువల్లూరు జిల్లాలో వీటి నిర్మాణాల వల్ల 5 నుండి 10 అడుగుల మేరకు భూగర్భ జలాల వృద్ధి చెందాయని, ఇక్కడ కూడా అలాంటి నిర్మాణాలు చేపట్టేందుకు చొరవ చూపాలన్నారు. కాగా, వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆయా శాఖలు నిర్దేశిత లక్ష్యం మేరకు మొక్కలు నాటి, వాటిని సంరక్షిన్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. నాటిన మొక్కలను ఈ నెల 29న ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. మొక్కలు నాటకుండా తప్పుడు నివేదికలు సమర్పించిన వారి నుండి నిధుల రికవరీ చేపడతామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల ప్రగతిని సమీక్షిస్తూ, సెప్టెంబర్ 15లోపు పూర్తి స్థాయిలో లక్ష్యాన్ని సాధించాలని గడువు విధించారు. జాబ్ కార్డులు కలిగి ఉన్న ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారులకు వీబీజీరాంజీ కింద వ్యక్తిగత మరుగుదొడ్లను మంజూరు చేయాలని సూచించారు. ప్రభుత్వం నుండి కేటాయించబడే నిధులు పూర్తిస్థాయిలో వినియోగం అయ్యేలా చొరవ చూపాలన్నారు. గుడిసెలలో నివసిస్తున్న కుటుంబాలకు యుద్ధప్రాతిపదికన ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేసేందుకు లబ్దిదారుల జాబితా రూపొందించాలని, రెండు పడక గదుల ఇళ్ళను అర్హులైన వారికి కేటాయించేందుకు వీలుగా లబ్దిదారుల జాబితాను తక్షణమే తహసిల్దార్లకు సమర్పించాలని ఎంపీడీఓలను ఆదేశించారు. అన్ని గ్రామ పంచాయతీల స్థాయిలో సమావేశాలు నిర్వహించి ఫాంపాండ్స్, సోక్ పిట్ల నిర్మాణాలు చేపట్టేలా, ప్రత్యామ్నాయ పంటలు, ఆయిల్ పామ్ సాగు చేపట్టేలా రైతులను, ప్రజలను అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీ.ఆర్.ఓ గీత, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీ.ఈ.ఓ సాయాగౌడ్, డీ.ఆర్.డీ.ఓ సాయన్న, డీ.పీ.ఓ శ్రీనివాస్ రావు, అన్ని మండలాల ఎంపీడీఓలు, ఎంపీఓలు, పంచాయతీరాజ్ ఈ.ఈలు, ఏ.ఈలు తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లాలో మరుగుదొడ్డి లేని పాఠశాల లేకుండా చర్యలు తీసుకోవాలని, నిర్మాణంలో ఉన్న అన్ని పనులు సెప్టెంబర్ 30లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి




**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి ఆగస్టు 11**
పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు ముఖ్య ప్రణాళిక అధికారి, జడ్పీ సి. ఈ. ఓ, విద్యా శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, జిల్లా సంక్షేమ శాఖ అధికారులతో జిల్లాలో కొనసాగుతున్న నిర్మాణ పనుల పై సమీక్ష నిర్వహి ంచారు. పెబ్బేరు మండలానికి గవర్నర్ నిధుల నుండి మంజూరు చేసిన 15 లక్షల్లో అదనపు తరగతి గదుల నిర్మాణం, 4 బోర్లు వేయించడం వంటి పనులు ఇంకా ప్రారంభించకపోవడానికి కారణాలు ఏంటని ఇంజనీరింగ్ అధికారులను ప్రశ్నించారు. వెంటనే పనులు ప్రారంభించి పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో నిధులు మంజూరు చేసిన వెంకటేశ్వర స్వామి ఆలయ పనుల పురోగతి పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాణ్యతతో కూడిన పనులు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు లేని పాఠశాలలు ఉండటానికి వీలు లేదని, నిర్మాణంలో ఉన్న వాటిని సెప్టెంబర్ చివరికల్లా పూర్తి చేయాలని, అదేవిధంగా ఎక్కడైనా పాఠశాలలో మరుగుదొడ్లు లేకుంటే వెంటనే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే మంజూరు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఇందిరా శక్తి భవనం త్వరితగతిన పూర్తి అయ్యే విధంగా చూడాలని, అదేవిధంగా జిల్లాలో మంజూరు అయిన 133 గ్రామ పంచాయతీ భవనాల్లో ఇంకా ప్రోగ్రెస్ లో ఉన్న 53 భవన నిర్మాణాలు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో మంజూరు అయిన 33 ఫుడ్ గ్రైన్ స్టోరేజ్ భవనాలు అక్టోబర్ చివరి నాటికి పూర్తి చేసి ఇచ్చే విధంగా చూడాలని ఆదేశించారు. సహాయ ఇంజనీర్లు ప్రతిరోజూ క్షేత్ర స్థాయికి వెళ్ళి పనుల పురోగతిని పర్యవేక్షించాలని అందుకు సంబంధించిన ఫోటోలు తనకు పంపించాలని ఆదేశించారు. అంగన్వాడీ భవనాలు, వి. ఓ భవనాలు సైతం త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. డి.యం.ఎఫ్.టి నిధుల ద్వారా చేపడుతున్న పనులు త్వరగా పూర్తి చేయాలని, ఎక్కడైనా స్థలం సమస్య వస్తే తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. వి.బి.జి.రామ్ జి పథకం ద్వారా జిల్లాలో అత్యధిక పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ ఎన్ ఖీమ్యా నాయక్, జడ్పీ సీఈవో యాదయ్య, పంచాయతీరాజ్ కార్యనిర్వహక ఇంజనీరు విజయ్ కుమార్, పి.డి డిఆర్డి ఓ ఇంచార్జ్ రామ మహేశ్వర్ రెడ్డి, సిపిఓ హరికృష్ణ, డి. డబ్ల్యూఓ సుధారాణి, పంచాయతీరాజ్ డి. ఈ లు, ఎ.ఈ లు పాల్గొన్నారు

## బిజెపిని గద్దె దింపడమే లక్ష్యంగా సిపిఐ జాతీయ సమితి ఆధ్వర్యంలో ప్రచార జాత

**ఆత్మకూరు(ఎం)మండలానికి చేరుకున్న సిపిఐ ప్రచార జాత**

**మార్పు రావాలి ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలి - కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపైన నాయకుల ధ్వజం**

**ఆలేరు ఆర్సీ, ఆగస్టు11/మీడియా టుడే:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సిపిఐ జాతీయ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచార జాత కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలనను నిరసిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆలేరు నియోజకవర్గంలో ఆగస్టు 10 ,11 తేదీలలో ప్రచార జాతలో గ్రామ గ్రామాన తిరుగుతూ బిజెపి అనుసరిస్తున్న కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లో తీసుకెళ్తూ వారిని చైతన్య పరుస్తూ బీజేపీని గద్దె దించడమే లక్ష్యంగా భారతదేశ వ్యాప్తంగా సిపిఐ జాతీయ సమితి ఆధ్వర్యంలో ప్రచార జాతాలు నిర్వహిస్తున్నారనీ తెలిపారు. పెరుగుతున్న పెట్రోల్ డీజిల్ , నిత్యవసర సరుకుల ధరల వల్ల సామాన్య ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ పెట్టుబడిదారుల చేతుల్లో దేశాన్ని తాకట్టు పెట్టారని ఆయన ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోకుంటే భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామనీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు చేడే చంద్రయ్య, బోలగాని సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు,కుసుమని హరిశ్చంద్ర , బండి జంగమ్మ, రాష్ట్ర చేనేత సంఘం ప్రధాన కార్యదర్శి పాసికంటి లక్ష్మీ నరసయ్య, మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్, సహాయ కార్యదర్శి ఎండి నయీమ్, మండల కార్యవర్గ సభ్యులు యాస బుచ్చిరెడ్డి, జక్క దయాకర్ రెడ్డి, జల్ది రాములు, సోలిపురం




లింగారెడ్డి,గుర్రం రాజమణి,కలవల నరసయ్య, కసర బోయిన సత్తయ్య, మారుపాక అంజయ్య , సుంకరి రామచంద్రు,మజ్జిగ నరసయ్య, అల్లంశెట్టి వెంకటేష్ లతో పాటు వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతీ విద్యా మందిర్ పాఠశాలలో బోనాల సంబరాలు



**మీడియా టుడే ప్రతినిధి**
**నిజామాబాద్ జిల్లా ఆగస్టు 11 :**
ఆర్మూర్ పట్టణంలో శ్రీ సరస్వతీ విద్యా మందిర్ పాఠశాలలో బోనాల పండుగ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు. విద్యార్థులు బోనాలను అలంకరించి, భక్తిశ్రద్ధలతో అమ్మవారికి సమర్పించారు. ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో బోనాల పండుగ విశిష్టత, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల గురించి విద్యార్థులకు వివరించారు. చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు, సంప్రదాయ కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు విద్యతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల విశిష్టతను పరిచయం చేయడం ద్వారా వారిలో విలువలను పెంపొందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల జిల్లా కార్యదర్శి రవినాథ్, ఏ ఓ భాను తేజ్, ప్రిన్సిపల్ వినోద్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## Dr.ప్రియాంక తల్లిదండ్రులను పరామర్శించిన - డికె.స్నిగ్ధ రెడ్డి నిందితులను కఠినంగా శిక్షించాలి



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (ఆగస్టు 11)**

జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలంలోని ఏక్లాస్ పురం గ్రామానికి చెందిన మెడికో విద్యార్థిని ప్రియాంక ఇటీవల ఆంధ్రప్రదేశ్ లోని రాజమహేంద్రవరంలో మద్యం మత్తులో కొందరు యువకులు కార్ తో నిర్లక్ష్యంగా ఢీకొట్టడంతో గాయలపాలై వారం రోజులపాటు మృత్యువుతో పోరాడి మరణించిన పీజీ మెడికో విద్యార్థిని డాక్టర్ కనికే ప్రియాంక కుటుంబ సభ్యులను పరామర్శించిన బిజెపి జిల్లా యువ నాయకురాలు డికె.స్నిగ్ధ రెడ్డి ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు టి. రామాంజనేయులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్రరెడ్డి ,రాష్ట్ర కౌన్సిల్ మేంబర్ అక్కల రమాదేవి,జిల్లా ప్రధాన కార్యదర్శి లు రవి కుమార్ ఎక్బోటే,జిల్లా ఉపాధ్యక్షుడు సంజీవ రెడ్డి,బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు బాబుల్ రెడ్డి, జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు సమత గౌడ్,కిసాన్ మోర్చా అధ్యక్షుడు దరూర్ కిష్టన్న ,మహిళ మోర్చా భారతి మండల అధ్యక్షుడు గోపాల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

## మాజీ వార్డ్ మెంబర్ ద్రౌపతి మృతికి ఎస్గి గ్రామ కాంగ్రెస్ పార్టీ బాధ్యులు అబ్దుల్ రహీం ఘన నివాళి



**నాగల్గిద్ద (ఎస్గి గ్రామం):** నాగల్గిద్ద మండలం ఎస్గి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డ్ మెంబర్ ద్రౌపతి అకస్మాత్తుగా మరణించారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ గ్రామ బాధ్యులు అబ్దుల్ రహీం వెంటనే ఎస్గి గ్రామానికి చేరుకున్నారు. ద్రౌపతి భౌతికకాయాన్ని సందర్శించి, పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా అబ్దుల్ రహీం మాట్లాడుతూ... ద్రౌపతి వార్డ్ మెంబర్‌గా గ్రామానికి అందించిన సేవలను కొనియాడారు. ఆమె మరణం కాంగ్రెస్ పార్టీకి, ఎస్గి గ్రామానికి తీరని లోటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి, తన గాఢ సానుభూతిని తెలియజేశారు. పార్టీ పరంగా, వ్యక్తిగతంగా ఆమె కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ పూలే సేవా సమితి నారాయణఖేడ్ డివిజన్ అధ్యక్షులు ఎస్ నర్సింలు,కాంగ్రెస్ పార్టీ వార్డ్ సభ్యులు జట్టే ఈశ్వర్, కాంగ్రెస్ పార్టీ ఎస్గి గ్రామ యువనాయకులు తయ్యబ్, తుకారాం సీమోను,శివరాజ్,గౌతం, బస్వరాజ్, అర్జున్ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతులకు భూచట్టాలపై అవగాహన

**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,ఆగస్టు 11: రామన్నపేట,ప్రతినిధి**



మంగళవారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లాలోని రామన్నపేట మండలంలో రైతు వేదిక అగ్రి లీగల్ క్లినిక్ యందు న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం మండలలీగల్ సర్వీస్ అథారిటీ రామన్నపేట (ఎం ఎల్ ఎస్ సి) ఆధ్వర్యంలో అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రతినిధి కే శ్రీశైలం మాట్లాడుతూ రైతులకు భూ చట్టాలపై అవగాహన కల్పించడమైనది.మరియు పంటల సస్యరక్షణ చర్యలకు రైతులు కొనుగోలు చేసే పురుగుమందుల కొనుగోలు నిమిత్తం ఫర్టిలైజర్ షాపులలో కానీ,గ్రోమోర్ సెంటర్లలో గాని కొనుగోలు చేసినప్పుడు విధిగా రసీదులు పొందాలని అవగాహన కల్పించారు. చట్టపరమైన సలహాలు సూచనలు తెలుసుకోవలసినదిగా సూచించడమైనది,టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు కాల్ చేయాలని సమస్యల పరిష్కారశీ పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ పాటల సేడి ఆవిష్కరణ

**ఐలమ్మ పాటల సిడిని ఆవిష్కరిస్తున్న మహిళా కమిషన్ సభ్యురాలు శ్వేత, పాటల నిర్వహణ కవి, గాయకుడు ప్రకాష్, రజక సంఘం నాయకులు**




**ఆలేరు ఆర్సీ, ఆగస్టు11/మీడియా టుడే:**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కీర్తిస్తూ ప్రముఖ కవి, గాయకుడైన భూదాన్ పోచంపల్లికి చెందిన చీరాల ప్రకాష్ స్వయంగా రచించి పాడిన పాటల సిడిని మంగళవారం ఉప్పల్లోని కే బి ఆర్ స్టూడియోలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు చిట్యాల శ్వేతా ఐలమ్మ,కెబిఎన్ స్టూడియో అధినేత కళాశ్రీ బిక్షం నాయక్,యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ ఎలిమినేటి నగేష్, రజక సంఘం జిల్లా నాయకులు ఎలిమినేటి ఎలేందర్, వేలిమి నేటి మహేష్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ కార్డులు పనిచేయకపోవడం బాధాకరం

**ఉద్యోగుల ఆరోగ్యంపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలి**

**టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దొంత నరేందర్**




**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 11:** ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం జారీ చేసిన ఆరోగ్య కార్డులు ఆసుపత్రుల్లో చెల్లుబాటు కాకపోవడం బాధాకరమని టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షుడు దొంత నరేందర్ అన్నారు. మంగళవారం మెదక్‌లోని టీఎన్జీవో భవన్‌లో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు.ఉద్యోగుల వేతనాల నుంచి ఆరోగ్య బీమా కోసం ప్రతి నెలా 1.5 శాతం చొప్పున మూడు నెలలుగా కోత విధిస్తున్నప్పటికీ, అవసరమైన సమయంలో ఆసుపత్రుల్లో ప్రభుత్వం జారీ చేసిన ఆరోగ్య కార్డులు పనిచేయకపోవడం విచారకరమన్నారు. దీంతో అనారోగ్యానికి గురై ఆసుపత్రులను ఆశ్రయించే ఉద్యోగులు, వారి ఆధారిత కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ప్రభుత్వం ఇప్పటికైనా ఆసుపత్రుల యాజమాన్యాలతో చర్చించి ఉద్యోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని నరేందర్ డిమాండ్ చేశారు. ప్రైవేట్ బీమా సంస్థల ద్వారా చికిత్స పొందుతున్న రోగులకు అందుతున్న విధంగానే ఉద్యోగులు, వారి ఆధారిత కుటుంబ సభ్యులకు కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్య సేవలు అందేలా చూడాలని కోరారు. సమస్య పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే ఉద్యోగుల నుంచి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.అనంతరం జిల్లా కార్యదర్శి రాజ్‌కుమార్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న కరువు భత్యాన్ని వెంటనే విడుదల చేయాలని, పీఆర్సీ నివేదికను తెప్పించి ఫిట్‌మెంట్ ప్రకటించాలని కోరారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అలాగే మెదక్ జిల్లాను రాజన్న జోన్ నుంచి చార్మినార్ జోన్‌లో కలపాలని కోరుతూ పలు తీర్మానాలను ప్రవేశపెట్టి ఆమోదించారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి గాండ్ల అనురాధ, జిల్లా సహాధ్యక్షుడు ఇక్బాల్ పాషా, ఉపాధ్యక్షులు అర్షద్, ఫజాలుద్దీన్, క్రీడల కార్యదర్శి గోపాల్, తూప్రాన్ యూనిట్ అధ్యక్షుడు సంతోష్, కార్యదర్శి నరేందర్ గౌడ్, ఏడుపాయల వన దుర్గ యూనిట్ కార్యదర్శి ప్రశాంత్, పశుసంవర్ధక శాఖ ఫోరం కార్యదర్శి లింగమూర్తి తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసు సిబ్బందితో సమానం

**మన ఊరు మన భద్రత మన బాధ్యత కార్యక్రమం**

**జక్రాన్ పల్లి గ్రామాలలో 25 సీసీ కెమెరాలు ప్రారంభించిన పోలీస్ కమిషనర్**

**సైబర్ నేరాల నియంత్రణ మరియు డ్రగ్స్ నియంత్రణ లో ప్రజలు అప్రమంతము**




**నిజామాబాదు ఆగస్టు 11 (మీడియా టుడే ప్రతినిధి):** మంగళవారం సాయంత్రం సమయంలో జక్రాన్ పల్లి పోలీస్ స్టేషన్ లో మన ఊరు మన భద్రత మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా 25 సీసీ కెమెరాలను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ప్రారంభించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడము ఎంతో సంతోషమని , ఒక్క సీసీ కెమెరా అనేది 100 మంది పోలీసులతో సమానమని , సీసీ కెమెరాల ద్వారా గ్రామంలో జరిగే అనుమానాస్పద కార్యకలాపాలను సులభంగా గుర్తించి తక్షణ చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని , సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో పోలీసింగ్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించవచ్చని , నేరాల నివారణలో సీసీ కెమెరాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. అలాగే ట్రాఫిక్ నియంత్రణలో కూడా ఈ కెమెరాలు పోలీసులకు సహాయపడతాయని వివరించారు. ప్రజలు తమ ప్రాంతాల్లో భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని , పోలీస్ శాఖకు సహకరించాలని కమిషనర్ సూచించారు. పోలీస్ శాఖ చేపడుతున్న కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలకు ప్రజలు ముందుకు వచ్చి భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు వారి భద్రత కోసం సి సి కెమెరా లను పెట్టాలని చెప్పారు. ఇది వారి భాద్యత గా తీసుకోవాలి. దుకాణాల యజమానులు తప్పనిసరిగా సి. సి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. జక్రాన్ పల్లి గ్రామంలో 25 సి.సి కెమెరాలు పెట్టి సహకరించిన గ్రామ పంచాయతీ ను పోలీస్ కమీషనర్ అభినందించారు.ఈ సందర్భంగా శజక్రాన్ పల్లి గ్రామాశీలో డ్రగ్స్ నివారణ , సైబర్ నేరాల పట్ల అవగాహన , రోడ్డు ప్రమాదాలను నివారణ కోసం అన్నీ రకాల జాగ్రత్త లు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నిజామాబాదు ఎ.సి.పి ప్రకాష్ , సి.సి.ఆర్.బి ఎ.సి.పి గురు నాయుడు , డిచ్పల్లి సిఐ తిరుపతి జక్రాన్ పల్లి ఎస్ఐ మహేష్ గ్రామ సర్పంచ్ శ్రీ బండి పద్మసత్యం మండల అధ్యక్షులు రెక్కల సురేష్ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జనగణన హ్యాండ్‌బుక్ రూపకల్పనకు ఖచ్చితమైన సమాచారం అందించాలి

**అధికారులకు కలెక్టర్ భవేష్ మిశ్రా దిశానిర్దేశం**

**నిజామాబాదు ఆగస్టు 11 (మీడియా టుడే ప్రతినిధి):** జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ (డీ.సీ.హెచ్.బీ) రూపకల్పన కోసం ఖచ్చితత్వంతో కూడిన నాణ్యమైన సమాచారం అందించాలని కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో, ఆయా రంగాల ప్రముఖులతో జనగణన--2027కు సంబంధించి జిల్లా స్థాయిలో రూపొందించే హ్యాండ్‌బుక్ కు అందించాల్సిన సమాచారం విషయమై చర్చించి సూచనలు చేశారు. విద్యా, వైద్య సదుపాయాలు, తాగునీరు, పారిశుద్ధ్యం, రవాణా, సమాచార వ్యవస్థ, బ్యాంకింగ్, రుణ సదుపాయాలు, విద్యుత్, ఇంధన వనరులు, భూమి, సాగునీటి వినియోగం, వ్యవసాయం, చేతివృత్తులు, కళలు, సాహిత్యం, ప్రముఖ వ్యక్తులు, గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, దేవాలయాలు, చారిత్రక ప్రదేశాలు, అటవీ ప్రాంతాలు, ఆహారపు అలవాట్లు, సంస్కృతి, సంప్రదాయాలు, పరిశ్రమలు, పురావస్తు సంపద తదితర అంశాలకు సంబంధించిన జిల్లా సమాచారాన్ని ఖచ్చితత్వంతో అందించేలా చూడాలన్నారు. జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ రాబోయే పది సంవత్సరాల పాటు సమాచార సేకరణ, ప్రణాళికల రూపకల్పనకు ఎంతో ఉపయుక్తమైన గ్రంథంగా నిలుస్తుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని సమాచార సేకరణలో ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. వారం రోజులలో సంబంధిత శాఖలు సమాచారాన్ని సేకరించి అందించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఇంచార్జి సీ.పీ.ఓ



కిషన్, సంబంధిత శాఖల అధికారులు, వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు

# ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ప్రక్రియలో మెదక్ జిల్లా 100 శాతం పూర్తి

**డిజిటలైజేషన్‌తో పాటు అన్‌కలెక్టబుల్ ఓటర్ల వివరాల నమోదు పూర్తి: జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 11:** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా మెదక్ జిల్లాలో ఎన్యూమరేషన్ ప్రక్రియ 100 శాతం పూర్తయిందని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం జూన్ 25న ప్రారంభమైందని తెలిపారు. తొలి దశలో జూన్ 25 నుంచి 30వ తేదీ వరకు ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం జూలై 1 నుంచి ఆగస్టు 10వ తేదీ వరకు బీఎల్‌ఓలు ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను సేకరించడంతో పాటు ఓటర్ల వివరాల పరిశీలన, ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను చేపట్టారని తెలిపారు.

**మెదక్ నియోజకవర్గం**

మెదక్ నియోజకవర్గంలో మొత్తం 2,20,427 మంది ఓటర్లు ఉండగా, వారిలో 2,01,705 మంది ఓటర్ల ఎన్యూమరేషన్ ఫారాలను డిజిటలైజేషన్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇది మొత్తం ఓటర్లలో 91.51 శాతం అని పేర్కొన్నారు.మిగిలిన 18,722 మంది ఓటర్లను అన్‌కలెక్టబుల్‌గా గుర్తించినట్లు తెలిపారు. వీరిలో 5,431 మంది మరణించిన వారు, 3,433 మంది డబుల్ ఎంట్రీలు ఉన్నవారు, 8,948 మంది శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలివెళ్లిన వారు, 874 మంది ఆచూకీ లభించని వారు, 36 మంది ఇతర కారణాల కింద ఉన్నారని వెల్లడించారు. అన్‌కలెక్టబుల్‌గా గుర్తించిన వారి శాతం 8.49 శాతంగా ఉందన్నారు.

**నర్సాపూర్ నియోజకవర్గం**

నర్సాపూర్ నియోజకవర్గంలో మొత్తం 2,32,713 మంది ఓటర్లు ఉండగా, వారిలో 2,08,499 మంది ఓటర్ల ఎన్యూమరేషన్ ఫారాలను డిజిటలైజేషన్ చేసినట్లు తెలిపారు. ఇది మొత్తం ఓటర్లలో 89.59 శాతం అని పేర్కొన్నారు.మిగిలిన 24,214 మంది ఓటర్లను అన్‌కలెక్టబుల్‌గా గుర్తించినట్లు తెలిపారు. వీరిలో 7,735 మంది మరణించిన వారు, 3,414 మంది డబుల్ ఎంట్రీలు ఉన్నవారు, 12,153 మంది శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలివెళ్లిన వారు, 634 మంది ఆచూకీ లభించని వారు, 278 మంది ఇతర కారణాల కింద ఉన్నారని వెల్లడించారు. అన్‌కలెక్టబుల్‌గా గుర్తించిన వారి శాతం 10.41 శాతంగా ఉందన్నారు.డిజిటలైజేషన్ పూర్తయిన ఓటర్ల శాతం, వివిధ కారణాలతో అన్‌కలెక్టబుల్‌గా గుర్తించిన ఓటర్ల శాతం కలిపి మెదక్ జిల్లాలో ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ప్రక్రియ 100 శాతం పూర్తయిందని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ స్పష్టం చేశారు.ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్ణీత గడువులో సమర్థవంతంగా పూర్తి చేసేందుకు కృషి చేసిన ఎన్నికల అధికారులు, ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలు, సూపర్‌వైజర్లు, బీఎల్‌ఓలను జిల్లా కలెక్టర్ అభినందించారు.

## ప్రభుత్వం తక్షణమే రెడ్డి కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలి



**ఆలేరు ఆర్సీ, ఆగస్టు11/మీడియా టుడే:**
ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు తక్షణమే రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రెడ్డి సంఘం మండల అధ్యక్షులు బొబ్బల ఇంద్రా రెడ్డి డిమాండ్ చేశారు. మంగళ వారం నాడు ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని ఎంఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన పట్టణ రెడ్డి సంఘం సమావేశంలో పలు తీర్మానాలు చేశారు.

**తీర్మానాలు:**
(1)రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి వెయ్యి కోట్ల బడ్జెట్ కేటాయించాలి.(2)అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ శాఖల విద్యా ఉద్యోగ ఉపాధి రాజకీయ అవకాశాల్లో ఈడబ్ల్యుఎస్ (జుఓ)10 % అమలు చేయాలి.(3)వ్యవసాయం చేసే 60 ఏళ్లు నిండిన ప్రతి రైతుకు పెన్షన్ మంజూరి చేయాలి.(4) ఆత్మకూరు(ఎం)మండల ప్రాంత రైతులకు తక్షణమే బునాదిగాని కాల్వ పనులను పూర్తి చేసి సాగు నీరు అందించాలని తీర్మానించారు.
ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం సభ్యులు యాస లక్ష్మా రెడ్డి , యాస పద్మా రెడ్డి, యాస ఇంద్రా రెడ్డి, యాస రాజలింగా రెడ్డి, పిన్నింటి మోహన్ రెడ్డి, బొబ్బల లాల్ రెడ్డి, బూరెడ్డి మల్లా రెడ్డి,పైళ్ల దామోదర్ రెడ్డి, నాగం లక్ష్మా రెడ్డి,పైళ్ల బుచ్చి రెడ్డి, నాగం యాది రెడ్డి,యాస శ్రీనివాస్ రెడ్డి, బొబ్బల అంజి రెడ్డి, సోలిపురం శ్రీనివాస్ రెడ్డి, నాగం మధుసూధన్ రెడ్డి, జక్క శివా రెడ్డి, కొండల్ రెడ్డి, కొల్లు కృష్ణా రెడ్డి, యాస కృష్ణా రెడ్డి, రామచంద్రా రెడ్డి, నాగం నర్సి రెడ్డి, సామ మల్లా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి 10 మంది అరెస్ట్

**భూపాలపల్లి/గణపురం మీడియా టుడే ఆగస్టు 11**



గణపురం మండలం సీతారాంపురం గ్రామంలో పేకాట ఆడుతున్న స్థావరంపై పోలీసులు దాడి నిర్వహించారు విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు పేకాట స్థావరంపై దాడి చేసి, పేకాట ఆడుతున్న 10 మందిని అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడ్డ వారిని తదుపరి విచారణ నిమిత్తం పోలీస్ స్టేషన్‌కు తరలించారుఈ దాడిలో పేకాటకు ఉపయోగించిన సెల్‌ఫోన్లు నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పేకాట, జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ప్రజలు సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని పోలీసులు కోరారు

## పబ్లిక్ క్లబ్ ఎన్నికలు ప్రజాస్వామ్య పద్ధతిలో జరపాలి



**సూర్యాపేట మీడియాటుడే, స్టాఫ్ రిపోర్టర్: ఆగస్టు 11.**
పబ్లిక్ ఎన్నికలు ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించాలని కోరుతూ మంగళవారం స్థానిక ఆర్డిఓకు కొంతమంది సభ్యులు వినతి పత్రం అందజేసిన అనంతరం మీడియాతో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, మాజీ కౌన్సిలర్లు, గండూరి కృపాకర్, తాహెర్ పాషా, ప్రముఖ న్యాయవాదులు నాతి సవేందర్, గోండ్రాల అశోక్, నల్లకుంట్ల అయోధ్య లు మాట్లాడుతూ నిబంధనల ప్రకారం పబ్లిక్ క్లబ్ ఎన్నికలు నిర్వహించాలి, సభ్యుల్లో ఉద్యోగులు ఉన్నందున సెలవురోజున ఎన్నికలు నిర్వహించాలని తెలిపారు.మరణించిన సభ్యులను జాబితా నుంచి తొలగించాలనీ, ఉన్న సభ్యులందరితో కూడిన జాబితాను విడుదల చేయాలన్నారు. ప్రతీ సభ్యుడికి ఫోటోతో కూడిన ఓటర్ కార్డు తో పాటు నామినేషన్, విత్ డ్రాలకు గడువు కేటాయించా లన్నారు.ఎన్నికలకు బ్యాలెట్ బాక్స్ లు ఏర్పాటు చేసి సీక్రెట్ ఓటింగ్ నిర్వహించాలన్నారు.ఓటింగ్ రోజునే ఫలితాలు విడుదల చేయాలనీ, రాజకీయాలకతీతంగా ప్రజాస్వామ్య బద్ధంగా క్లబ్ ఎన్నిక నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## సెన్సస్ హ్యాండ్ బుక్ రూపకల్పనకు తగిన సమాచారం అందించాలి - జిల్లా కలెక్టర్ భవేశ మిశ్రా




**నిర్మల్ కలెక్టరేట్: (మీడియా టుడే )ఆగస్టు 11, 2026**
జిల్లా సెన్సస్ హ్యాండ్ బుక్ రూపకల్పనకు శాఖల వారిగా సంబంధిత సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మంగళవారం సాయంత్రం జిల్లా సెన్సస్ హ్యాండ్ బుక్ రూపకల్పనకు సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని జనాభా, అక్షరాస్యత, భౌగోళిక పరిస్థితులు, విద్య, వైద్యం, మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, వివిధ ప్రభుత్వ శాఖల వారీగా లభ్యమయ్యే సమాచారాన్ని అత్యంత ఖచ్చితత్వంతో సేకరించాలని చెప్పారు. భవిష్యత్తులో జిల్లా సమగ్ర అభివృద్ధికి, ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలుకు, భౌగోళిక, సంస్కృతిక అంశాల్లో అభివృద్ధికి ఈ సెన్సస్ హ్యాండ్ బుక్ ప్రామాణికంగా ఉపయోగపడుతుందని అన్నారు. ప్రణాళిక, రెవెన్యూ, పంచాయతీ రాజ్, విద్య, వైద్యారోగ్య, తదితర శాఖల అధికారులు సమన్వయంతో నిర్ణీత గడువులోగా నివేదికలను సమర్పించాలని ఆదేశించారు. వివరాల సేకరణలో ఎలాంటి తప్పులకు తావు ఉండకూడదు అన్నారు. సేకరించిన సమాచారాన్ని క్షేత్రస్థాయిలో పునఃపరిశీలించిన తర్వాతే నివేదికలో పొందుపరచాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, సిపివో గంగారెడ్డి, ఆర్డీవో దేవీదాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్లో జిల్లాస్థాయి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం మానిటరింగ్ కమిటీ సమావేశం

**ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలులో ప్రతి అంశంపై చర్యలు తీసుకుని నివేదిక ఇవ్వాలి--జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**-బాధితులకు పరిహారం విడుదలలో జాప్యం చేయొద్దు - సివిల్ రైట్స్ డేలో అట్రాసిటీ చట్టంపై విస్తృత అవగాహన కల్పించాలి.**

**-కేసుల దర్యాప్తు, కోర్టు కేసుల ఫాలో అప్ పై ప్రత్యేక దృష్టి సారించాలి**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలుకు సంబంధించి జిల్లా, మండల, గ్రామ స్థాయిలో గుర్తించిన ప్రతి సమస్యను పరిష్కరించి, తీసుకున్న చర్యలపై నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో పోలీస్ కమీషనర్ సునీల్ దత్‌తో కలిసి జిల్లా కలెక్టర్, జిల్లా స్థాయి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ముందుగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలు తీరుపై ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా స్థాయిలో సమీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా, మండల, గ్రామ స్థాయిలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సమావేశంలో కమిటీ సభ్యులు ప్రస్తావించిన ప్రతి అంశంపై సంబంధిత అధికారులు తప్పనిసరిగా చర్యలు తీసుకుని యాక్షన్ టేకెన్ రిపోర్ట్ సమర్పించాలని స్పష్టం చేశారు.ప్రతి నెల మండల స్థాయిలో నిర్వహించే సివిల్ రైట్స్ డే కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. తహసీల్దార్లు, పోలీస్ అధికారులు సమన్వయంతో ఈ కార్యక్రమాలను నిర్వహించాలని, ప్రతి మండలంలో కనీసం 100 మంది పాల్గొనేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం మానిటరింగ్ కమిటీ సభ్యులకు గుర్తింపు కార్డులు జారీ చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ గుర్తింపు కార్డులు కేవలం సభ్యుల గుర్తింపు కోసం మాత్రమేనని, ఎలాంటి ప్రోటోకాల్ లేదా ప్రాధాన్యత కల్పించేందుకు కాదని స్పష్టం చేశారు. కమిటీ సభ్యులు సివిల్ రైట్స్ డే కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలకు చట్టంపై అవగాహన కల్పించాలని సూచించారు.మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. డ్రగ్స్ నియంత్రణకు ఈగల్ వంటి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తమకు తెలిసిన ఎవరైనా మాదకద్రవ్యాల వంటి కొత్త అలవాట్లకు గురైతే అధికారులకు సమాచారం అందించాలని, వారికి అవసరమైన సహాయం అందించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఎస్సీ, ఎస్టీ కమిషన్ పాఠశాలలను సందర్శించి చేసిన సిఫార్సులను పరిశీలించి, నిబంధనలకు అనుగుణంగా అమలు చేసేందుకు ప్రయత్నిస్తామని కలెక్టర్ తెలిపారు. సంబంధిత అధికారులు అవసరమైన సిఫార్సులు, నివేదికలను అందించాలని సూచించారు. పేదలు, అణగారిన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యత అని కలెక్టర్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు ప్రభుత్వం మంజూరు చేసిన పరిహారం త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం నుంచి నిధులు విడుదలైన వెంటనే అర్హులైన బాధితులకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిహారం వెంటనే విడుదలయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పోలీసుల విచారణ పూర్తై నివేదిక అందిన తర్వాత ఏ ఫైలును పెండింగ్‌లో ఉంచరాదని, పరిహారం ఫైళ్లను ప్రాధాన్యత ప్రాతిపదికన వెంటనే పరిష్కరించాలని స్పష్టం చేశారు.ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం క్రింద నమోదైన అన్ని కేసుల పురోగతిని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. కోర్టుల్లో ఉన్న అన్ని కేసులను సమర్థవంతంగా ఫాలోఅప్ చేయాలని, బాధితులకు సకాలంలో న్యాయం అందేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.సిపి సునీల్ దత్ మాట్లాడుతూ 2026 సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం క్రింద 62 ఫిర్యాదులు అందాయని తెలిపారు. విచారణ అనంతరం 9 ఫిర్యాదులు తప్పుడు ఫిర్యాదులుగా తేలాయని, 53 కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టానికి సంబంధించిన కేసుల్లో ఛార్జ్‌షీట్ దాఖలు చేసి, కేసుల దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి, బాధితులకు సకాలంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం మానిటరింగ్ కమిటీ సభ్యులు ఖమ్మం జిల్లాలో 101 ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు బీఏఎస్ పథకాన్ని విస్తరించినందుకు జిల్లా కలెక్టర్‌ను అభినందించారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలను ప్రశంసించారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ విజయలక్ష్మి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం మానిటరింగ్ కమిటీ సభ్యులు, ఎస్సీ అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, ఎస్సీ కార్పొరేషన్ ఇడి ముజాహిద్, డిఆర్డిఓ శ్రీరామ్, డిఎంహెచ్ఓ డాక్టర్ రామారావు, హౌసింగ్ పీడీ శ్రీనివాస్, డి.డబ్ల్యు.ఓ, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస రావు, సంబంధిత కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# టేక్మాల్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్పీ ఆకస్మిక తనిఖీ

**పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలి.. రౌడీషీటర్లు, పాత నేరస్తులపై నిరంతర నిఘా**

**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 11:**
టేక్మాల్ పోలీస్‌స్టేషన్‌ను మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని రికార్డులు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, నేర నియంత్రణ చర్యలు, సిబ్బంది విధుల నిర్వహణను పరిశీలించారు.పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నేరాల నియంత్రణలో భాగంగా రాత్రి గస్తీ, వాహన తనిఖీలు, నాకాబందీలను మరింత పటిష్ఠంగా నిర్వహించాలని తెలిపారు.




**రౌడీషీటర్లు, పాత నేరస్తులపై ప్రత్యేక నిఘా**
స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీట్స్, పాత నేరస్తుల కదలికలపై నిరంతరం నిఘా కొనసాగించాలని ఎస్పీ ఆదేశించారు. వారి ప్రస్తుత కార్యకలాపాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉన్న వారిపై ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. నేరాల పునరావృతిని అరికట్టేందుకు బీట్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని తెలిపారు.

**డ్రగ్స్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి**
మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయం, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ ఆదేశించారు. యువత డ్రగ్స్‌కు బానిస కాకుండా గ్రామాలు, విద్యాసంస్థల పరిధిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. డ్రగ్స్ రవాణా, విక్రయాలకు పాల్పడే వారిని గుర్తించి కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

**సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన**
సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని ఎస్పీ సూచించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని, అలాగే ఏఎవతీఏతీఅఎవ.స్త్రశీజ.ఱఅలో ఫిర్యాదు చేయాలని ప్రజలకు తెలియజేయాలని సిబ్బందిని ఆదేశించారు.

**సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి**
నేరాల నియంత్రణ, నేరస్తుల కదలికలను గుర్తించడంలో సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తాయని ఎస్పీ పేర్కొన్నారు. ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాలు, నేరాలకు అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని సూచించారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన కెమెరాల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని ఆదేశించారు.

**ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించాలి**
పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఎస్పీ సూచించారు. ప్రతి ఫిర్యాదును సక్రమంగా నమోదు చేసి, చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ పాటిస్తూ ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు.అనంతరం పోలీసు సిబ్బందితో ఎస్పీ మాట్లాడి విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందిస్తూ పోలీస్‌శాఖపై ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించాలని సూచించారు.ఎస్పీ వెంట సీఐలు రేణుకరెడ్డి, సందీప్‌రెడ్డి, ఎస్ఐ అరవింద్ ఉన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



**నిర్మల్: కలెక్టరేట్: (మీడియా టుడే) ఆగస్టు 11, 2026**
నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. ఈ నెల 15వ తేదీ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నందున జిల్లాలో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లపై ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సోఫీనగర్ సమీపంలోని సాగర్ కన్వెన్షన్ లో 15వ తేదీన నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి సంబంధించి కార్యక్రమానికి ప్రోటోకాల్ ప్రకారం ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని పేర్కొన్నారు. కొంతమంది లబ్ధిదారులను కార్యక్రమానికి ఆహ్వానించాలని అన్నారు. ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు, సరైన లైటింగ్, సౌండ్ సిస్టం ఉండేలా చూడాలన్నారు. ఎల్ఈడి తెరను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమానికి హాజరైన వారికి ఎప్పటికప్పుడు త్రాగునీరు అందిస్తూ ఉండాలన్నారు. సంబంధిత శాఖల అధికారులంతా సమన్వయంతో పనిచేసి రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, ఆర్డిఓ దేవిదాస్, పౌరసరఫరాల అధికారి రాజేందర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మోడీ పాలన తీరుపై ప్రజా యుద్ధం చేద్దాం

## సెప్టెంబర్ 1న చలో ఢిల్లీ -జాగీర్ సత్యనారాయణ సిపిఐ నియోజకవర్గ కన్వీనర్.

### హాజరు కానున్న సిపిఐ నేత -చాడ వెంకటరెడ్డి.



**చిగురుమామిడి మండల రిపోర్టర్ మీడియా టుడే, ఆగస్టు 11 :** బిజెపి ప్రభుత్వం ఆదికారంలోకి వచ్చిన నాటి నుండి డిజిల్ పెట్రోల్,వంట గ్యాస్ సిలిండర్ల ధరలు నిత్యావసర వస్తువుల ధరలు అధికంగా పెంచి దేశ ప్రజలపై పెనుభారం మోపుతుందని నరేంద్ర మోడీ ప్రభుత్వం పెంచిన అధిక ధరలను వెంటనే తగ్గించాలని సిపిఐ హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ జాగీర్ సత్యనారాయణ అన్నారు.మంగళవారం మండలంలోని మహ్మదపుర్, నాగారం, జిల్లెల్లగడ్డ, మీర్జాపుర్, హుస్నాబాద్ పట్టణం, పందిల్ల, కుచనపల్లి, పోట్లపల్లి,దేవేంద్ర నగర్ గ్రామాల్లో సిపిఐ జాత కార్యక్రమంలో పాల్గొని ఆయన ప్రసంగించారు.సెప్టెంబర్ 1న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మోడి నియంతృత్వ పోకడలపై ప్రజా యుద్ధానికి సిద్ధం కావాలని జాగీర్ సత్యనారాయణ అన్నారు.సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్ మాట్లాడుతూ ఆగస్టు 6 నుండి జరుగుతున్న సిపిఐ ప్రజా చైతన్య యాత్ర ముగింపు బహిరంగసభ ఆగస్టు 13న హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ సీనీయర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేని శంకర్,తెలంగాణ ప్రజా నాట్య మండలి కళాకారులు హజరౌతున్నారని సిపిఐ బహిరంగ సభను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు జనగాం రాజ్ కుమార్, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి పిట్టల మెగిలయ్య, నాగారం కార్యదర్శి ఇజ్జగిరి కిష్టయ్య, మిర్జాపుర్ కార్యదర్శి గుడిపెల్లి రమేష్, పందిల్ల కార్యదర్శి పుదరి రఘుపతి,పోట్లపల్లి కార్యదర్శి మౌటం బాలయ్య,దేవేంద్ర నగర్ కార్యదర్శి నీలం పాపిరెడ్డి, కుచనపల్లి కార్యదర్శి చెప్యాల సమ్మయ్య,సిపిఐ మండల నాయకులు మాజీ ఎంపిటిసి సభ్యులు పిట్టల సుధాకర్,దుద్దేడ రాజయ్య,పిట్టల బాలయ్య, పిట్టల స్వామి, మహిళా సమాఖ్య నాయకురాల్లు పెద్ది నిర్మల, దొంతరవేని రాజవ్వ, రాయిల్ల శోభ,ప్రజా కళాకారులు బొనగిరి శ్రీకాంత్, గొల్లపల్లి వినోద్, పోన్నాల అశోక్ పాడిన ప్రజా చైతన్య గీతాలు జనాన్ని ఎంతగానో అకర్షించాయి.

# అయోధ్య విరాళాలపై నిగ్గు తేల్చాలి

## విరాళాల, కానుకల చోరీ దోషులను కఠినంగా శిక్షించాలి

### తమ్మెర విశ్వేశ్వరరావు, సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు




**తొర్రూర్, ఆగస్టు 11 (మీడియా టుడే)** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రామాలయం పేరిట కోట్లాది రూపాయలు అక్రమ మార్గం పట్టించారని, బంగారం, టన్నులకొద్దీ వెండిని మాయం చేశారని, దేశబాపితంగా రామభక్తులు ఆందోళన చెందుతున్న, నోరు మెదపని ప్రధాని బాధ్యత వహించాలని తమ్మెర విశ్వేశ్వరరావు డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, ఈనెల ఆరో తేదీ నుంచి 14 వ తారీకు వరకు గ్రామ గ్రామాన కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రచారంచేసి, సెప్టెంబరు ఒకటో తారీకు నాడు చలో ఢిల్లీ కార్యక్రమాలని విజయవంతం చేయడంలో భాగంగా, నిన్న, ఈరోజు తొర్రూరు మండలంలోని గ్రామాలలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్రలు కొన సాగుతున్న సందర్భంలో, ముగింపుగా ఈ రోజు తొర్రూరు రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో పాదయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని తమ్మెర విశ్వేశ్వరరావు మాట్లాడుతూ, కేంద్రాల్లో ఉన్న బిజెపి ప్రభుత్వం నీట్ పేపరు లీకు మీద, వేలాది మంది విద్యార్థులు ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర ధర్నా చేసిన సందర్భంలో, భాష్పవాయు గోళాలు, లాఠీ చార్జీలు చేసి చాలామంది విద్యార్థులను గాయపడిన సంఘటన మర్చిపోకముందే, జార్ఖండ్లోని ప్రభుత్వ నియామక పత్రాల పేపరుకూడా లీకు కావడం, అధికారంలో ఉన్న ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం అని అన్నారు. అలాగే వ్యవసాయ రంగాన్ని కుదేలు చేయడం కోసం, ఎన్నో సంవత్సరాలు పోరాడి, ఎంతోమంది కార్మికుల ప్రాణ త్యాగం చేసి సాధించుకున్న కార్మిక వర్గ హక్కులను కాలరాస్తూ, నాలుగు లేబర్ కోర్టులను తీసుకొని వచ్చి, కార్మిక వర్గం మీద ఉక్కు పాదం మోపుతున్న కేంద్ర ప్రభుత్వ విధానాన్ని తీవ్రంగా విమర్శిస్తూ ,లేబర్ కోర్టులను వెంటనే రద్దు చేయాలని ,మరొక్కసారి రైతు చట్టాలని ముందుకు తీసుకొని వస్తే తీవ్ర ప్రతిఘటన రైతుల ద్వారా ఉంటుందని హెచ్చరించారు. అలాగే రాష్ట్రంలో కూడా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఎన్నికల ముందర ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో కూడా, విఫలం చెందిందని అన్నారు .ముఖ్యంగా తొర్రూరు రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో విశ్రాంత ఉద్యోగస్తుల కొరకు ఏ.టి.ఓ ఆఫీసు ఏర్పాటు, ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయడం, 100 పడకల ఆసుపత్రి సత్వర నిర్మాణం చేయడంలో స్థానిక ఎమ్మెల్యే మరియు ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఇప్పటికైనా ఈ రెవెన్యూ డివిజన్ అభివృద్ధిలో ముందు ఉండాలని కోరుకుంటూ, రోడ్డుకి రెండు పక్కల నిర్మించిన డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారి, మురికి నీరు వెళ్లే మార్గం లేక షాపుల ముందర నీరు నిలువ ఉండి, మురుగువాసనతో రోగాలు వచ్చే పరిస్థితి దాపురించిందని, ఇప్పటికైనా స్థానిక మున్సిపల్ అధికారులు తగు చర్యలు తీసుకొని మురుగునీరు వెళ్లే ప్రయత్నం చేసి, డ్రైనేజీ వ్యవస్థను పటిష్టపరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా గౌరవాధ్యక్షులు ఓమా బిక్షపతి, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి బందు మహేందర్, తొర్రూరు పట్టణ కార్యదర్శి ముద్దర బోయిన వెంకన్న, సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి గణపురం లక్ష్మను, పేర బోయిన కిరణ, హమాలీ నాయకులు నాయకులు సూరబోయిన వీరన్న, పసలాది యాకయ్య, మంగళంపల్లి చంద్రయ్య, దాసరి కృష్ణమూర్తి, వెలిశాల ప్రభాకరు తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పించన్లకు 'గోల్డెన్ ఛాన్స్

### -కలెక్టర్ చిత్రా మిశ్రా



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , ఆగస్టు 11 :** అర్హులైన పేదలకు చేయూత పింఛన్లు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో జిల్లాలో అర్హులైన ఏ ఒక్కరూ మిస్ కాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. కొత్తగా పింఛన్లకు అర్హత పొందే వారిని శాచురేషన్ మోడ్‌లో గుర్తించి, వారం రోజుల్లో అర్హులందరినీ గుర్తించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ప్రతి గ్రామము ప్రతి వార్డు వైజ్ గా ఈ ప్రక్రియ యుద్ధ ప్రాతిపదికన పకడ్బందీగా చేపట్టాలని స్పష్టం చేశారు.మంగళవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో డి ఆర్డిఓ, జిల్లా సంక్షేమ శాఖ, మెప్మా, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా పరిషత్, మున్సిపల్ అధికారులతో కలెక్టర్ చిత్రా మిశ్రా చేయూత పింఛన్ల దరఖాస్తుల ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. గ్రామం, వార్డు వారీగా ముందుగా అర్హులను గుర్తించి, వారితో దరఖాస్తులు చేయించే విధానం.. చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వం చాలా ఏళ్ల తర్వాత అత్యంత ప్రతిష్టాత్మకంగా కొత్తగా చేయూత పింఛన్లు మంజూరు చేసేందుకు చర్యలు చేపడుతోందని కలెక్టర్ తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన పేదలందరికీ అందేలా అధికారులు బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ఆగస్టు 31 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నందున ప్రతి గ్రామం, ప్రతి వార్డు నుంచి అర్హులు దరఖాస్తు చేసుకునేలా విస్తృతంగా చైతన్యం కల్పించాలని ఆదేశించారు.తొలి దశలో వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, ఫైలేరియా బాధితులు, తలసేమియా, సికిల్ సెల్ డిసీజ్, హీమోఫీలియా వంటి రక్త సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వనున్న నేపథ్యంలో ఆయా వర్గాలకు చెందిన ప్రతి ఒక్కరినీ గుర్తించాలని తెలిపారు.ఇంటింటి సర్వేతో అర్హుల గుర్తింపు:గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఇతర సిబ్బంది సహకారంతో విస్తృతంగా సర్వే నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. దివ్యాంగులు, వారి కుటుంబ సభ్యులు, ప్రత్యేక అవసరాలు గల పిల్లలు, ఒంటరి మహిళలు, వితంతువులు, ఇతర పింఛన్లకు అర్హులైన వారిని గుర్తించి దరఖాస్తు చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు.ఒక్క అర్హుడి కేసు కూడా మిస్ కాకుండా అధికారులు ఈ ప్రక్రియను ఒక సవాలుగా తీసుకోవాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. కొత్తగా ఎంతమంది పింఛన్లకు అర్హులవుతారో కార్యాచరణ ప్రణాళిక ప్రకారం గుర్తించి, వారి నుంచి దరఖాస్తులు స్వీకరించే ప్రక్రియను వేగవంతం చేయాలని చెప్పారు.ధ్రువపత్రాలు సిద్ధంగా ఉంచుకోవాలిఒంటరి మహిళలు తమ జనన ధ్రువపత్రం, ఎస్సెస్సీ మెమో, ఓటరు గుర్తింపు కార్డు వంటి అందుబాటులో ఉన్న పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని అధికారులు అవగాహన కల్పించాలనీ, అవసరమైన సందర్భాల్లో స్థానిక విచారణ, సంబంధిత ధ్రువీకరణ ప్రక్రియను పూర్తి చేయించాలని సూచించారు. వితంతు మహిళలు తమ భర్త మరణ ధ్రువపత్రాన్ని అందుబాటులో ఉంచుకోవాలని, దివ్యాంగులు సదరం సర్టిఫికెట్ సిద్ధంగా ఉంచుకుని చేయూత పింఛన్ కోసం దరఖాస్తు చేసుకునేలా అధికారులు ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు.పట్టణ ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టికరీంనగర్ నగరపాలక సంస్థతోపాటు చొప్పదండి, హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో ఈ ప్రక్రియను మరింత సవాలుగా తీసుకుని అర్హులైన ప్రతి ఒక్కరినీ గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. కరీంనగర్‌లో కార్పొరేటర్లు, ఇతర మున్సిపాలిటీల్లో కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధుల సహకారంతో మున్సిపల్ అధికారులు ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు.గ్రామాల్లో అంగన్వాడి కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శులు, ఇతర సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళల సహకారం తీసుకుని అర్హుల గుర్తింపు, దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, డీఆర్‌డీవో గీత, మెప్మా పీడీ స్వరూపారాణి, డీపీవో జగదీశ్వర్‌తో పాటు మున్సిపల్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ, పోలీసుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా అసత్య కథనాలు ప్రచురించడం సరికాదు

### దొంగతనాలను కొండంతలుగా చూపిస్తూ ప్రజల్లో భయాందోళనలు కలిగించే కథనాలను ఖండిస్తున్నాం:

### వారం రోజుల్లో 20 ఆస్తి నేరాల కేసుల ఛేదన

- మరో 15 కేసుల్లో కీలక ఆధారాలు - 13 ప్రత్యేక చెక్‌పోస్టులతో విస్తృత తనిఖీలు

-- నేర నియంత్రణకు పటిష్ట చర్యలు: జిల్లా ఎస్పీ జి. జానకి షర్మిల.



**నిర్మల్ :( మీడియా టుడే) ఆగస్టు 11, 2026** గత కొద్ది రోజులుగా దిన పత్రికలలో జిల్లా పోలీస్ శాఖకు సంబంధించిన అంశాలపై ఏకపక్షంగా, వాస్తవాలను పూర్తిగా పరిశీలించకుండా ప్రచురితమవుతున్న కొన్ని కథనాలు జిల్లా పోలీసుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల తెలిపారు. జిల్లాలో జరుగుతున్న దొంగతనాలను గోరంతలను కొండంతలుగా చూపిస్తూ, వాస్తవ పరిస్థితులకు భిన్నంగా ప్రజల్లో భయాందోళనలు కలిగించే విధంగా అసత్య కథనాలు ప్రచురించడం బాధ్యతాయుతమైన జర్నలిజం కాదని ఎస్పీ పేర్కొన్నారు. నేరం జరిగిన ప్రతి సందర్భంలోనూ పోలీసులు కేసు నమోదు చేసి, సీసీ కెమెరా ఫుటేజీలు, సాంకేతిక ఆధారాలు, నిందితుల కదలికలు, గత నేరాల వివరాలను విశ్లేషిస్తూ దర్యాప్తు చేపడుతున్నారని తెలిపారు. నేరాల నియంత్రణతో పాటు ఇప్పటికే జరిగిన నేరాలను ఛేదించేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించి నిరంతరం పనిచేస్తున్నామని వెల్లడించారు.ఆస్తి నేరాలపై జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించి రెండు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసిందన్నారు. సీసీ కెమెరాలు, సాంకేతిక ఆధారాలు, నిందితుల కదలికలు, గత నేరాల వివరాలను సమన్వయం చేస్తూ వారం రోజుల వ్యవధిలో 20 ఆస్తి నేరాల కేసులను ఛేధించడంతో పాటు.. మరో 15 కేసుల్లో కీలకమైన ఆధారాలు సేకరించామన్నారు. బైంసా టౌన్, నిర్మల్ టౌన్, నిర్మల్ రూరల్, మామడ, సారంగాపూర్, లక్ష్మణచాంద, తానూర్, కడెం తదితర ప్రాంతాల్లో జరిగిన ఇంటి దొంగతనాలు, ఆలయ చోరీలు, ద్విచక్ర వాహన చోరీలు, కాపర్ వైర్ చోరీలు తదితర కేసుల్లో నిందితుల ప్రమేయాన్ని గుర్తించి దర్యాప్తు కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. కడెం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన 5 దొంగతనం కేసులను పోలీసులు ఛేదించి, సంబంధిత నిందితులను అదుపులోకి తీసుకోవడం జరిగిందని, కేసులకు సంబంధించిన ఆధారాలను సేకరించి, నిందితుల ప్రమేయాన్ని నిర్ధారిస్తూ తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.బైంసా టౌన్ పరిధిలోని పోచమ్మ ఆలయంలో జరిగిన హుండీ చోరీ కేసును కేసు నమోదైన 48 గంటల్లోనే ఛేధించామన్నారు. సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలించి నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నామని, నిందితుడు బాలుడు కావడంతో చట్టపరమైన నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు చేపట్టామని తెలిపారు. అదేవిధంగా బైంసా టౌన్ పరిధిలో ద్విచక్ర వాహన చోరీ, దృష్టి మళ్లింపు ద్వారా వృద్ధురాలి ఆభరణాల అపహరణ, కైలాస్ ఫ్యాక్టరీ సమీపంలోని ఇంటి దొంగతనం, గోకుల్ నగర్ అపార్ట్‌మెంట్‌లో జరిగిన చోరీ కేసులపై ప్రత్యేక దర్యాప్తు కొనసాగుతుందన్నారు. నిర్మల్ టౌన్ పరిధిలో మహాదేవ్‌పురం, శాస్త్రినగర్, సోఫీనగర్, గల్లేపేట్ రోడ్, బంగల్‌పేట్, దివ్యానగర్ తదితర ప్రాంతాల్లో జరిగిన ఇంటి దొంగతనాలు, కాపర్ వైర్ చోరీలు, ఆలయ చోరీ కేసులను ఛేధించామని చెప్పారు. ఇంటి దొంగతనాల్లో బంగారం, వెండి ఆభరణాలు, నగదు, ఆలయాల్లో చోరీకి గురైన వెండి ఆభరణాలు, ఇతర వస్తువులకు సంబంధించిన కేసుల్లో నిందితుల ప్రమేయాన్ని గుర్తించి తదుపరి చట్టపరమైన చర్యలు కొనసాగిస్తున్నామని అన్నారు. నిర్మల్ రూరల్, మామడ, సారంగాపూర్, లక్ష్మణచాంద, తానూర్, కడెం తదితర పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన ఆలయ చోరీలు, ఇంటి దొంగతనాలు, చోరీకి యత్నించిన కేసుల్లో కూడా కీలక ఆధారాలను సేకరించి దర్యాప్తు కొనసాగిస్తున్నామని అన్నారు. దొంగతనాలను అరికట్టేందుకు బైంసా టౌన్ పరిధిలో 5 చెక్ పోస్టులు, నిర్మల్ టౌన్ 7 చెక్ పోస్టుకు, సారంగాపూర్ పోలిస్టేషన్ పరిధిలో 1 చెక్ పోస్టు సహా జిల్లాలో మొత్తం 13 ప్రత్యేక పోలీస్ చెక్‌పోస్టులను ఏర్పాటు చేశామన్నారు. ఈ చెక్‌పోస్టుల ద్వారా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచి విస్తృత తనిఖీలు చేపట్టారని అన్నారు. కీలక ప్రాంతాల్లో సీసీ కెమెరాల పర్యవేక్షణను పటిష్టం చేస్తూ, గతంలో నేరాలకు పాల్పడిన వ్యక్తుల కదలికలపై కూడా నిఘా ఉంచామన్నారు. ల్లా పోలీస్ శాఖ నేరం జరిగిన తర్వాత కేసు ఛేదించడానికే పరిమితం కాకుండా, నేరాలు జరగకుండా ముందస్తు చర్యలకు కూడా ప్రాధాన్యత ఇస్తుందని అన్నార ప్రతి రోజు అధికారులు చెక్‌పోస్టులను తనిఖీ చేస్తూ, సిబ్బంది పనితీరు, వాహన తనిఖీలు, అనుమానాస్పద వ్యక్తుల పరిశీలన తదితర అంశాలను పర్యవేక్షిస్తున్నట్లు వివరించారు. జిల్లాలో ఇటీవల జరిగిన పలు ఆస్తి నేరాలకు సంబంధించి ఒక పెద్ద నేర ముఠా కదలికలపై ప్రత్యేక బృందాలు దర్యాప్తు చేస్తున్నాయని అన్నారు. ముఠా సభ్యుల కదలికలు, గతంలో జరిగిన నేరాలతో ఉన్న సంబంధాలు, వివిధ కేసుల్లో వారి పాత్ర తదితర అంశాలను సాంకేతిక ఆధారాలతో విశ్లేషిస్తున్నామని అన్నారు. దర్యాప్తు పూర్తయిన వెంటనే సంబంధిత నిందితులను అదుపులోకి తీసుకుని మరిన్ని కేసులను ఛేదించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని వివరించారు. దర్యాప్తు ప్రయోజనాల దృష్ట్యా ప్రస్తుతం పూర్తి వివరాలను వెల్లడించడం లేదని తెలిపారు. జిల్లాలో గంజాయి వినియోగం, అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నట్లు చెప్పారు. ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు అనుమానాస్పద కదలికలపై నిఘా ఉంచి కేసులు నమోదు చేస్తూ చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. నిర్మల్ అయ్యప్ప స్వామి ఆలయంలో జరిగిన చోరీతో పాటు జిల్లాలోని ఇతర దేవాలయాల్లో జరిగిన చోరీలు, ఇళ్లలో జరిగిన దొంగతనాల కేసుల్లో నిందితుల ముఠాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారని వివరించారు. కీలక ఆధారాలు లభించిన కేసుల్లో నిందితులను త్వరలోనే అదుపులోకి తీసుకుని మీడియా ముందు ప్రవేశపెట్టే అవకాశం ఉందని తెలిపారు. వార్తా కథనాలను ప్రచురించే ముందు సంబంధిత అధికారులను సంప్రదించి, వార్తకు సంబంధించిన అంశాలపై వారివివరణ తీసుకోవాలన్నారు. వారి వివరణను కూడా సముచితంగా ప్రచురించాలన్నారు. ఒక ప్రశ్న అడిగి, దానికి భిన్నమైన అంశాలను కథనంలో ప్రస్తావిస్తూ, వాటిని సంబంధిత అధికారి చెప్పినట్లుగా ఉటంకించడం సరైన పద్ధతి కాదని స్పష్టం చేశారు. పోలీస్ శాఖపై వాస్తవ ఆధారాలతో చేసే విమర్శలను స్వాగతిస్తామని, అయితే అసత్యాలు, నిరాధార ఆరోపణలు, వాస్తవాలను వక్రీకరించే కథనాలు ప్రచురించడం వల్ల ప్రజల్లో అనవసరమైన భయాందోళనలు ఏర్పడటంతో పాటు విధి నిర్వహణలో ఉన్న పోలీసు సిబ్బంది ఆత్మస్థైర్యం దెబ్బతినే అవకాశం ఉందన్నారు. అసత్య, నిరాధార కథనాలను ప్రచురించి పోలీస్ శాఖ ప్రతిష్ఠకు భంగం కలిగించే చర్యలు కొనసాగితే, చట్టపరమైన మార్గాల ద్వారా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఆలయాల కమిటీలు, దుకాణదారులు, ప్రజలు తమ ఇళ్లు, వ్యాపార సంస్థలు, ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. విలువైన వస్తువుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు లేదా కదలికలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. జిల్లాలో రెండు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలు ఆస్తి నేరాల ఛేదనపై ప్రత్యేకంగా పని చేస్తున్నాయని అన్నారు. ఒక టాస్క్‌ఫోర్స్‌కు బైంసా ఏఎస్పీ సాయి కిరణ్, నాయకత్వం వహిస్తుండగా, మరో టాస్క్‌ఫోర్స్‌కు నిర్మల్ డిఎస్పీ పి. శ్రీనివాస్ నాయకత్వం వహిస్తున్నారని అన్నారు. నేరాల నియంత్రణ, కేసుల త్వరితగతిన ఛేదన, ప్రజల ఆస్తి, ప్రాణాలకు భద్రత కల్పించడమే నిర్మల్ పోలీసుల ప్రధాన కర్తవ్యమని ఎస్పీ తెలిపారు.

## ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులతో సమావేశం

**కోదాడ, ఆగస్టు 11 (మీడియా టుడే)–:**



కోదాడ మండల పరిధిలో ద్వారకుంట గ్రామం లో ఆర్డీవో సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో పంటల మార్పిడిపై రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీవో సూర్యనారాయణ మాట్లాడుతూ, రైతులు వరి పంటకు ప్రత్యామ్నాయంగా కంది, మినుము, పెసలు, బొబ్బర్లు, వంటి పంటలను సాగు చేయాలని సూచించారు. వ్యవసాయదారుల రైతుల పొలాల వద్దకు వెళ్లి పరిశీలించారు. ప్రత్యామ్నాయ పంటల సాగుతో రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాలికీ సురేష్, ఎమ్మార్వో సంతోష్ కిరణ్,ఆర్ఐ జగదీష్, జిపిఓ జబ్బార్ వార్డ్ మెంబర్లు వనపర్తి పిచ్చయ్య, పాలడుగు జాన్, రైతులు కాస్పరాజు సురేష్, పత్తిపాక వెంకటేశ్వర్లు, సుంకరి మల్లేశ్వరరావు , తూములూరి పుల్లయ్య,పత్తిపాక రామచంద్రయ్య ,పత్తిపాక జానయ్య, పత్తిపాక గోవిందు, శ్రీరామ్ భద్రయ్య, పిట్టల సైదులు సిరంశెట్టి నాగేశ్వరావు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రతే ఆరోగ్య రక్షణ



**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 11:**
వ్యక్తిగత పరిశుభ్రతే ఆరోగ్య రక్షణ అని వైద్యాధికారి సతీష్ అన్నారు. రాయికల్ మండలం అల్లిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులకు మంగళవారం ఎచ్ పి వి వ్యాక్సినేషన్, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సతీష్ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో ఆరోగ్యంగా ఉంటారని, సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం జ్యోతి, ఉపాధ్యాయురాలు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చెడు వ్యసనాలకు బానిస కావద్దు



**మేడిపల్లి -మీడియా టుడే-ఆగస్టు 11:**
మేడిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం నషా ముక్తి భారత్ అభియాన్ -బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులతో డ్రగ్స్ అవేర్నెస్ పై ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు చెడు వేసినాలకు అలవాటు కాకుండా సమాజంలో మంచి పౌరులుగా ఉండడానికి కార్యక్రమం ఉపయోగపడుతుందని ఇంచార్జి ప్రిన్సిపాల్ అనీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపన్యాసకులు సాయికృష్ణ, రాంబాబు, అరుణ్, రాజశేఖర్, మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## వీరాపూర్ లో శ్రీరామ హృదయ కలశ యాత్ర



**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 11:**
రాయికల్ మండలం వీరాపూర్ లో త్రిదండి చిన్న జీయర్ స్వామి 70వ తిరునక్షత్ర మహోత్సవాల సందర్భంగా భగవద్గీత ధర్మ ప్రచారక్ జవ్వాజి శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో, వికాస తరంగిణి ఆధ్వర్యంలో శ్రీరామ హృదయ కలశ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, లోకకల్యాణం, ధర్మస్థాపన, ధర్మపాలకుల రక్షణ జరగాలనే విద్రోహుల, తీవ్రవాదుల నుండి దేశం సంరక్షించ బడాలనే, భక్తుల ధర్మబద్ధమైన కోరికలు నెరవేరాలనే సత్ సంకల్పాలతో గ్రామ పంచాయితీ నుండి హనుమాన్ దేవాలయం వరకు యాత్ర నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ డిండిగాల గంగు రామస్వామి, అర్చకులు చెరుకు మధు శర్మ, వికాస తరంగిణి బాధ్యులు చిలుకమర్రి శ్యామసుందరాచారి, వేల్పుల స్వామి యాదవ్, గన్నవరం గంగాధర్, ఆలయ కమిటీ అధ్యక్షులు నీలి మహేందర్, ఉపసర్పంచ్ దంపాల నర్సారెడ్డి, ఆర్ఎస్ఎస్ జిల్లా సహకార్యవాహ్ కొంగరి సాయికృష్ణ, కవి రచయిత కనికరపు స్వామి, జవ్వాజి రాములు, సోమ రాజు, మోతె ప్రదీప్, దమ్మ రాజు, కోమటి రమేష్, నారాయణ, బైరి అక్షయ్, నరేందర్, లచ్చన్న, లత, లలిత, శ్రీమతి, లావణ్య, మమత, అంజనేయ స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శ



**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 11:**
రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యులు రాజేందర్ మృతి చెందగా మంగళవారం బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట నీరటి శ్రీనివాస్, చిరంజీవి, గంగారెడ్డి, రవీందర్ రావు, శ్రీనివాస్ గౌడ్ తదితరులున్నారు.

# జగిత్యాలలో కళాకారుల బోనాల జాతర

### అంబరాన్నంటిన కళాకారుల సంబరాలు - ఆకట్టుకున్న వివిధ కళారూపాలు




**జగిత్యాల మీడియా టుడే ,– ఆగస్టు 11**
జగిత్యాల జిల్లాలోని కళాకారుల ఆధ్వర్యంలో ఆషాడమాసం బోనాల పండుగ జాతరను మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మినీ స్టేడియం నుంచి 51 బోనాలతో డప్పు, ఒగ్గు, వివిధ రంగాలకు చెందిన కళాకారులు తరలి వెళ్లి పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించుకున్నారు. వివిధ కళారూపాలను ఇందులో ప్రదర్శించారు. పాత బస్టాండు జంబిగద్దె, అన్నపూర్ణ చౌరస్తా నుంచి పోచమ్మ వాడ పోచమ్మ ఆలయానికి బోనాలతో వెళ్లి మొక్కలు సమర్పించుకున్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వందలాది కళాకారులు తరలివచ్చారు. మినీ స్టేడియం వద్ద ఎమ్మెల్యే సంజయ్ కుమార్ డిసిసి అధ్యక్షుడు గాజనింగ్ నందయ్య పాల్గొని కళాకారుల ర్యాలీని ప్రారంభించారు. సామాజిక మాధ్యమాలతో కళాకారులు జిల్లా ఖ్యాతిని చాటుతున్నారని అభినందించారు. దేవిశ్రీ గార్డెన్లో సాయంత్రం ఆట పాటలతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన నలుమూల నుండి అధిక సంఖ్యలో కళాకారులు పాల్గొన్నారు.

# వసతి గృహాల పరిసరాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

### -స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్





**మహబూబ్‌నగర్. ఆగస్టు 11(మీడియా టుడే ప్రతినిధి):–**
మహబూబ్‌నగర్ జిల్లాలోని వసతి గృహాల పరిస రాలను పరిశుభ్రంగా, పాములు, విషపురుగులకు ఆవాసంగా మారకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధు సూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు మంగళవారం వసతి గృహాల పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణపై అన్ని సంక్షేమ శాఖల అధికారులు, రెసిడెన్షియల్ విద్యాసంస్థల రీజినల్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్లతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వసతి గృహాల పరిసరాలు, గదులు, వంటశాలలు, మరుగుదొడ్లు, ఇతర ప్రదేశాల్లో పారిశుద్ధ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. వసతి గృహాల పరిసరాల్లో చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు, పొదలు, నిల్వ నీరు లేకుండా చూడాలని తెలిపారు. పెరిగిన పిచ్చి మొక్కలు, పొదలను ఎప్పటికప్పుడు తొలగించి, వ్యర్థాలను సక్రమంగా తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా పాములు, ఇతర విషపురుగులు దాగేందుకు అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి పూర్తిగా శుభ్రం చేయాలని సూచించారు. విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పాముకాట్ల నివారణకు అవసరమైన అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. వసతి గృహాల భవనాల చుట్టూ పరిశుభ్రతను పాటించడంతో పాటు రాత్రి వేళల్లో తగినంత వెలుతురు ఉండేలా లైటింగ్ సౌకర్యాలను ఏర్పాటు చేసి, తరచూ తనిఖీలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

# స్వాతంత్ర్య వేడుకలకు ఏర్పాట్లు వేగవంతం చేయాలి

### లోటుపాట్లకు తావులేకుండా నిర్వహించాలి - అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మీడియా టుడే (ఆగస్టు 11):**
ఈ నెల 15న నిర్వహించనున్న 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని మేడ్చల్––మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వేడుకలకు వచ్చే అతిథులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీసీ హాల్‌లో వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,... పతాకావిష్కరణకు వచ్చే ముఖ్య అతిథికి పోలీసు గౌరవ వందనంతోపాటు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. వేదిక నిర్మాణం, కుర్చీలు, బారికేడింగ్, సీటింగ్ ఏర్పాట్లను ఆర్‌అండ్‌బీ శాఖ, వేదిక అలంకరణను ఉద్యానవన శాఖ పర్యవేక్షించాలని ఆదేశించారు. మైక్, సౌండ్ సిస్టమ్ ఏర్పాట్లను పౌర సంబంధాల శాఖ చూడాలని సూచించారు. పాఠశాల విద్యార్థులతో దేశభక్తిని పెంపొందించే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేసేందుకు అర్హులైన వారి జాబితాను సిద్ధం చేసుకోవాలని అన్ని శాఖలకు సూచించారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి వేడుకలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో డీఆర్ఓ మాలతి, కీసర ఆర్డీఓ వెంకట్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అర్హులైన ఎస్సీ, ఎస్టీలకు డాక్టర్ అంబేద్కర్ వైద్య సహాయ పథకం

### జిల్లా కలెక్టర్ మను చౌదరి - తీవ్రమైన రోగాలతో బాధపడేవారికి రూ.3.50 లక్షల వరకు ఆర్థిక సాయం

### సవరించిన నూతన మార్గదర్శకాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచన

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మీడియా టుడే (ఆగస్టు 11):**
తీవ్రమైన ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్న పేద ఎస్సీ, ఎస్టీ వర్గాల రోగులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వ సామాజిక న్యాయ, సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని డాక్టర్ అంబేద్కర్ ఫౌండేషన్ "డాక్టర్ అంబేద్కర్ వైద్య సహాయ పథకం" ద్వారా ఆర్థిక సాయం అందిస్తోందని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ఒక ప్రకటన లో తెలిపారు. వార్షిక ఆదాయం ఐదు లక్షల రూపాయిల లోపు ఉన్న అర్హులైన బాధితులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.కేంద్ర సామాజిక న్యాయ మరియు సాధికారత మంత్రిత్వ శాఖ పరిధిలోని డాక్టర్ అంబేద్కర్ ఫౌండేషన్ జనవరి 2004 నుండి ఈ పథకాన్ని అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ మను చౌదరి ఒక ప్రకటనలో మంగళవారం పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా అవయవ మార్పిడి, వెన్నెముక శస్త్రచికిత్సలు, కిడ్నీ, క్యాన్సర్, మెదడు సంబంధిత వ్యాధులతో సహా తీవ్రమైన ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్న షెడ్యూల్డ్ కుల (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగ (ఎస్టీ) వర్గాలకు చెందిన రోగులకు కీలకమైన ఆర్థిక సహాయం అందుతుందన్నారు.ఆర్థిక సాయం వివరాలు:కుటుంబ వార్షిక ఆదాయం రూ. 5,00,000 (ఐదు లక్షల రూపాయలు) కంటే తక్కువ ఉన్న వారికి వ్యాధుల వారీగా అందించే గరిష్ట పరిమితి వివరాలు ఇవే:గుండె శస్త్రచికిత్స: రూ. 1.50 లక్షలుమూత్రపిండాల శస్త్రచికిత్స / డయాలసిస్: రూ. 3.50 లక్షలుక్యాన్సర్ / శస్త్రచికిత్స / కీమోథెరపీ / రేడియోథెరపీ: రూ. 2.50 లక్షలుబ్రెయిన్ సర్జరీ: రూ. 2.00 లక్షలుమూత్రపిండం / అవయవ మార్పిడి: రూ. 3.50 లక్షలువెన్నెముక శస్త్రచికిత్స: రూ. 1.50 లక్షలుఇతర ప్రాణాంతక వ్యాధులు: రూ. 2.00 లక్షలు దరఖాస్తు విధానం: ఈ సంక్షేమ పథకాన్ని మరింత విస్తృతం చేయడానికి 2026లో సమగ్రంగా సవరించడం జరిగిందని, ఈ సవరణల ద్వారా మరిన్ని వ్యాధులు మరియు ఆసుపత్రులను పథకంలోకి చేర్చారని కలెక్టర్



తెలిపారు. అర్హులైన బాధితులు ముద్రిత రూపంలో గానీ లేదా సాదా కాగితంపై నిర్దేశిత ప్రోఫార్మా ప్రకారం పూర్తి చేసిన దరఖాస్తులను పోస్ట్ ద్వారా పంపించవచ్చున్నారు. దరఖాస్తు మార్గదర్శకాలు, ఫారమ్‌లు మరియు ఇతర పూర్తి వివరాల కోసం ఇశీంయివ.స్త్రశీఙ.ఱఅ అనే అధికారిక వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.

# తిరంగాతో కదిలిన కొత్తగూడెం!

**వందేమాతరం నినాదాలతో మార్మోగిన పట్టణ వీధులు**

**బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా 'హర్ ఘర్ తిరంగా' భారీ ర్యాలీ**

**బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు**



**కొత్తగూడెం, ఆగస్టు 11: వినోద్ మీడియా టుడే**
జాతీయ జెండాలు చేతబూని.. దేశభక్తి నినాదాలతో.. వందేమాతరం అంటూ కొత్తగూడెం పట్టణం కదిలింది. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'హర్ ఘర్ తిరంగా' భారీ ర్యాలీ పట్టణంలో ఉత్సాహభరిత వాతావరణాన్ని నెలకొల్పింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో మాజీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, ప్రముఖ న్యాయవాది జీవీకే మనోహర్ రావు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, పట్టణ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జాతీయ జెండా చేతబూని.. దేశభక్తి చాటుతూ!ప్రకాశం స్టేడియం గ్రౌండ్ నుంచి ప్రారంభమైన తిరంగా యాత్రను కొండపల్లి శ్రీధర్ రెడ్డి జాతీయ జెండాను ఊపి ప్రారంభించారు. వందలాది మంది జాతీయ జెండాలను చేతబూని ర్యాలీలో పాల్గొనడంతో పట్టణ వీధులు త్రివర్ణమయంగా మారాయి. బస్టాండ్ సెంటర్, అండర్‌గ్రౌండ్, సింగరేణి సూపర్ బజార్ సెంటర్, గణేష్ టెంపుల్ సెంటర్, ఓల్డ్ డిపో సెంటర్, గోదుమవాగు బ్రిడ్జి మీదుగా లక్ష్మీదేవిపల్లి వరకు ర్యాలీ కొనసాగింది. ప్రతి ఇంటా జాతీయ జెండా ఎగరాలి దేశవ్యాప్తంగా 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కొండపల్లి శ్రీధర్ రెడ్డి తెలిపారు. ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగరేయడం ద్వారా దేశభక్తి భావనను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. వికసిత భారత్ ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' సంకల్పంతో ప్రజలంతా దేశ అభివృద్ధి, జాతీయ సమైక్యత కోసం ముందుకు రావాలని కోరారు. పార్టీలకు అతీతంగా తిరంగా యాత్ర జిల్లా బీజేపీ అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ త్రివర్ణ పతాకం ఏ ఒక్క పార్టీకి సంబంధించినది కాదని, భారతదేశ ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. కుల, మత, ప్రాంతీయ భేదాలకు అతీతంగా భారతీయులంతా జాతీయ పతాకం కింద ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు.దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు యువతలో దేశభక్తి స్ఫూర్తిని పెంపొందించడమే 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. నాయకులు, కార్యకర్తల పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జాటోత్ వెంకన్న నాయక్, భోగి కృష్ణ, బిక్షపతి, హర్ ఘర్ తిరంగా కన్వీనర్ గోపి, కో-కన్వీనర్ కోల హరీష్, జిల్లా కార్యదర్శులు పుణ్యా నాయక్, మురళి, దురిశెట్టి కుమార్, వీర మధుసూదన్, భీమల్ జైన్, జిల్లా కోశాధికారి ముకుంద రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు చెరుకు భాగ్యలక్ష్మి, భూక్య దివ్యశ్రీ, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు మోహనకృష్ణ, మహిళా మోర్చా అధ్యక్షురాలు సముద్రాల గాయత్రి, ఎస్టీ మోర్చా అధ్యక్షురాలు భూక్య స్వాతి, కిసాన్ మోర్చా అధ్యక్షులు దుర్గా శ్రీనివాసరావు, ఎస్సీ మోర్చా అధ్యక్షులు చాపల మదుగు రాకేష్ బాబు, ఓబీసీ మోర్చా అధ్యక్షులు జటంగి కృష్ణ, మైనార్టీ మోర్చా అధ్యక్షులు రహీం, మీడియా కన్వీనర్ రామారావు, ధార్మిక సెల్ కన్వీనర్ కస్తూరి సుధాకర్, లేబర్ సెల్ కన్వీనర్ గుమలాపురం సత్యనారాయణతో పాటు వివిధ మండలాల అధ్యక్షులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103